ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
25-1-2026 ఆదివారం సంపుటి: 31 సంచిక: 354 పేజీలు: 8+4 వెల: 8.00

అమెరికాలో మంచుతుపాను.. 8వేల విమానాలు రద్దు 5లో

భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు: అమెరికా

# సంస్కరణల దిశగా భారత్ పరుగులు

### 11 లక్షల మందికి రోజ్‌గార్ మేళా నుంచి ఉద్యోగాలు

### ప్రపంచంలో అత్యధిక యువ జనాభా భారత్‌లోనే: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 24:** సంస్కరణల దిశగా భారత్ పరుగులు పెడుతోందని, ఇందు కోసం ప్రపంచంలోని పలు దేశాలతో వాణిజ్య,మొబైలిటీ రంగాల్లో ఒప్పందాలు చేసుకుంటున్నదని ప్రధాని మోడీ అన్నారు. దీనివల్ల భారతీయ యువతకు ప్రభుత్వం పలు అవకాశాలు కూడా సృష్టించగలుగుతున్నదన్నారు. రోజ్‌గార్‌మేళాలో నియామక ఉత్తర్వులు పంపిణీచేసిన సందర్భంగా మోడీ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ లక్ష్యంగా ప్రారంభం అయిన రోజ్‌గార్‌మేళా నేడు ఒక సంస్థగా మారిందని, ఈ వేదికపై లక్షలమంది ఉద్యోగాలు పొందారని, సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా భారత్ ఎదుగు తోందని, ప్రపంచంలో అత్యధిక యువజనాభా మనదేశంలోనే ఉందని, వారికి సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. అందుకోసం నిబద్ధతతో పనిచేస్తున్నామని, వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలుకూడా చేసుకుంటున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందాలవల్ల దేశవిదేశాల్లోని భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిసానతయనిమోడీ అన్నారు. రోజ్‌గార్‌మేళా ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలమందికిపైగాయువతకు నియామకపత్రాలు అందించామన్నారు. దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో 18వ రోజ్‌గార్‌మేళాను నిర్వహించారు.

మోడీ వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 61 వేలమందికి నియామక పత్రాలు అందించారు. వీటిలో 49,200 మంది హోంమంత్రిత్వశాఖ, పారా మిలిటరీ దళాలకు సంబంధించినవేనన్నారు. మహిళాకానిస్టేబుళ్లు భారీగా నియమితులవుతున్నారని, గడచిన 11ఏళ్లలో ప్రభుత్వం అనేక సౌలభ్యకరమైన చర్యలు తీసుకున్నామన్నారు. బిఎస్ఎఫ్ మహిళాదళాలు సరిహద్దుల్లో జీరోలైన్‌వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్‌డే పెరేడ్‌లో సిఆర్‌పిఎఫ్ పురుషదళానికి మహిళా అసిస్టెంట్ కమాండర్ నాయకత్వం వహిస్తున్నదన్నారు. రోజ్‌గార్‌మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలుకల్పించడం ప్రభుత్వ నిబద్ధతను చాటి చెపుతోందని ప్రధాని అన్నారు.



రిపబ్లిక్‌డే కోసం శనివారం రాజధాని అమరావతిలో పోలీసు కవాతు దృశ్యం

### తొలిసారి అమరావతిలో

# ఆర్-డే వేడుకలు

### భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు

### ముఖ్యఅతిథిగా రానున్న గవర్నర్ నజీర్ అహ్మద్

### హాజరుకానున్న సిఎం చంద్రబాబు, మంత్రులు, రాజధానికి భూములిచ్చిన రైతులు

**విజయవాడ, జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పరిధి విశాల విస్తీర్ణంలో సువిశాలంగా, సుందరంగా అభివృద్ధి చేసిన కోర్ క్యాపిటల్ ఏరియాలో తొలిసారిగా ఆహ్లాదకర వాతా వరణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పచ్చదనం, విశాల ప్రాంగణాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో ఆ ప్రాంతం వేడుకలకు మరింత శోభనిచ్చి, పాల్గొన్న వారందరికీ మరిచిపోలేని అనుభూతిని కలిగించ నుంది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26 సోమవారం ఉదయం >>2

# స్వచ్ఛతలో ఎపిని నం.1 చేస్తా

### ఇల్లు మనది.. రోడ్డు మనది కాదనే భావన ప్రజల్లో పోవాలి

### స్వచ్ఛతను తల్లిదండ్రులే తొలుత నేర్పాలి

### త్వరలో రాజమండ్రి, కడప, నెల్లూరులో చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్లు

### నగరి 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**పుత్తూరు( చిత్తూరు జిల్లా), జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు తాను వివిధ మార్గాల్లో అనేక ప్రయత్నాలు చేస్తున్నానని, ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ప్రజలు పరిశుభ్రత పాటించడం ద్వారా తనకు సహకరిస్తే కేవలం ఐదేళ్లలో స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే నెంబరు వన్ స్థానంలో నిలపుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజల్లో మార్పు రావాలని, ఇల్లు మనది..రోడ్డు మనది కాదనే భావన పోవాలని తెలిపారు. స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంగా మారాలని ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం పరిధిలోని నగరి పట్టణంలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యక్తిగతంగానే కాకుండా ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటూ స్వచ్ఛత పాటించడాన్ని తల్లితండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పే బాధ్యత తీసుకో వాలని సూచించారు. ఊరు పరిశుభ్రంగా వుంటనే ఇళ్లు శుభ్రంగా వుంటాయని తద్వారా ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యం వుంటారని తెలిపారు. రసాయనిక ఎరువులు వినియోగం ద్వారా భూమిలో నైట్రేట్, ఫ్లోరైడ్ వంటి రసాయనాలు భూగర్భ నీటిలో చేరిపోతున్నాయని, ఆ నీళ్లే తాగుతూ ప్రజలు క్యాన్సర్ వంటి రోగాలు కొనితెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వం రాష్ట్రంలో 105 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని ఆరో పించారు. ఎక్కడ చూసినా చెత్త గుట్టల వల్ల గాలి, నీరు కలుషి తమైపో



శనివారం నగరి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ 90 శాతం చెత్తను శుభ్రం చేశామని, ఈ ఏడాది మార్చి నాటికి 1,12,00,000 చెత్తను పూర్తిస్థాయిలో శుభ్రం చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను విశాఖపట్నం, గుంటూరులో నెలకొల్పామని,త్వరలోనే రాజమండ్రి, కర్నూలు, కడప, >>2



సిఎం సభకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు



రాష్ట్రం మీదుగా వెళ్లే హైదరాబాద్ - బెంగళూరు యాక్సెస్ హైవే

# 5 గంటల్లో బెంగళూరు!

### 44నం. హైవే ఆరు వరుసలుగా విస్తరణ

### కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ తాజా నిర్ణయం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మీదుగా టీజీ రాజధాని హైదరాబాద్ నుంచి కర్ణాటక కెపిటల్ బెంగుళూరు రోడ్డు మార్గంలో అయిదుగంటల్లోనే చేరుకోవచ్చు.అతి త్వరలో ఈ అవకాశం అందుబాటులోకి అధికారికంగా రానున్నది హైదరాబాద్ నుంచి ఏపీలోని కర్నూలు, అనంతపురం మీదుగా బెంగళూరు వరకు ఉన్న హైవే 44ను ఆరు వరుసలుగా విస్తరించి, యాక్సెస్ కంట్రోల్ చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ (మోర్త్) తాజాగా నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌బెంగళూరు హైవే44ను విస్తరించకుండా, దానికి సమాంతరంగా మరో గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని భావించారు. ఈ మేరకు మూడు ఎలైన్‌మెంట్లతో అధ్యయనం చేయించారు. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రస్తుత ఎన్‌హెచ్44 నుంచి 1015 కి.మీ. దూరంలోనే సమాంతరంగా వెళ్తోంది. హైదరాబాద్- బెంగళూరు మధ్య ఎన్‌హెచ్44 ప్రస్తుతం 576 కి.మీ. ఉండగా, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ కూడా దాదాపు అంతే దూరం వస్తోంది. ఎన్‌హెచ్ 44 నుంచి 3040 కి.మీ. దూరంగా గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను తీసుకెళ్లాలని భావిస్తే దాని పొడవు, ఎన్‌హెచ్44 కంటే మరింత ఎక్కువవుతోంది. వీటన్నింటి నేపథ్యంలో గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను కొత్తగా నిర్మించే బదులు, ప్రస్తుత హైవేనే ఆరు వరుసలుగా విస్తరించి, దాన్ని యాక్సెస్ కంట్రోల్ చేయడం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను ఐదు నెలల్లో సిద్ధం చేయాలని గుత్తేదారు సంస్థను ఆదేశించారు. భూసేకరణ, నిర్మాణ వ్యయం తదితరాలన్నీ కలిపి ఎంతవుతుందనేది డీపీఆర్‌లో తేలనుంది. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌కు రూ.13వేల కోట్లు అవుతుందని గతంలో అంచనా వేశారు. ఇప్పుడు పాతహైవేనే విస్త >>2

### వరికపూడిశెల ప్రాజెక్టుకు

# పర్యావరణ అనుమతి

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి లైన్ క్లియర్ అయ్యింది. పల్నాడు జిల్లాలో ప్లాన్ చేసిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు అయ్యాయి. ఈనెల 9న జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ చర్చించింది. ఈ మేరకు ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రతిపాదనలను కమిటీ పరిశీలించింది. అల్ప వర్షపాతం, వెనుకబాటుతనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రతిపాదనలపై చర్చించిన తర్వాత అనుమతులకు సిఫార్సు చేసింది. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టుకు అనుమతుల కోసం ఎదురు చూస్తున్నా క్రమంలో ప్రతిపాదనకు సమ్మతి లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు, 20వేల మందికి తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 3,227.15కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు వల్ల 25 గ్రామాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 270 హెక్టార్ల భూమి అవసరమని గుర్తించారు. అడిగొప్పుల, ఆత్మకూరు,దరివేములప్రాంతాల్లో సేకరించనున్నారు. ఈభూములి 19.13 >>2



# రాష్ట్రంలో డబ్ల్యుఇఎఫ్ కేంద్రం ఏర్పాటు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏర్పాటు కానున్నదని రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తన ఖాతాలో చేసిన పోస్టుద్వారా సీఎం ఈ విషయాన్ని నాల్గవ పారిశ్రామిక విప్లవం కోసం ప్రపంచవ్యాప్తంగా ఐదు కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారత్‌లోని ముంబై, తెలంగాణల్లో ఇప్పటికే రెండు డబ్ల్యూఈఎఫ్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలోనూ ఏర్పాటయ్యే సెంటర్‌తో వీటి సంఖ్య మూడుకు పెరగనుంది. ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఫ్రాన్స్, బ్రిటన్, యూఏఈల్లో ఈ కొత్త కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఈ కేంద్రాలు ప్రభుత్వాలు, ప్రైవేటు పరిశ్రమలతో కలిసి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎనర్జీ వంటి రంగాల్లో సవాళ్లను పరిష్కరిస్తాయని, సాంకేతికత ప్రయోజనాలను సమాజానికి అందేలా పనిచేస్తాయని డబ్ల్యూఈఎఫ్ అధ్యక్షుడు, సీఈవో బోర్జ్ బ్రెండే తెలిపారని వివరించారు. డబ్ల్యూఈఎఫ్‌తో ఈ భాగ స్వామ్యం, అవసరమైన చోట సామర్థ్యాన్ని పెంపొందించడంలో తమ నిబద్ధతను >>2

### మావోయిస్టు కీలక నేతలు అరెస్టు

కేడర్‌తో పాటు, ఫ్రంట్ సంస్థల సభ్యుల పట్టివేత

2లో

### సిహెచ్‌సిల్లో 13 డయాలసిస్ కేంద్రాలు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



# స్వచ్ఛతలో ఏపిని నం.1 చేస్తా

>> నెల్లూరులో ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి, విజయవాడ లో కూడా ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా ఘన వ్యర్థాలనిర్వహణ కోసం 10,790 సెంటర్లు ఏర్పాటు చేసి వాటిని డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తామని తెలిపారు. త్వరలోనే వారానికి ఒకసారి ఇంటింటికీ స్వచ్ఛ రథాలు వస్తాయని ప్రజల నుంచి డ్రై వేస్ట్ అయిన ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లు వంటి వాటిని సేకరించి ఆ చెత్తకు బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యక్తులు కూడా చక్కగా తయారై పరిశుభ్రంగా వుండాలనే ఉద్దేశ్యం తో స్కూళ్లలో విద్యార్థులకు ముస్తాబు పథకం అమలు చేస్తున్నా మన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తాను ఒక ఉద్యమంగా చేపట్టానని చెబుతూ స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ. 573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 6.7 కోట్లు మంజూరు చేశామన్నారు. 200 ఆటోలు, 1200 ట్రై సైకిళ్లు, 5000 తోపుడు బండ్లు ఇచ్చామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా వచ్చే నాలుగేళ్లలో 26 వేల కిలోమీటర్ల మేరకు మ్యాజిక్ డ్రెయిన్‌లు నిర్మించి మురుగునీరు లేకుండా చర్యలు చేపతామని తెలిపారు.

**సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాను : సిఎం:** ఎన్నికలకు ముందు తాను సూపర్ సిక్స్ పథకాలకు హామీ ఇస్తే వాటిని అమలు చేయడం అసాధ్యమని ప్రతిపక్షం ప్రచారం చేసిందన్నారు. తాను అధికారంలోకి రాగానే ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ల పెంపు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశానని తెలిపారు. ఏడాదికి రూ. 33,000 వేల కోట్ల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనపై తన మిత్రుడు పవన్‌కల్యాణ్‌తో కలిసి పోరాడానని, ప్రధాని నరేంద్ర మోడి సహకారం అందించారన్నారు. ఫలితంగా గత ఎన్నికల్లో 94 శాతం మంది అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. గత 18 నెలల్లో 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, దేశ వ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి సుపరిపాలన కారణమని తెలిపారు.

**2027 నాటికి పోలవరం పూర్తి చేస్తా:** 2027 సంవత్సరాని కల్లా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కృష్ణా నది నీళ్లు రాయలసీమకు తీసుకురావచ్చుననే ఆలోచన స్వర్గీయ ఎన్టీరామారావుకు వచ్చిందని, ఆ స్ఫూర్తితో తామను హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తీసుకువచ్చానని తెలిపారు. గత ప్రభుత్వం రాయలసీమను రాళ్ల సీమగా మార్చిందని విమర్శించారు. కుప్పం నియోజకవర్గానికి కృష్ణా నీళ్లు తీసుకువచ్చామని, త్వరలోనే గాలేరు - నగరి ద్వారా చిత్తూరు జిల్లాలోని తూర్పు మండలాలకు సాగు, తాగు నీరు అందిస్తామని తెలిపారు. తాము అధికారంలో వుండే అయిదేళ్లలో కరెంట్ ఛార్జీలు పెంచమని స్పష్టం చేశారు. అలాగే రూ. 4,600 కోట్ల విద్యుత్ పన్ను భారం ప్రజలపై పడకుండా రద్దు చేశామని తెలిపారు. అనంతరం నగరి మునిసిపాలిటీలోని పరిశుభ్రంగా వుంచడంలో బాగా పనిచేసిన గ్రీన్ అంబాసిడర్స్ రాజేంద్రన్, మురుగమ్మ, నారాయణమ్మ తదితరులను ఆయన శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. బహిరంగ సభలో చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు, నగరి, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, కాళహస్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు గాలి భాను ప్రకాశ్, మురళిమోహన్, థామస్, సుధీరరెడ్డి, నెలవల విజయశ్రీ, కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి అమరావతిలో ఆర్-డే వేడుకలు

>> నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, అతిధిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయాధిపతులు, రాజధానికి భూములిచ్చిన రైతులు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్‌ను ఘనంగా నిర్వహించారు. పరేడ్ రిహార్సల్ కు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే.శ్యామలరావు హాజరై పరేడ్ ను పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్.సుస్మిత నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ముందుగా ఇండియన్ ఆర్మీ నాయిబ్ సుబేదార్ ఎల్.కే.ప్రసాద్, కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ జీవీ రామి రెడ్డి, సీఆర్పీఎఫ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ చెన్వీర్ గౌడ, కేరళ ఆర్మ్ డ్ పోలీస్ సీవీ జన్ సాన్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు ఎస్వీ రమణ, ఏపీ బ్రాస్ బాండ్ లో ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ కు చెందిన టీవీ. రమణ, ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కు చెందిన ఎస్. శ్రీనివాసులు, ఇండియన్ ఆర్మీ పైప్ బాండ్ కు సుబేదార్ మొహంతీ, జీవీ సుబ్బారావు, ఎన్.సీ.సీ. బాయ్స్ కు జయంత్ వర్లోత్, ఎన్.సీ.సీ. గర్ల్స్ కు రేవతి, ఏపీ సోషల్ వెల్ఫేర్ కు కే. సునీత్ కుమార్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఏపీ మోడల్ స్కూల్, పాణ్యం కు చెందిన వై. ఇషాక్ రాజు, యూత్ రెడ్ క్రాస్ కు పి. సాయి రోహిత్ లు కమాండర్ లుగా వ్యవహరించారు. వివిధ కంటింజెంట్స్ పరేడ్ లో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ కవాతు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాలను ప్రదర్శించారు.. వీటిలో వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ప్ శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖలు, రైతువ్యవసాయ సాంకేతికత ) తో వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ అంశంతో మౌలిక వసతులు పెట్టుబడులు, సముద్ర మరియు వైమా నిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చు తగ్గింపు)- శక్తి, ఇంధనం ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖలు, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరే షన్), పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత ఇతివృత్తంతో ఆర్టీజిఎస్ శాఖల శకటాలను రూపొందించారు. పరేడ్ ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ అనుమతి

>> హెక్టార్లు అటవీ భూమి ఉంది. 4.86 టీఎంసీల నీటిని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల్లోని పొలాలకు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకువరికపూడిశెల వాగు నుంచి ఎత్తిపోయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు మొదట 24,900 ఎకరాలకు పరిమితమైన ఈ ప్రాజెక్టు పరిధిని 84,500 ఎకరాలకు పెంచారు. దీని కోసం గతేడాది అక్టోబర్ 31న జీవో కూడా విడుదలైంది. ఈ ప్రాజెక్టు వల్ల పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది. మరోవైపు మరో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కూడా అనుమతులకు లైన్ క్లియర్ చేశారు. కడప, ప్రకాశం జిల్లాల్లో ఏపీ జెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కలిసి 334.8 హెక్టార్లలో తలపెట్టిన 800 మెగావాట్ల రాజుపాలెం క్లోజ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ప్లాన్ చేశాయి. ఈ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ అయ్యింది. మరో వైపు అన్నమయ్య జిల్లాలో 489.1 హెక్టార్లలో నిర్మించాలని ప్లాన్ చేసిన వీరబల్లి ప్రాజెక్టుకు (పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్) సంబంధించిన అనుమతులను ప్రస్తుతం నిలిపివేశారు.

## రాష్ట్రంలో డబ్ల్యుఇఎఫ్ కేంద్రం ఏర్పాటు

>> తెలియజేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఇక 'ఎక్స్'లోనే మరో పోస్టులో ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై యుఎఈ ముందుకు వచ్చిందని సీఎం చంద్రబాబు వివరించారు. అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతోను,యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్తో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగిందని వివరించారు. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 34 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు. ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు.

## 5 గంటల్లో బెంగళూరు!

>>రించి, యాక్సెస్ కంట్రోల్‌గా మార్చనున్నందున ప్రాజెక్ట్ వ్యయం తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఎన్‌హెచ్44 మూడు రాష్ట్రాల పరిధిలో ఉంది. తెలంగాణలో 210 కి.మీ., ఏపీలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో 260 కి.మీ., కర్ణాటకలో 106 కి.మీ. కలిపి మొత్తం 576 కి.మీ.ఉంది. దీన్ని ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ గా మారిస్తే వాహనాలు ఎటువంటి అవాంతరాలు లేకుండా వెళ్తాయి. అలాగే పరిమితంగా కొన్నిచోట్ల మాత్రమే ఈ హైవేలోకి ప్రవేశించేందుకు (ఎంట్రీ), అందులో నుంచి బయటకు వచ్చేందుకు (ఎగ్జిట్) అవకాశం కల్పిస్తారు. ఇందులో ప్రయాణించిన దూరం మేరకే టోల్ వసూలు ఉంటుంది. ఇరువైపులా రెండేసి వరుసలతో సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. హైవేకు ఆనుకొని ఉండే గ్రామాలు, పట్టణాలకు చెందినవారు సర్వీసు రోడ్లపై రాకపోకలు సాగించొచ్చు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు వంటివి సర్వీస్ రోడ్లలో ప్రయాణించాల్సి ఉంటుంది. దక్షిణ భారతదేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసంధానం చేస్తూ నిర్మాణం జరుగుతున్న బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే చిత్తూరు జిల్లా వాసులు గంటన్నరలోనే బెంగళూరు లేదా చెన్నై చేరుకునే వీలుంటుంది. వి.కోట ప్రాంతం నుంచి అయితే కేవలం గంటలోనే బెంగళూరు చేరుకోవడం సాధ్యమవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీగా నిర్ధారించిన ఈ రహదారి, రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## సిహెచ్‌సిల్లో 13 డయాలసిస్ కేంద్రాలు



### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 24,ప్రభాత వార్తప్రతినిధి:**గ్రామీణ కిడ్నీ రోగులకు కష్టాలు తొలగించేలా రాష్ట్రంలో కొత్తగా 13 దయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను సెకండరీ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలను వేగవంతం చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ వెల్లడించారు. ఇంతకుముందు ప్రకటించిన వాటితో పాటు కొత్తగా మంజూరైన 5 తో కలిపి మొత్తం 13 డయాలసిస్ సెంటర్లు సెకండరీ ఆస్పత్రుల్లో రాబోతున్నా యని తెలిపారు. ఇందులో 2 కేంద్రాలు గిరిజన ప్రాంత ఆసుపత్రుల్లో ఉన్నాయని, వీటిల్లో అతి త్వరలో సేవలు ప్రారంభం అవుతాయని, మిగిలిన కేంద్రాలు ఏప్రిల్ నాటికి సిద్ధం అవుతాయని వెల్లడించారు.

**కొత్తగా 5 కేంద్రాల మంజూరు:** ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తిరుపతి జిల్లా రైల్వేకోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున డయాలసిస్ కేంద్రాన్ని ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పీఎంఎన్డీపీ) కింద మంజూరైనట్లు మంత్రి సత్యకుమార్ శనివారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వీటికి ముందుగానే మరో ఆరు సెకండరీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు. ఈ జాబితాలోనికి తాజాగా ప్రకటించిన 5 కేంద్రాల (మొత్తం 11) ఆసుపత్రుల పేర్లను చేర్చనున్నారు.

**టెండర్ల దశలో ఉన్న కేంద్రాలు:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్ సి, కడప జిల్లా జమ్మలమడుగు ఆసుపత్రిలో ఒక్కొక్క డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

**అతి త్వరలోనే సీతంపేట, ఎస్.కోట ఆసుపత్రుల్లో సేవలు:** పైన పేర్కొన్న వాటితో నిమిత్తం లేకుండా ..విజయనగరం జిల్లా ఎస్.కోట, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాలు రోగులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. కిడ్నీ రోగులకు సేవలు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి.ఒక్కొక్క కేంద్రంలో రూ.85 లక్షలతో యంత్రాలు/పరికరాలు ఏర్పాటు ఒక్కొక్క కేంద్రంలో సగటున సుమారు రూ.85 లక్షలు విలువచేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు అందుబాటులోనికి వస్తాయి.

**13 కేంద్రాలకు కలిపి రూ. 11.05 కోట్ల వరకు వ్యయం:** ఒక్కొక్క కేంద్రంలో ఐదు చొప్పున మిషన్లు ఉంటాయి. ప్రతి కేంద్రంలో రోజుకి మూడు సెషన్ల లో రక్త శుద్ధి జరుగుతుంది. తద్వారా ఒక్కో కేంద్రం ద్వారా నెలకు 375 సెషన్ల ద్వారా బాధితులకు రక్త శుద్ధి జరుగుతుందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# మావోయిస్టు కీలక నేతలు అరెస్టు

### కేడర్‌తో పాటు, ఫ్రంట్ సంస్థల సభ్యుల పట్టివేత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భద్రతా బలగాలపై జరిగిన పలు నేరాలలో ప్రమేయం ఉన్న నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సంస్థకు చెందిన కీలక నేతలతో పాటు అనుబంధ ఫ్రంట్ సంస్థల సభ్యులను అరెస్టు చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రాంసింగ్ జి పాటిల్ తెలిపారు. శనివారం సాయంత్రం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలను నల్లమల ప్రాంతంలో మళ్లీ పునరుద్ధరించేందుకు యత్నిస్తున్న సమయంలో మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మన్ననూర్ నుంచి అచ్చంపేటకు ఎర్టికా కారులో (టీఎస్07 ఎఫ్‌యూ 3992) ప్రయాణిస్తున్న సమయంలో సీఐ ఏ. నాగరాజు నేతృత్వంలోని బృందం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో మావోయిస్టు కీలక క్యాడర్ మీసాల సాలమన్ సంతోష్ నాగరాజ్, అతని భార్య సాన్నబట్టి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) సహకన్వీనర్ ఎడ్ల అంబయ్య, సివిల్ లిబర్టీస్ కమిటీ సంయుక్త కార్యదర్శి జక్క బలయ్య, రైతు మాన్షెట్టి యాదయ్యలు ఉన్నారు. మీసాల సాలమన్ గత 32 సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో కొనసాగుతూ, డీకే ఎస్‌జెడ్‌సీఎంమిలిటరీ ఇన్‌స్ట్రక్టర్స్ టీం కమాండర్‌గా పని చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. గెరిల్లా యుద్ధ శిక్షణలో నిపుణుడైన అతను ఇప్పటివరకు 200 మందికి పైగా క్యాడర్‌కు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇతని తలపై రూ.20 లక్షల నగదు బహుమతి ఉన్నట్లు తెలిపారు. 1999 నుంచి 2004 మధ్య కాలంలో పోలీస్ వాన్‌లు, ట్రైనింగ్ క్యాంపులు, పోలీస్ స్టేషన్లపై జరిగిన పలు దాడుల్లో ఇతని ప్రమేయం ఉందని, ఈ దాడుల్లో పలువురు పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఎస్పీ పేర్కొన్నారు. మిగతా నిందితులు మావోయిస్టు కార్యకలాపాలకు సహకరిస్తూ ఆశ్రయం, సమాచారాన్ని అందించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు వెల్లడించారు. ఈ అరెస్టులతో నల్లమల ప్రాంతంలో మావోయిస్టు నెట్‌వర్క్‌ను గణనీయంగా దెబ్బతీశామని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి ఒక కారును, రూ.1,25,000నగదు, ఏకే47, ఇన్సాస్ ఆయుధాలకు సంబంధించిన లైవ్ రౌండ్లు, రేడియో, జెలటిన్ స్టిక్స్ సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.




మావోయిస్టుల వివరాలు వెల్లడిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్. సం గ్రాంసింగ్ జి పాటిల్ ,సీజ్ చేసిన సామాగ్రి



ఇంధన శాఖకు ప్రతీకాత్మ ఛాయా చిత్రం

## గ్రేడింగ్ పెంచుకుంటున్న ఎపి డిస్కంలు

### కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు డిస్కంలు క్రమంగా తమ గ్రేడింగ్‌ను పెంచుకుంటున్నాయి.కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించిన సమాచారాన్ని అనుసరించి గత ఆర్థిక సంవత్సరంలో ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్‌లు గ్రేడింగ్ పెరిగింది. 2023-24తో పోలిస్తే ఈ ఏడాది రెండు డిస్కంలు గ్రేడింగ్‌లు మెరుగుపరచుకున్నాయి. అదే సమయంలో ఏపీఈపీడీసీఎల్ గ్రేడింగ్ తగ్గింది. మొత్తం 54 విద్యుత్ సంస్థలకు కేటాయించిన గ్రేడింగ్ జాబితాలో సీపీడీసీఎల్ 23, ఎస్పీడీసీఎల్ 27 స్థానంలో ఉన్నాయి. ఈపీడీసీఎల్‌కు 31వ స్థానం దక్కింది. విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక, అంతర్గత పనితీరు, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు ఆధారంగా పనితీరు అంచనా వేసేందుకు కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ సమగ్ర విధానాన్ని రూపొందించింది. వాటిలో చూపిన పురోగతి ఆధారంగా 100 మార్కులను డిస్కంలకు కేటాయించింది. అందులో డిస్కంలు సాధించిన మార్కుల ఆధారంగా గ్రేడింగ్‌లు ఇచ్చింది. 15 బేస్ రేటింగ్ మెట్రిక్స్, 9 డిజ్ఇన్సెంటివ్ ఆధారంగా కేంద్రం డిస్కంల పనితీరును అంచనా వేసింది. ప్రతి యుటిలిటి పనితీరు సమగ్రంగా అంచనా వేసేందుకు 100 పాయింట్లు కేటాయించింది. డిస్కంలు సాధించిన మార్కుల ఆధారంగా (ఎ+, ఎ, బి, బి, సి, సి, డి) గ్రేడ్‌లు కేటాయించింది. డిస్కంల ఆర్థిక పనితీరు, కార్యాచరణ, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని గ్రేడింగ్‌ను డిస్కంలకు ఇచ్చింది. కేంద్రం 2024 25లో కేటాయించిన గ్రేడింగ్‌ల ప్రకారం ఏపీసీపీడీసీఎల్ 67.53 మార్కులతో బి గ్రేడ్ సాధించగా, 2024లో 31.52తో సి గ్రేడ్‌లో నిలిచింది. ఏపీఎస్పీడీసీఎల్ 54.24 మార్కులతో బి గ్రేడ్‌లో నిలవగా గత సంవత్సరం 19.52తో సిగ్రేడ్ వచ్చింది. ఏపీఈపీడీసీఎల్ 50.46 మార్కులతో బి గ్రేడ్ సాధించగా, 2024లో 65.12తో ఎ గ్రేడ్‌లో ఉంది. మొదటి రెండు డిస్కంలు గతంతో పోలిస్తే గ్రేడింగ్ పెంచుకుంటే ఎప్పుడూ గ్రేడింగ్‌లో ముందుండే ఈపీడీసీఎల్ గ్రేడింగ్ తగ్గింది. దీంతో మూడు డిస్కంలూ ఇప్పుడు ఒకే గ్రేడింగ్‌కుచేరాయి.డిస్కంలు సరఫరా చేసిన విద్యుత్‌కు బిల్లుల వసూల్లు 99.26 శాతంగా ఉంది. గత ఏడాది 94.91 శాతంగా ఉండేది. వార్షిక సాంకేతిక, వాణిజ్య నష్టాలు 2025లో 7.87 శాతంగా ఉంటే 2024లో 12.05గా ఉన్నాయి. సీపీడీసీఎల్‌కు రూ.9,688 కోట్లు నష్టాలు రాగా రూ.21,204 కోట్ల రుణాలు ఉన్నాయి. ఈపీడీసీఎల్ రూ.7,155 కోట్లు నష్టాలు సహా రూ.20,693 కోట్లు రుణాలు, ఎస్పీడీసీఎల్‌కు రూ.12,577 కోట్లు నష్టం రాగా, రూ.35,687 కోట్ల రుణం ఉంది.

## కేంద్రమంత్రి మేఘువాల్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**గన్నవరం(కృష్ణా), జనవరి 24, ప్రభాతవార్త :** కేంద్రన్యాయశాఖా మంత్రి అర్జున్‌రామ్ మేఘువాల్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయంలో వీరిభేటీ జరిగింది. నగరి నుండి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఢిల్లీ వెళ్ళేందుకు కేంద్రమంత్రి విమానాశ్రయానికి చేరుకోగా విఐపి లాంజ్‌లో వీరిద్దరూ కలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రితో చంద్రబాబు చర్చలు జరిపారు. న్యాయశాఖ పరిధిలోని రాష్ట్ర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. భేటీ అనంతరం రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి సియం బయలుదేరి వెళ్ళగా, ప్రత్యేక విమానంలో కేంద్రమంత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏపి బిజెపి అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్, యంపి సియం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాల కేసు: వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ. జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ మైనింగ్‌కు పాల్పడినందుకు రూ. 18 కోట్లు చెల్లించాలంటూ నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహాతో కూడిన ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా ఈ కేసులో ఇప్పటికే రూ. 8 కోట్లు డిపాజిట్ చేశారని, మిగతా డబ్బు డిపాజిట్ చేయాల్సి ఉందని జస్టిస్ కరోల్ ప్రస్తావించారు. రెండు ఆప్షన్లను సూచించారు. ఈ కేసును తిరిగి ఎన్జీటీకి పంపించి మిగిలిన మొత్తాన్ని ఎవరు చెల్లించాలనే అనే విషయాన్ని అక్కడ తేల్చడం లేదా సుప్రీంకోర్టే ఈ అంశంపై విచారణ జరిపి పర్యవేక్షణ కొనసాగించడంపై అభిప్రాయాన్ని చెప్పాలన్నారు. జైప్రకాశ్ వెంచర్స్ తరఫు న్యాయవాదులు తిరిగి ఎన్జీటీకి పంపించాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టే విచారించాలని కోరారు. జైప్రకాశ్ వెంచర్స్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడం, కోర్టు సూచించిన ఆప్షన్లపై నిర్ణయం తీసుకోవడానికి సమయం కావాలని కోరడంతో తదుపరి విచారణను ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది.

## కాలుష్యం గుప్పిట్లోకి విజయవాడ

**విజయవాడ.జనవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత సౌలభ్యమైన ప్రణాళికబద్ధ నగరంగా విజయవాడకు గుర్తింపు. అటువంటి విజయవాడ ఇప్పుడు క్రమ.క్రమంగా కాలుష్యం గుప్పిట్లోకి చేరకుంటుంది. నగరంలో వాహనాల సంఖ్య పెరగడం, ఫ్యాక్టరీలు సహా పలు కారణాల వల్ల పొగ, కలుషిత వాయువులు గాల్లో చేరుతున్నాయి. దీనికితోడు గత ప్రభుత్వం నిరక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత తీవ్ర మయ్యిందని సంబంధిత అధికారులు తెలుపు తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అత్యంత కా లుష్య నగరాలునా గుర్తించిన 131లో విజ యవాడ కూడా ఇప్పుడు చేరిందంటున్నారు. గణాంకాలను అనుసరించి కొవిడ్ నేపథ్యంలో 2020-21లో పీఎం10 (పర్టిక్యులేట్ మ్యాటర్) కాలుష్య పరిమాణం 56 పాయింట్లు నమో దైంది.2022-23లో అత్యధికంగా 72 పాయిం ట్లు నమోదు కావడం ఆందోళన కలిగించింది. ఈ ఏడాది సైతం 65పాయింట్లు ఉన్నట్లు అధికా రులు తెలుపుతున్నారు. ప్రమాణాల ప్రకారం పీఎం10(కాలుష్య స్థాయి) 60 పాయింట్ల వరకు ప్రభావం ఉండదు. గత ఆరేళ్లుగా నగరంలో కాలుష్య స్థాయి 56 నుంచి 72 మధ్య నమోదు కావడం పరిణామాలు తీవ్రంగా ఉన్నాయనే

## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని 10 ఆవులు మృతి

**ఓబులవారిపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం సెకండ్ కాలనీ గ్రామం రైల్ ట్రాక్ వద్ద ప్రమాదవశాత్తు శనివారం రైలు ఢీకొనడంతో పది ఆవులు మృతి చెందాయి. టీకంపల్లి రోడ్డు రైల్వేట్రాక్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ ఆవులు నూక నపల్లి లేక గాజుల రెడ్డిపల్లి గ్రామస్తులవిగా భావిస్తున్నారు. అంతేకాకుండా ఆవులు మేత మేసేందుకు ఆవులు మంద రోడ్డు ట్రాక్ వెంబడి వెళుతుండగా రైల్వే రోడ్డు దాటే సమయంలో ఒకసారిగా రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఆవులు మృతి చెందడం చూసి పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వారం - వర్జ్యం

25-01-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,శ్రావణ కార్తె
సప్తమి రా.11.07
రేవతి మ.1.33
వర్జ్యం : ఉ.8.41-10.12
దు.సా.4.26-6.01
రాహుకాలం - సా.4.30-6.00

### వారాఫలం

**మేషం:**ఎదుటి వారి విషయంలో జోక్యం వద్దు. ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది.

**వృషభం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు. చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**మిథునం:**ఒక్కసారిగా అనేక అవకాశాలు మీ ముందుకు వస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**కర్కాటకం:**సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక నిర్ణయాలు తీసుకోండి.

**సింహం:**మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య:** జీవిత భాగస్వామితో కొద్దిపాటి వివాదాలు తప్పకపోవచ్చు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**తుల :** సంఘంలో ఉన్నతమైనవారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలుగుతుంది.

**వృశ్చికం:** కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్ఠి సాగిస్తారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త, వాహనసౌఖ్యం.

**మకరం:** ఏ పనిని చేపట్టినా ఆటంకాలు ఎదురవుతాయి. పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరక వుండదు.

**కుంభం:** సంతానం పరంగా అభివృద్ధిని సాధిస్తారు. పోటీ పరీక్షల అతి కష్టం మీద విజయం సాధిస్తారు.

**మీనం:**ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. పై అధికారులతో మెలకువగా వ్యవహరించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# మా పూర్వీకులు వీరోచితులు

## - వారి స్మరణతో నా జన్మ ధన్యం

**బొబ్బిలి రాజుల మనవడు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు**

**బొబ్బిలి (విజయనగరం జిల్లా), జనవరి 24 ప్రభాతవార్త :** నా పూర్వీకులు వీరోచితులు. వారి స్మరణతో నా జన్మ ధన్యం కానున్నదని బొబ్బిలి రాజుల మనవడు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అభివర్ణించారు. 1757 జనవరి 24వ తేదీన బొబ్బిలి సంస్థాన సైన్యానికి ఫ్రెంచ్, విజయనగర సంస్థాన సంయుక్త సైన్యానికి మధ్య జరిగిన వీరోచిత యుద్ధంలో పోరాడి వీర మరణం పొంది అమరులైన వీర సైనికులకు బొబ్బిలి రాజుల అనువంశిక ప్రతినిధి ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు (బేబీ నాయన) శనివారం స్థానిక యుద్ధ స్థూపం దగ్గరకి వెళ్లి తన పూర్వీకులకు తాను మనస్ఫూర్తిగా మననం చేసుకొని ఆనాటి యుద్ధ వాతావరణం స్మరించుకొని నేటి తరాలకు తెలియజేసే విధంగా ఆయన యుద్ధ స్థూపం వద్ద తన యొక్క విన్నపమును తెలియజేసే తన యొక్క ఆత్మీయ ప్రణామం చేశారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ బొబ్బిలి యుద్ధం ఆంధ్ర చరిత్రలో వీరత్వానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బొబ్బిలి సైన్యం తనకున్న తక్కువ సంఖ్యలో ఉన్న వీరత్వానికి పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ప్రతి సైనికుడు ప్రతిఘటించి బొబ్బిలి పౌరుషాన్ని చూపించడంతో ఫ్రెంచ్ విజయనగరం సైన్యాలు డీల పడ్డాయన్నారు. తీవ్రస్థాయిలో ప్రత్యర్థి సైన్యం దొంగ దెబ్బ తీసేందుకు సంసిద్ధులయ్యారు. దీన్ని గమనించిన బొబ్బిలి రాణులతో సహా మహిళలు, పిల్లలు ప్రాణత్యాగానికి పాల్పడ్డారు. అంతటి మహా యుద్ధంలో ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన అమరవీరులకు ఇలా నివాళులర్పించడం నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కోట దగ్గర ఉన్న రాజా రంగారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబీకులతో పాటు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులర్పించారు.

## మండలి చైర్మన్ మోషెన్ రాజుపై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ వచ్చే నెల 13కి వాయిదా

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ తాను ఇచ్చిన రాజీనామా లేఖపై 4 వారాల్లో నిర్ణయం వెల్లడించాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు ఉల్లంఘించారంటూ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టులో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది. వెంకటరమణ తరఫు న్యాయవాది వాదనలు విని పిస్తూ... రాజీనామా లేఖపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలపై మోషేన్‌రాజు దాఖలు చేసిన అప్పీల్ సీజే ధర్మాసనం ముందు ఫిబ్రవరి 12న విచారణకు ఉందన్నారు. దీంతో అప్పీల్ పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణను ఫిబ్రవరి 13వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ప్రకటించారు.

## రష్యాలో షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్ ఐటీఐ, డిప్లొమా కోర్సులు చేసినవారికి ఉద్యోగవకాశాలు


**- నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.మనోహర్**

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:**ఐటీఐ, డిప్లొమా కోర్సులు చేసినవారికి రష్యాలో షీట్ మెటల్ వర్కర్, ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్ ఉద్యోగాకాశాలు కల్పిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సరం ఒప్పందంతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారని, తర్వాత ఒప్పందాన్ని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నెలకు 60వేల రూబుళ్ల (సుమారు రూ.72వేలు) జీతం వస్తుందని, అదనంగా ఆహార భత్యం కింద మరో 10 వేల రూబుళ్లు ఇస్తారని తెలిపారు. ఉచిత వసతి కల్పిస్తారని, విమాన ప్రయాణ ఖర్చులు, తిరిగి వచ్చేటప్పుడు ప్రయాణ ఖర్చులు కంపెనీయే భరిస్తుందన్నారు. ఉచిత వైద్య బీమా సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు. అభ్యర్థులు 'ఏపీనైపుణ్యం' వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9988853335, 8712655686 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# చికెన్ బిర్యానిపై మక్కువ చూపుతున్న విజయవాడ

**- స్విగ్గీ 2025 వార్షిక సర్వేలో విజయవాడ ఆహారపు అలవాట్లు**

**- 7.78 లక్షల ఆర్డర్లతో అగ్రస్థానంలో నిలిచిన చికెన్ బిర్యానీ**



**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర వాసుల్లో బిర్యాని పట్ల అత్యంత ఆసక్తి కన్పడుతుంది.బిర్యాని అంటే ఇక్కడి ఆహార ప్రియులు లొట్లు వేస్తున్నారు.అయితే ఇడ్లీకి ఈ నగరంలో విపరీతమైన డిమాండ్ కన్పడుతుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ విడుదల చేసిన 2025 వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వివరించింది. అయితే ఈ సర్వే ఆ సంస్థకు వస్తున్న ఆర్డర్లును బట్టి నిర్వహించింది.ఇక సంస్థ సర్వేలో బిర్యానీ తర్వాత బెజవాడ వాసులు అత్యధికంగా ఇష్టపడుతున్నారని తెలింది. మెత్తటి, తెల్లటి ఇడ్లీ. స్విగ్గీ తెలిపిన సమాచారాన్ని అనుసరించి 2025 జనవరి 1 నుంచి నవంబర్ 30 వరకు విజయవాడలో ఏకంగా 7.78 లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు నమోదయ్యాయి. గత కొన్నేళ్లుగా ఇదే ట్రెండ్ కొనసాగుతుండగా, ఈసారి కూడా బిర్యానీ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆ తర్వాత 3.2 లక్షల ఆర్డర్లతో ఇడ్లీ రెండో స్థానంలో నిలిచింది.సాధారణంగా టిఫిన్ ఐటమ్స్‌లో దోశకు ఎక్కువ ఆదరణ ఉంటుందనే అంచనాలను పక్కకు నెడుతూ ఇడ్లీ టాప్2లో చోటు దక్కించుకుంది. ఇక, 2.7 లక్షల ఆర్డర్లతో వెజ్ దోశ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ సర్వేలో మరికొన్ని ఆసక్తికర విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి.

విజయవాడ వాసుల ఆహార అభిరుచుల్లో మార్పులు వస్తున్నాయని నివేదిక సూచిస్తోంది. ముఖ్యంగా బెంగాలీ, పంజాబీ వంటకాల వైపు నగరవాసులు మొగ్గు చూపుతున్నారు. 2024తో పోలిస్తే 2025లో ఈ వంటకాల ఆర్డర్లు 30 నుంచి 35 శాతం పెరిగినట్లు స్విగ్గీ పేర్కొంది.

# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం



**- ఏప్రిల్ 11న సిఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన: మంత్రి సవిత - త్వరలో బిసి రక్షణ చట్టానికి తుదిరూపం**

**విజయవాడ.జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ 11వ జ్యోతిరావు పూలే 200ల జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేనిచోట్ల నూతన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల బాగు కోరుకునేది కూటమి ప్రభుత్వమేనని, బీసీలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా చట్టాలతో పాటు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పలు బీసీ సంఘాల నేతలతో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ మంత్రి సవిత శనివారం సమావేశమయ్యారు. 19 నెలల కూటమి పాలనలో బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలతో పాటు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఏయే పథకాలు అమలు చేస్తే బీసీలకు మరింత ఆర్థిక దన్ను లభిస్తోందో సంఘాల వారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ గుర్తింపు లభించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. మహిళలకు, బీసీలకు పాలనలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అక్కున చేర్చుకున్నారన్నారు. బీసీల కుల వృత్తుదారులకు భరోసా ఇచ్చేలా సీఎం చంద్రబాబునాయుడు ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో, త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనాన్ని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ 11వ తేదీన జ్యోతిరావు పూలే 200వ జయంతి భారీ ఎత్తున నిర్వహించనున్నామన్నారు. అదే రోజు జ్యోతిరావు పూలే స్మృతి వనానికి సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ బీసీ స్టడీ సర్కిల్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టనున్నామన్నారు. 28 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవనాలు నిర్మించనున్నామన్నారు. ఈ భవనాల కోసం ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లకు స్థలాలు కేటాయించాలని ఆదేశించామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేని జిల్లాలో నూతన స్టడీ సర్కిళ్లు నిర్మిస్తున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా బీసీల ఆత్మగౌరవానికి భంగం కలగనీయకుండా త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

# ఒకరోజు వాహనసేవలకు సిద్ధం!

**- సీనియర్ అధికారులతో మాడవీధుల్లో పర్యవేక్షణ**

**- సమన్వయంతో మెరుగైన సేవలు**



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి-రథసప్తమి పర్వదినం సందర్భంగా నేడు ఒకేరోజు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. నేటి ఉదయం 5.30గంటల నుండి రాత్రి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు 2.50లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనావేసి తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం ఉదయం కూడా చివరగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవిమురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్,విజిలెన్స్ విభాగం, పోలీసు అధికారులు మాఢవీధులను తనిఖీ చేశారు. మలయప్పస్వామి ఉత్సవమూర్తి ఉదయం 5.30గంటలకు తొలివాహనసేవగా సూర్యప్రభపై ఆలయమాఢవీధుల్లో ఊరేగనున్నారు. నేటి ఉదయం సూర్యోదయం సమయంలో సూర్యకిరణాలు స్వామివారిపై ప్రసరించనున్నాయి. ఆతరువాత ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం ఇలా వరుసగా రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహనం వరకు సేవలు ఉంటాయి. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్దమయ్యారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు 14రకాల అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు సేవలందిస్తారు.5లక్షల లడ్డూలు అదనంగా నిల్వఉంచారు. రథసప్తమి వేడురలతో నేడు అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు.ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలలో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేసి వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తారు.ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ విధానం కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది.

## మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ.జనవరి 24.ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన నేతగా పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని ముఖ్యమంత్రి చంద్ర బాబు కొనియాడారు. ప్రజాసేవనే ధ్యేయంగా రాజకీయ జీవితాన్ని కొన సాగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలతో అనంతపురం జిల్లా ప్రజల విశ్వాసాన్ని పొందారని ఆయన తెలిపారు. చంద్రబాబు తన ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పరి టాల అభిమానులు, నాయకులు, కార్య కర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులర్పి ంచారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం, ఆ పై ప్రియుడి ఇంటిలో ప్రత్యక్షం

**- ఎన్టీఆర్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఓ మైనర్ బాలిక**

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మైనర్ బాలుడిపై ప్రేమతో ఇళ్ళు విడిచి వెళ్ళిందో దాదాపు అదే వయస్సున్న ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బాలిక. ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.. విజయవాడ గ్రామీణ మండలం ప్రసాదంపాడుకు చెందిన 16 ఏళ్ల బాలిక పదో తరగతి ఫెయిల్ అయింది. ఓ దుకాణంలో సహాయకురాలిగా పని చేస్తోంది. ఇన్‌స్టాలో తరచూ ఒకరితో ఛాటింగ్ చేస్తుండగా తల్లి మందలించింది. ఈ నెల 21వ తేదీ రాత్రి ఆమె సమీపంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అదే రోజు రాత్రి అమ్మ వద్దకు వెళ్తున్నానని అమ్మమ్మకు చెప్పింది. కానీ బస్సు ఎక్కి ఇన్‌స్టాలో పరిచయమైన మైనర్ బాలుడి వద్దకు వెళ్లింది. 22న కుమార్తె ఇంటికి రాకపోవడంతో తల్లి తన అమ్మకు ఫోన్ చేసింది. కిందట రోజు రాత్రే ఇంటికి వచ్చినట్లు ఆమె తెలిపింది. బాలికకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. 22న రాత్రే పటమట పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాలుడి ఇన్‌స్టా ఐడీ ద్వారా లోకేషన్ కనిపెట్టారు. పామర్రు నియోజకవర్గం కూచిపూడిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్తుండగా బాలుడి కుటుంబ సభ్యుల నుంచి బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. బాలిక తమ వద్ద ఉందని, తీసుకొస్తున్నామని చెప్పారు. దాంతో పోలీసులు బాలిక, బాలుడిని పటమట స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆమెను తల్లికి అప్పగించారు. వాస్తవానికి బాలికను చూసిన బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇంటికి వెళ్లాలని చెప్పినా ఆమె నిరాకరించింది. కుటుంబ సభ్యుల ఫోన్ నంబరు కూడా ఇవ్వలేదు. చివరికి చనిపోతానని కూడా బెదిరించింది. ఎలాగోలా ఆమెను ఒప్పించి విజయవాడ తీసుకువస్తుండగా పోలీసులు ఎదురుపడి స్టేషన్‌కు తీసుకెళ్లారు.పోలీసులు బాలిక,బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎవ్వరి పిల్లలను వారికి అప్పగించారు.

# ఎస్సీ,ఎస్టీ బాధితులకు న్యాయపరిహారం వారి ఇంటివద్దకే వచ్చేలా చర్యలు తీసుకోవాలి

## డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త** ఎస్సీ,ఎస్టీ వర్గాలపై జరుగుతున్న నేరాలలో పరిహారం వారి గుమ్మం వద్దకే చేరేలా ప్రాసిక్యూషన్ విభాగం భాధ్యత తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు సూచించారు. ఆయన నేతృత్వంలో శనివారం విజయ వాడలోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాల యంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ల పనితీరుపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో టాలరెన్సీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించి, వారిపై జరిగే ఆఘా యిత్యాల కేసుల్లో భాధితులకు న్యాయం అందించడంలో ప్రాసిక్యూషన్ విభాగం తన ధృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి బలంగా వెళ్ళేలా ప్రాసిక్యూషన్,దర్యాప్తు అధికారులు పూర్తి సమన్వయంతో అత్యున్నత భాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.భాధితులకు న్యాయం, గౌరవ పరిరక్షణ,పరిహారం సకాలంలో అందేలా ప్రతి కేసును అత్యున్నత ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్ళాలని ఆయన ఆదేశించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాసిక్యూషన్ పాత్ర కేవలం కేసులు వాదించడానికే పరిమితం కాదని భాధితులకు గౌరవంతో కూడిన నిజమైన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం ద్వారా సమాజానికి బలమైన నిరోధక సందేశం వెళ్తుందని,అదే సమయంలో భాధితుల్లో విశ్వాసం,ఆత్మస్థైర్యం,గౌరవం పునరుద్ధరించబడతాయని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలపై నేరాలకు కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి స్పష్టంగా వెళ్ళేలా,ఇటువంటి నేరాలు సహించబోమన్న బలమైన సందేశం పంపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 1న గరుడసేవ



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1వతేదీ ఆదివారం పౌర్ణమిన గరుడసేవ జరగనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. రాత్రి 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు.

## అంతా మంచి జరగాలనివేడుకున్నాం: న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసం శనివారం రోజు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం శుభకరమని, అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు హైకోర్టు న్యాయమూర్తులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్, జస్టీస్ రవినాథ్ తిల్హరీ వేర్వేరుగా కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు.

తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలశాఖ ముఖ్యకార్యదర్శి సాల్మన్‌ఆరోఖ్యరాజ్, కర్నాటక డిప్యూటీ స్పీకర్ రుద్రప్పలమాని, నటుడు జీవన్‌కుమార్, నిర్మాత శిరీశ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి 26నుండి శ్రీవారి తెప్పోత్సవాలు - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు ఫిబ్రవరి 26వతేదీ గురువారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు 27వతేదీ శుక్రవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 28వతేదీ నుండి మార్చి 2వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 2వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 26,27తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఫిబ్రవరి 28,మార్చి 1,2తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. తెప్పోత్సవాలకు ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లతో తెప్పను తీర్చిదిద్దుతారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది.

## సమాఖ్యవాదానికి విబి జి ఆర్ఎంఎం జి తూట్లు : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి జి ఆర్ఎంఎం జి చట్టం వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని, సమాఖ్యవాదానికి తూట్లుపొడుస్తోందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అధికారాన్ని కేంద్రీకరించే దిశగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఆ మేరకు విజయవాడ ఆంధ్రరత్న భవనం నుంచి పీసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది.రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతుందని తెలిసినా టిడిపి ఎంపిలు పార్లమెంట్‌లో ఈ బిల్లుకు మద్దతు తెలిపినట్లు చెప్పారు. నిధులు కోత పెట్టిన ఈ బిల్లుకు చంద్రబాబు మద్దతు ఇచ్చి, మరోవైపు ఆర్థిక పరిస్థితిపై బాగాలేదని పదేపదే ప్రస్తావించడం ఆయన రాజకీయ అవకాశవాదానికి నిదర్శమన్నారు. పత్యేక హోదా ఇవ్వనప్పుడు ప్రభుత్వానికి మద్దతు ఎందుకు ఉపసంహారించుకోవడం లేదని చంద్రబాబును ప్రశ్నించారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.25.02.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు ఆకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.25.02.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 25.02.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 25.02.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఏఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ ఎమ్ఎస్ఆర్ సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ / తనఖాదారులు : 1. శ్రీ మెట్టపర్తి శ్రీనివాసరావు, 2. శ్రీమతి మెట్టపర్తి సత్యవతి. బకాయి మొత్తం : తేది.20.01.2026 నాటికి రూ.1,81,10,892.74 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ ఎస్ఆర్ఓ, మార్టేరు గ్రామం మరియు గ్రామ పంచాయిత్ ఏరియా, నమీప డి.నెం.9-221ఎ, ఆర్.ఎస్.నెం. 186/3ఎ, 186/3బి, 186/4, 186/5 లోని 7792.40 చ॥గ॥లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యొక్క ఖాళీ స్థలం ఆస్తి సేల్ డీడ్ నెం. 1280/2014, 1281/2014 & 806/2015 ప్రకారం శ్రీమతి ఎమ్. సత్యవతి గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 272.73 లక్షలు | రూ. 27.273 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.11.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్న వాటికి రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/ 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 22-01-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ఎర్రజెండాల వెనుక త్యాగాలెన్నో..

**నాగమణీంద్ర పల్లాపు**

ఎల్లవేళలా పేదలకు అండగా ఉండే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీనే. కమ్యూనిస్టు పార్టీ అంటే పేదోళ్ల తరపున పోరాడుతుంది, కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగులకు అండగా ఉంటుంది. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉండేది కమ్యూనిస్టు పార్టీలే. ఇక భారత దేశానికి వస్తే దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ పాల్గొన్నది. ఇండియాలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంది. కమ్యూనిస్టు పార్టీ అంటే పెట్టుబడిదారులకు, వ్యాపారులకు భయం. కమ్యూనిస్టు పార్టీ ఇండియాలో 1925లో ఏర్పడింది. సమరశీల పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు, ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్య పోరాటంతోపాటు ఎన్నో మిలిటెంట్ ఉద్యమాలను నిర్వహించింది. ఇండియాలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో స్థాపించబడింది. 1925లో ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాదిపాటు వందేళ్ల ఉత్సవాలను నిర్వహించింది. అందులో భాగంగా ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాలతో, కార్మికులు, రైతుల హక్కుల కోసం సిపిఐ పోరాడుతుంది. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా వ్యవహారించింది. డిసెంబర్ 26, 1925న కాన్పూర్‌లో జరిగిన సమావేశంలో అధికారికంగా సిపిఐగా ఏర్పడింది. ఎం.ఎన్. రాయ్ నేతృత్వంలో పార్టీ ఏర్పడింది. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంకావాలని మొదటగా చెప్పింది కమ్యూనిస్టు పార్టీనే. సిపిఐగా ఏర్పడిన తరువాత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, కార్మిక వర్గాల హక్కుల కోసం పార్టీ ప్రారంభం నుండి పోరాడుతూ వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ సిపిఐ తన ప్రభావం చూపింది. ముఖ్యంగా 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేసింది. తెలంగాణ సాయుధ పోరాటంలో 4వేల మంది ప్రాణాలను ఫణంగా పెట్టిపోరాడారు. సిపిఐగా దేశంలో కొనసాగుతున్న తరుణంలో 1962 చైనా యుద్ధం కారణంగా పార్టీలో సిద్ధాంతపరమైన విబేధాలు తలెత్తాయి. సిద్ధాంత విబేధాల కారణంగా సిపిఐ 1964లో రెండుగా చీలిపోయింది. ఒక వర్గం సిపిఐగా, మరొకటి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐ(ఎం))గా విడిపోయారు. అయితే ఉమ్మడిగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాగా ఉన్న సమయంలోనే 1957లోనే కేరళ శాసన సభ ఎన్నికలలో విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. ప్రపంచంలోనే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై మొదటిసారి




కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సిపిఐలో వచ్చిన విబేధాల అనంతరం మరోసారి సిద్ధాంత విబేధాల మూలంగా 1967 నక్సల్‌బరి ఉద్యమం వచ్చింది. దీంతో సిపిఐ మార్క్సిస్టు, లెనిస్ట్(సిపిఐ ఎంఎల్)గా విడిపోయింది. సిపిఐ 1996 నుండి 1998వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది, దేవెగౌడ,గుజ్రాల్ ప్రభుత్వాల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా కొనసాగారు. ప్రస్తుతం సిపిఐకి లోక్‌సభలో ఇద్దరు ఎంపిలు, రాజ్యసభలో ఇద్దరు ఎంపిలు కొనసాగుతున్నారు. మూడు రాష్ట్రాల్లో 20 మంది ఎమ్మెల్యేలున్నారు. బీహార్, తెలంగాణలో ఒక్కొక్క ఎమ్మెల్సీ కొనసాగుతున్నారు. కేరళలో కొనసాగుతున్న లెఫ్ట్ డెమోక్రాటిక్ ఫ్రంట్(ఎల్‌డిఎఫ్) ప్రభుత్వంలో నలుగురు మంత్రులు,డిప్యూటీ స్పీకర్ కొనసాగుతున్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పడిన సిపిఐ గత ఏడాది డిసెంబర్ 25తో వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా వందేళ్ల ఉత్సవాలను నిర్వహించాలని సిపిఐ కేంద్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా 1924 డిసెంబర్ 26న కాన్పూర్ వందేళ్ల ఉత్సవాలను ప్రారంభించింది. అలా వందేళ్ల సంబురాలను ఏడాదిపాటు నిర్వహించి గత ఏడాది 2025 డిసెంబర్‌లో ఖమ్మం జిల్లాలో వందేళ్ల ముగింపు ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో 10 నుంచి 17 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరిగినందున ముగింపు ఉత్స వాలను వాయిదా వేసుకొని ఈ ఏడాది జనవరి 18న ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. అనంతరం ఈ నెల 20న జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. ఈ నెల 21, 22 తేదిల్లో సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సమావేశంలో, జాతీయ సమితి, జాతీయ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించింది. దేశ స్వాతంత్ర్యోద్యమంలో, నవ భారత నిర్మాణంలో సిపిఐ ముఖ్య పాత్ర పోషించింది. సిపిఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకోవడం ఒక చరిత్ర. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించినపుడు భారతదేశం బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలస పాలనలో మగ్గుతుంది. పార్టీ ఏర్పడినప్పటి నుంచే భారతదేశానికి సంపూర్ణస్వరాజ్యం, స్వాతంత్ర్యం కావాలని ప్రకటించిన పార్టీ సిపిఐ. భారత దేశం స్వాతంరత్య కోసం, దాని పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాడారు. స్వాతంత్ర్య అనంతరం కూడా నవ భారత కోసం కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారు. ఇకపై కూడా వారి పాత్ర అలానే కొనసాగుతుందని సిపిఐ నేతలు ప్రకటించారు. భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్రభాగాన నిలిచిన రెండు కాంగ్రెస్, సిపిఐ వందేళ్ళు పూర్తి చేసుకున్నాయి. 1885లో ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెస్ 140 ఏళ్ళు పూర్తి చేసుకోగా సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంది.స్వాతంత్ర్యా నంతరం కూడా సిపిఐ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ, కేవలం భారతదేశ విముక్తి పోరాటమే కాకుండా ప్రపంచంలో ఎక్కడ విముక్తి పోరాటాలు జరిగినా అండగా నిలుస్తోంది. కమ్యూనిస్టులంటే అంతర్జాతీయవాదులని పేరుంది. అందుకే ప్రపంచంలో ఏ దేశంలో అన్యాయంజరిగిన కమ్యూనిస్టులు స్పందిస్తారు. వామపక్ష పార్టీలతోనే భారతదేశ భవిష్యత్తు ముడిపడి ఉందని వామపక్ష పార్టీల అగ్రనేతలు ఖమ్మంలో జరిగిన జాతీయ సెమినార్‌లో అభిప్రాయపడ్డారు. వామపక్షాల బలోపేతం ద్వారానే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందని, అసమానతలులేని నవ సమాజ నిర్మాణానికి అవకాశం దక్కుతుందన్నారు. భారతదేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజం, అత్యంత ప్రమాకరంగా మారిన మతత్వ శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు బలమైన ఐక్య పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పాతుకుపోయి న కుల వ్యవస్థ నిర్మూలనకు, ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అత్యంత ప్రమాదకరంగా మారిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించిందుకు ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లు తుందని వారు చెప్పారు. వర్తమాన భారతదేశంలో వర్గం, కుల వివక్ష, మత విద్వేషాలు, అసమానతలు, ప్రజాస్వా మ్యం, రాజ్యాంగంపై దాడి అనే సవాళ్ళను ఎదుర్కొంటోం దని, కమ్యూనిస్టులను రక్షి ంచుకుంటూనే, ప్రమాదకరమైన బిజెపిని అడ్డుకోవడం లాంటి అనేక సవాళ్లు వామపక్షాల ముందు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఐక్య ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ ప్రస్తుత ప్రమాదకర పరిస్థితుల్లో వామపక్షాలు మరింత బలమైన శక్తిగా ఎదిగినప్పుడే భారతదేశ సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. వామపక్షాలు బలమైన శక్తిగా ఎదిగినప్పుడే పేదలు, కూలీలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలకు తదితర వార్గలకు ఉపయోయుక్తంగా ఉంటుందని సూచించారు. ●

త్వరలో ఎన్నికలు జరగనున్న కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని, తమిళనాడులో బిజెపిని అడుగు పెట్టనివ్వకూడదని, పశ్చిమబెంగాల్‌లో వామపక్షాలు మరింత బలంగా ఎదగాలన్నారు. సర్ పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు ప్రతికూలంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్రాల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తోందని, పార్లమెంట్ ప్రజాస్వామిక వాతవరణం లేదని, ఇలాంటి చర్యలతో భారతదేశంలో ప్రజా స్వామ్యం ఉన్నదా అనే పరిస్థితులకు తీసు కొచ్చారని మండిపడాడరు. కృత్రిమ మేథస్సు నేపథ్యంలో వర్గ స్వభావం మారిందని, దీనిని కూడా పరిగణలోకి తీసుకొని పోరాట స్వరూపాలను రూపొందించుకోవల్సిన అవ సరం ఉందని వామపక్ష నేతలు అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో కేవలం ఒక పేరును మాత్రమే మార్చడం కాదని, మొత్తం లక్ష్యాలను మార్చారని విమర్శించారు. అందులో గ్రామీణ భారతాన్ని, అక్కడ ఉపాధిని ప్రశ్నార్థకం చేశారని అన్నారు. మావోయిస్టు పార్టీకి ఇతర వామపక్ష పార్టీలకు సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపడాన్ని నాగరిక సమాజం అంగీకరించబోదని, దానిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వామపక్షాలు మతోన్మాదానికి వ్యతిరేకమే తప్ప మతానికి కాదని స్పష్టం చేశారు. సిపిఐ వందేళ్ల ప్రస్థానం ఈ దేశానికి ఒక దిక్సూచిగా, రైతులు, కూలీల దగ్గర నుంచి కార్మికుల వరకు అన్ని వర్గాల పక్షాన నిలిచిన చరిత్ర వామపక్షాదేనని అన్నారు. వామపక్షలాన్ని కలిసి ఒక ఎర్ర జెండాగా మారాలని, ఢిల్లీలోని ఎర్రకోట పైన ఎర్ర జెండా ఎగురాలని, ఎర్ర జెండాలన్నీ ఒకటిగా ఉంటే పాలకులకు, దేశంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఉంటామని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'కమల' వ్యూహం!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

ముహూర్తం దగ్గరకు వస్తూండడంతో తమిళనాట ఎన్నికల వేడి పెరుగుతోంది.ఐదురాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నప్పటికి, ప్రధానంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ పైనే అందరి దృష్టి పడుతోంది. ఈ రెండు చోట్ల ఏదోవిధంగా అధికారం చేజిక్కించుకొనడానికి బిజెపి పావులు కదుపుతూండడంతో ప్రత్యర్థి పార్టీలకు ఒంటిపై తేళ్లుపాకుతున్న ఫీలింగ్ కలుగుతోంది. తమిళనాడు వరకు చూస్తే, ఈ ఉపద్రవం నుంచి ఎలా బయట పడాలా అని అధికార డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ తల పట్టుకొంటున్నట్లుగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ గత శుక్రవారంచెన్నై సమీపంలోని మదురాంతకంలో పార్టీ ఎన్నికల ప్రచారం ఆరంభిస్తూ రాష్ట్రంలో డిఎంకె టైం అయిపోయిందనీ, ఆ పార్టీని వ్యతిరేకించే వారందరూ ఏకం కావాల్సి న సమయం వచ్చిందనీ పిలుపు ఇవ్వడం ఇతర పార్టీలన్నిటిని ఆలోచించుకొనేట్లుగా చేసిందనే చెప్పాలి. దానికి రెండు రోజుల ముందు గవర్నర్ అసెంబ్లీలో వ్యవహరించిన తీరు, తర్వాత స్టాలిన్ చేసిన విమర్శలు తీవ్ర వివాదాస్పదం కావడం, ఆ వెంటనే ప్రధాని మోడీ ప్రచారానికి రావడం అంతా వ్యూహాత్మకంగా జరుగుతున్నట్లే కనిపిస్తుంది. యేడాది క్రితం సొంత పార్టీ ప్రారంభించి ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తున్న ప్రముఖ సినీ నటుడు విజయ్‌కి కూడా ప్రధాని పిలుపు వినిపించే ఉంటుంది. డిఎంకెను తిరిగి అధికారంలోకి రాకుండా చేయడమే విజయ్ లక్ష్యం కూడా.అలాగే అన్నాడిఎంకె పార్టీది కూడా అదే లక్ష్యం. జయలలిత మరణానంతరం అన్నాడిఎంకె ప్రాభవం చాలా వరకు తగ్గినా ఇంకా 30 శాతం పైగా ఓట్ల మద్దతు ఉంది.ఆ పార్టీ మళ్లీ బిజెపితో కలిసి నడవాలనే నిర్ణయించుకొంది. మధ్యలో కొంత బ్రేక్ వచ్చినా, బిజెపి అన్నాడిఎంకె పొత్తు చాలా కాలంగానే సాగుతోంది. మదురాంతకం సభలో ప్రధానితోపాటు అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శిపళనిసామి కూడా పాల్గొనడాన్ని చూస్తే ఆ రెండు పార్టీలు ఉమ్మడిగా బరిలోకి దిగనున్నాయనే విషయం స్పష్టమవుతుంది. దక్షిణాదిన ప్రస్తుతం అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రం తమిళనాడు గనుక బిజెపి ఈ రాష్ట్రంపై దృష్టి కేంద్రీకరించడం సహజమే. పుదుచ్చేరితో కలిపితే మొత్తం 40 స్థానాలుంటాయి. కేంద్రంలో అధికారంలో కొనసాగాలంటే ఈ రాష్ట్రంలోని సీట్లు చాలా కీలకం. అయితే ఇప్పుడు జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలు గనుక ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకొనడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని బిజెపి భావిస్తోంది. తమిళనాట గత ఐదు దశాబ్దాలుగా రెండు పార్టీలు మాత్రమే అధికారంలో కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ మద్దతుతో అధికారంలోకి వచ్చిన డిఎంకె గత ఐదేళ్లలో కొంత ప్రజా వ్యతిరేకతను కూడా మూటగట్టుకొంది. మొత్తం 234 సీట్లున్న అసెంబ్లీలో 38 శాతం ఓట్లతో డిఎంకెకు 133 సీట్లు ఉన్నాయి. బిజెపికి 3శాతం ఓట్లతో 4 సీట్లు మాత్రమే ఉన్నాయి.డిఎంకెను ఎదుర్కొనడానికి ఇతర 'లైక్ మైండెడ్' పార్టీలకు ప్రధాని పిలుపు ఇవ్వడానికి కారణం అందుకే.


ప్రధాని మోడీ

18 సీట్లున్న కాంగ్రెస్ ఇటీవల అధికారంలో వాటాకోరడం, దానిని డిఎంకె తిరస్కరించడంతో ఇప్పుడు కాంగ్రెస్ కూడా విజయ్ పార్టీ వైపు చూడడం మొదలు పెట్టింది. ఇటీవల జననాయగన్ సినిమా వివాదంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మద్దతు అందుకే అనుకోవాలి. కాంగ్రెస్‌కు ఉన్నవి కూడా 4శాతం ఓట్లు మాత్రమే. విజయ్ పార్టీకి ఇంకా స్పష్టమైన అంచనా లేకపోయినా, దాదాపు 27శాతం ఓట్లు ఉండొచ్చనితెలుస్తోంది. దీనిని బట్టి విజయ్ పార్టీతో జతకడితే కాంగ్రెస్‌కు తగిన ప్రయోజనం ఉండదనే చెప్పాలి. అయితే విజయ్ పార్టీతో పొత్తుకు బిజెపి కూడాప్రయత్నిస్తోంది.33శాతం ఓట్లున్న అన్నాడిఎంకె ఇప్పటికే బిజెపితో చేతులు కలపడంతో ఆ మూడు పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తే విజయ దుందుభి మోగించవచ్చు. డిఎంకెకు వ్యతిరేకంగా విజయ్ పార్టీని ఏర్పాటు చేయడం వల్ల ఎన్డీయేలో చేరితే ఆయనకు ఉభయతారకంగా ఉంటుందనవచ్చు. అయితే అప్పుడు కాంగ్రెస్ డిఎంకెలోనే కొనసాగవలసి వస్తుంది. డిఎంకె వ్యతిరేక పార్టీలన్నిటిని ఓ 'రింగ్'లోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపికి ఆప్రయత్నం తేలికే అనిపిస్తోంది. తాజాగా ఎఎంఎంకె (అమ్మా మక్కళ్ మున్నేట్రకజగం) అధినేత టిటివి దినకరన్ ఎన్డీయేలో చేరడమే అందుకు ఉదాహరణ. పళనిసామితో విభేదాల వల్ల అన్నాడిఎంకెకు, ఎన్డీయేకు ఆయన దూరమయ్యారు. అయితే బిజెపి కొత్తఅధ్యక్షుడునితిన్ నబీన్ గతవారం బాధ్యతలు స్వీకరించగానే తమిళ రాజకీయాలపై దృష్టి పెట్టడం, తర్వాత రెండు రోజుల్లోనే దినకరన్ తిరిగి కూటమిలోకి రావడం జరిగిపోయాయి. దీనిని బట్టి చూస్తే విజయ్ పార్టీ కూడా ఎన్డీయేలోకి రావచ్చనే అభిప్రాయం పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. టివికె పార్టీపై సుప్రీం కోర్టులో ఉన్నకేసులు, ఇడికేసుల కారణంగా విజయ్ కూడా ఎన్డీయే వైపు మొగ్గు చూపవచ్చనే పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తమిళ విశ్లేషకులు చెబుతున్న ప్రకారం, మరో రెండు మూడునెలల్లో జరిగేఎన్నికల్లో బిజెపి, అన్నాడిఎంకె, టివికె పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తాయనే తెలుస్తోంది. గతవారం అన్నాడిఎంకె విడుదల చేసిన మేని ఫెస్టోలో అనేక ఆకర్షణీయ పథకాలతోపాటుపురు షులకు కూడా ఆర్టీసీబస్సులలో ఉచితప్రయాణ సౌకర్యంప్రకటించడం భారీగానే ఓట్లు ఆకర్షించగలదని భావిస్తున్నారు. ఇంకా బిజెపి, టివికె తమ మేనిఫెస్టోలు ప్రకటించవలసి ఉంది. వాటిలోను అటువంటి ఆకర్షణీయ పథకాలు అనేకం ఉంటాయనడంలో సందేహంలేదు. ఈ పరిస్థితిలో డిఎంకె ప్రభావం తగ్గగలదనీ,ఎన్డీయే 'డబు లింజన్' ప్రభుత్వం ఏర్పడగలదనీ విశ్లేషకులు అంటున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు ప్రభావం విజయ్ పార్టీపై ఎక్కువ కనిపించగలదనే వినిపిస్తోంది. డిఎంకె వ్యతిరేక పార్టీలను ఏకం చేసే బలమైన వ్యూహమే బిజెపి రూపొందించినట్టు చెబుతున్నారు. ఫలితం ఎలా ఉంటుందో చూడాలి. ●

# మళ్లిన ట్రంప్ ఫోకస్!

దేశం
మారిషస్

**గన్ని మోహన్**

వెనిజులా అధ్యక్ష దంపతులను సైనిక చర్యతో అరెస్టు చేసి అమెరికాకు రప్పించిన అగ్రరాజ్యం అధ్యక్షుడు గ్రీన్‌ల్యాండ్‌ను కూడా కైవసం చేసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వివాదాస్పద నిర్ణయాలతో ప్రపంచానికిసైతం ఆందోళన కలిగిస్తున్న మాట జగమెరిగిన సత్యం. వలసల కట్టడి నుంచి సైనిక చర్యలు, ఇరాన్‌తో యుద్ధానికి కవ్వింపు వంటి చర్యలు ఇప్పుడు మధ్యప్రాచ్యాన్ని గందరగోళానికి ఎరవేసారు. డెన్మార్క్, యూరోప్‌ల నుంచి తీవ్ర స్థాయిలో ప్రతిఘటన ఎదురైనా ట్రంప్‌మాత్రం గ్రీన్‌ల్యాండ్ తమ రక్షణస్థావరాలకు అత్యంత కీలకమని తమకే చెందాలని,దురాక్రమణ నుంచి గ్రీన్‌ల్యాండ్‌ను రక్షిస్తానంటూ కొత్తపల్లవిని అందుకున్నారు. ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు దావోస్‌లో సైతం ఇదే వ్యక్తంచేసారు. గాజాకోసం పీస్ ఆఫ్ బోర్డును ఏర్పాటుచేసిన ట్రంప్ దృష్టి మరో ద్వీపసమూహంపై పడింది. అదే డిగో గార్షియా ద్వీపం ఇప్పటికే అక్కడ స్థావరాలున్నప్పటికీ ఆ ద్వీపం బ్రిటన్ నియంత్రణలో ఉంది. 99 ఏళ్ల పాటు లీజు ఒప్పందంపై నడుస్తోంది. హిందూ మహాసముద్రంలోని మొత్తం 60 చిన్నచిన్న ద్వీపాలన్నింటినీ కలిపి చాగోస్ ద్వీపసమూహంగా పేర్కొంటుంటారు. మాల్దీవులకు దక్షిణాన, భారత్ తీరానికి కొంతమేర సమీపంలోనే ఉన్నట్లు ఈ దీవులు కనిపిస్తాయి. వీటిలో అన్నింటి కంటేకీలకంగా డిగోగార్షియా కనిపిస్తోంది. 1814 వరకూ ఈ ద్వీపాలు బ్రిటిష్ నియంత్రణలోనే కొనసాగాయి. ఆద్వీపంలో అమెరికా మిలిటరీ బేస్ కొనసాగుతోంది. వియత్నాం, ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లలో మిలిటరీ కార్యకలాపాలకు ఈ బేస్‌నే వినియోగించారు. 2008లో అమెరికా ఈ స్థావరాన్ని రహస్య చర్యలకు వినియోగించినట్లు వెల్లడించింది.2500మంది కేవలం అమెరికా సిబ్బంది మాత్రమే ఈదీవిలో ఉంటారు.మధ్యప్రాచ్యం, దక్షిణాసియా, తూర్పు ఆఫ్రికాల్లో కార్యకలాపాలకు డిగో గార్షియా అత్యంత అనువైన కేంద్రంగా ఉంది. యెమెన్ వివాదంలో అణుసామర్థ్యం కలిగిన బి-2 బాంబర్లను ఈ స్థావరం నుంచే హౌతీ రెబెల్స్‌పై ప్రయోగించింది. చాగోస్ ద్వీప సమూహాంలో కీలకంగా ఉన్న మొత్తం దీవులను మారిషస్ నుంచి విభజించింది. 1965తర్వాత బ్రిటన్ రెండువేల మందిని ఆ ద్వీపంనుంచి ఖాళీ చేయించడంతో అక్కడ డిగోగార్షియా కేంద్రంగా మిలిటరీ బేస్ అమెరికా ఏర్పాటుచేసింది. ద్వీప సమూహాంలోని ప్రజలను నిర్బంధంగా ఖాళీ చేయించడంపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి. దీనితో తిరిగి ఈదీవులను 2022లో మారిషస్‌కు అప్పగించింది. 2025లో ఒక ఒప్పందం జరిగింది. బ్రిటన్ లీజుమొత్తం కింద 99 ఏళ్లకు మారిషస్‌కు నిధులు చెల్లిస్తుంది.బ్రిటన్ ప్రతిపక్షం వ్యతిరేకించినా అధికార పార్టీ మాత్రం ఈఒప్పందం చేసుకుంది. చైనా,రష్యాల నుంచిఎదురయ్యే రిస్కును తొలగించుకోవాలంటే చాగోస్


డిగో గార్షియా

మన అధీనంలోనే ఉండాలన్నది బ్రిటన్ లక్ష్యం. ఇందుకోసం ఏడాదికి 100 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు సైతం ముందుకు వచ్చింది.బ్రిటన్‌తో అవగాహనకు వచ్చిన అమెరికా చాగోస్‌లో ఒక్కటిగా ఉన్న డిగోగార్షియాలో బేస్ ఏర్పాటు చేసింది. అక్కడి నుంచే ఉగ్ర అనుమానితులను రవాణాచేసేందుకు రహస్య విమానాలను కూడా నడిపించింది. తర్వాత అణుసామర్థ్యం ఉన్న బి2 స్పిరిట్ బాండర్లను కూడా ఈ ద్వీపంలోకి చేర్చింది. రిచర్డ్ నిక్సన్ హయాంలోనే ఇక్కడ పూర్తి స్థాయి స్థావరం ఏర్పాటుచేసే లక్ష్యం ఉంది. అయితే భారత్‌సైతం మారిషస్‌కు ఆర్థిక ప్యాకేజి ఆరువేల కోట్లవరకూ ప్రకటించింది. చాగోస్ ద్వీపం ఇతరులకు కట్టబెట్టాలన్నా భారత్ అభిప్రాయం తప్పనిసరి అవుతుంది. చాగోస్ ద్వీప సమూహాం పర్యవేక్షణ, అభివృద్ధి కూడా ఈ సాయంలో భాగమే. యుకె, మారిషస్ మధ్య జరిగిన 99ఏళ్ల లీజు ఒప్పందం వల్ల అమెరికాకు డీగోగార్షియా బేస్‌లో కొనసాగే వీలు కలిగింది. కానీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ద్వీపాన్ని మొత్తం కావాలని స్వాధీనానికి ప్రయత్నిస్తే మారిషస్ యాజమాన్య హక్కులుమొత్తంకోల్పోతుంది. అన్ని ఒప్పందాలు భారత్‌తో చేసుకున్న 680 మిలియన్ డాలర్ల ఆర్థికప్యాకేజి మొత్తం నష్టపోతుంది. అందువల్లనే డిగోగార్షియాను మొత్తం అమెరికా పరంచేస్తే భారత్‌కుసైతం కొంతమేర ముప్పు పొంచి ఉంటుందన్నది నిర్వివాదాంశం. ప్రపంచం మొత్తాన్ని తన గుప్పెట్లో పెట్టుకుని శాసించాలన్న ధోరణితో ఉన్న ట్రంప్ అటు గ్రీన్‌ల్యాండ్‌తోపాటు ఇటు డిగోగార్షియాను కూడా ఎట్టిపరిస్థితుల్లోను వదులుకోరు. రెండింటిలోనూ ఇప్పటికే అమెరికా స్థావరాలున్నాయి. ప్రపంచ దేశాలపై తన ఆధిపత్య ధోరణులు కొనసాగించుకునేందుకు ఇతర దేశాల్లోని మిలిటరీ, ఎయిర్ బేస్‌ల తరహాలోనే మారిషస్ నియంత్రణలోఉన్న డిగోగార్షియా, డెన్మార్క్ పరిధిలో స్వతంత్ర దేశంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్ ద్వీపాలను ఎట్టిపరిస్థితుల్లోను వదులుకోరు.నయాన్నో, భయాన్నో చేజిక్కించుకోవడం ట్రంప్‌నకు వెన్నతో పెట్టినవిద్యఅన్నది వెనిజులా ఉదంతమే చాటిచెప్పింది. కేవలం 17 చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ దీవిపై అమెరికా తన పరంచేసుకునేందుకు మంకుపట్టుతోనే ఉంది. అయితే చైనా రష్యాల దూకుడును కట్టడిచేసేందుకు బ్రిటన్ కూడా అమెరికాతో తప్పక చేతులు కలుపుతుంది.ఆ కోణం నుంచి చూస్తే బ్రిటన్ సమన్వయంతో అమెరికా ఈ ద్వీపకల్పంపై శాశ్వత మిలిటరీబేస్ ఏర్పాటు చేసుకోగలదు. అయితే మొత్తం చాగోస్ ద్వీపాలు తమ అధీనంలోనే ఉంచుకున్న మారిషస్‌పై గ్రీన్‌లాండ్ తరహాలోనేకాసులు ఎరవేస్తారా లేక నిర్బంధపుస్వాధీన ప్రక్రియను అమలుచేస్తారా అన్నదేతేలాల్సి ఉంది. తాను కావాలని కోరిన ఏ అంశాన్నిఅయినా సరే ట్రంప్ పట్టువీడని విక్రమార్కుడి తరహాలోసాధించుకునేతత్వం ఆయన సొంతం.అందుకే ఈ గ్రీన్‌ల్యాండ్,డిగోగార్షియాల స్వాధీనంపైనే ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ఆందోళనకు జవాబుదారీగా ఎవరుంటారన్నదే మిలియన్‌డాలర్ల ప్రశ్న. ●

# బుల్లెట్ కంటే బలమైంది బ్యాలట్

**నేదునూరి కనకయ్య**

భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఎన్నికల కమిషన్ 2026 జనవరి 25న దేశంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తుంది. దీని ఉద్దేశం ఓటర్లు తమ హక్కులు బాధ్యతలు 'ఓటు హక్కు' 'ఓటు విలువ' ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యంకలిగిస్తారు. ఓటర్లతో సదస్సులు కళాశాల విద్యార్థులు యువజన సంఘాలచేత ర్యాలీలు, పోటీలు సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.దేశంలో ఇప్పటివరకు 17 లోక్ సభ ఎన్నికలు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి కార్యాలయానికి ఒక్కొక్క దానికి 16ఎన్నికలు 399 శాసన సభ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిర్వహించింది. బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ(సర్) అనే నినాదంతో అన్ని రాష్ట్రాలలో ఓటర్ల పక్షాళన మొదలుపెట్టి ఎన్నికల కమిషన్ తన పని చేసుకుంటూ వెళుతుంది.యువకులు స్వచ్ఛందంగా, బాధ్యతాయుతంగా ఓటు వేయాలి అనే నినాదంతో ఈ ఏడాది 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. భారత్ రాజ్యాంగం 326 ప్రకారం 18 సం॥రాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించబడింది. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటుహక్కు కలిపించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది.అభివృద్ధి చెందిన దేశాల కంటెముందే మన దేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అన్న బరాక్ ఒబామా వ్యాఖ్య ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజాస్వామిక వాదుల ఆమోదం పొందింది. ఓటు హక్కు అందరికీ వజ్రాయుధం అయింది. సామాన్యుని గొంతుకైంది. ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసేహక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వభౌమాధికారం వుంటుంది. ఓటు హక్కు ద్వారా 5ఏళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారు. అమెరికా మాజీ అధ్యక్షులు 'అబ్రహం లింకన్' అభిప్రాయం ప్రకారం 'ప్రజల చేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం' ప్రజాస్వామ్యం అని నిర్వచించారు ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతి పత్తితో పనిచేస్తూ ఓటరు నమోదు, ఓటరు జాబితా తయారు, దేశంలో చట్ట సభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లుమాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2024నాటికి 66.10 శాతం మంది ఓటు వేశారు.కేవలం 22 శాతం మాత్రమే ఓటింగ్ పెరిగింది 72 ఏళ్లలో కేవలం 22 శాతం ఓటింగ్ పెరగడం గమనార్హం. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభి వృధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత దేశ భవిత. దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొ నాలి. యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఓటు వేయడంపై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్ని కల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువ వుంటుంది.పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి




**ప్రస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజ కీయపార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి.డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటుసంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు గెలుపే ఏజెండాగా పోటీపడుతున్నాయి ధనబలం పెరిగిపోయింది. దేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాజకీయ పార్టీలు ఓట్లను అంగడి సరుకుగా మార్చివేశాయి. రాజకీయ పార్టీలు హామీల హ్రస్వపాట పాడుతూ ఓటర్లను వంచిస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థస్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి.**

చూపడం లేదు.ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు విని యోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజా స్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నా రు. దేశంలో రాజకీయ పార్టీలు గెలుపే ఏజెండాగా పోటీ పడుతున్నాయి ధనబలం పెరిగిపోయింది. దేశంలో మధ్య తరగతి ప్రజల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాజకీయ పార్టీలు ఓట్లను అంగడి సరుకుగా మార్చివేశాయి. రాజకీయ పార్టీలు హామీల హ్రస్వపాట పాడుతూ ఓటర్లను వంచి స్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితు లు ప్రజాస్వామ్య వ్యవస్థస్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆ నాయకుల తల రాత మార్చేది ఓటు కాళోజీ అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటి వాడో చూడాలి' ప్రజలకు ఇప్పటి వరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత, నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చెయ్యాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూయిస్తున్న శ్రద్ధకంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం, ఎన్నికల విధానం ఎన్నికల అక్షరాస్యత, ఇవిఎంల ఉపయోగం మీద ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రత్యేక సమగ్ర జాబితాల సవరణలో అందరూ భాగస్వాములు కావాలి. రాజకీయపార్టీలు యువత ఆధ్వర్యంలో ఓటు నమోదు, ఓటరు గుర్తింపు, ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు అనుసంధానం, దొంగ ఓటర్ల గుర్తింపు,ఎన్నికల అక్షరాస్యత వ్యాప్తికి శిక్షణ తరగతులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చెయ్యాలి. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌరసమాజం యువత, మహిళా సంఘాలు, స్వచ్ఛంధ ఖిసామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్య పరచాలి . ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్ధులైన అభ్యర్థులకు ఓటు వేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బల్లోపేతం అవు తుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడి న వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడితవర్గా లు రాజకీయంగా అభివృద్ధి చెందటానికి ఓటు హక్కుముఖ్య మైన మార్గం అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్న ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి. ఓటువేద్దాం ప్రజాస్వామ్య పరిపుష్టికి పాటు పడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి. ●

# టాప్ మిలటరీ బాస్‌లపై విచారణ



## పలు అవినీతి కేసులలో చిక్కిన అధికారులపై కఠిన చర్యలకు జిన్‌పింగ్ ఆదేశం

**బీజింగ్,జనవరి 24:** చైనా సైన్యంలో వరసగా టాప్ మిలిటరీ అధికారులపై విచారణ ఇపుడు ఆసక్తిగా మారింది. చైనా సైన్యంలో అత్యున్నత స్థాయి సైనికాధికారుల్లో ఒకరైన జాంగ్ యౌషియాపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో విచారణకు జిన్‌పింగ్ ఆదేశించారు. గతంలో కూడా ఇలాగే చాలా మంది సైనికాధికారుల్ని విచా రించిన సందర్భంలో కూడా చైనా అవినీతి ఆరోపణల్నే ప్రస్తావించింది. విస్తృత అవినీతి నిర్మూలన చర్యల్లో భాగంగానే జిన్‌పింగ్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని అంతా భావిస్తున్నారు. చైనా రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనప్రకారం, సెంట్రల్ మిలిటరీ కమిషన్(సిఎంసి) సీనియర్ వైస్‌చైర్మన్ జాంగ్ యౌషియా, మరోఇతర ఉన్నాధికారి లియూ జెన్ లీపై తీవ్రక్రమశిక్షణ ఉల్లంఘనల్లకు పాల్పడిన్నట్లు అనుమానంగా ఉందని తెలిపింది. చైనాలో ఈ పదజాలాన్ని సాధారణంగా అవినీతి కేసులకు ఉపయోగిస్తారు. 75 ఏళ్ల జాంగ్ యౌషియా చైనాసైన్యంలో అత్యున్నత ర్యాంక్ కలిగిన అధికారి. సెంట్రల్ మిటరీ కమిషన్ సీనియర్ వైస్ చైర్మన్,చైనా కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన శక్తివంతమైన పోలిట్ బ్యూరో సభ్యుడు. సిఎంసిలో ఆయనకంటే పైస్థాయిలో ఉన్నది కేవలం అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఒక్కరే. జిన్ పింగ్ 2012 నుంచి సిఎంసిఅధ్యక్షుడిగా కొనసా గుతున్నారు. మరో అధికారి 61 ఏళ్ లియూ జెన్ లీ, దిలీది జాయింట్ స్టాఫ్ డిపార్ట్మెంట్ చీఫ్‌గా ఉన్నారు. ఇది సైనిక యుద్ధ ప్రణాళికలు, ఆపరేషన్లను పర్యవేక్షిస్తుంది. జిన్‌పింగ్ అధ్యక్షతన జరిగిన ఇటీవలి సమావేశంలో వీరిద్దరు కనిపించకపోవడంతో వీరిపై విచారణ జరుగుతోందననే ప్రచారం ఊపందుకుంది. ఈ సమావేశానికి సెకండ్ లెవన్ వైస్‌చైర్మన్ జాంగ్ షెంగ్‌మిన్ హాజరయ్యారు. అవినీతిని కమ్యూనిస్ట్ పార్టీకి పెద్ద ముప్పుగా భావిస్తున్నారు. అయితే, కొందరు మాత్రం తన రాజకీయ ప్రత్యర్థుల్ని అడ్డు తొలగించుకునేందుకే జిన్‌పింగ్ ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. గత అక్టోబర్ నెలలో 9 మంది సైనికాధికారులపై అవినీతి విచారణ ప్రారంభమైంది. ఇద్దరు అగ్రస్థాయి జనరల్స్‌ను సైన్యం నుంచి బహిష్కరించారు. 2024లో అప్పటి రక్షణ మంత్రి లీ షాంగ్‌ఫూను పార్టీ తొలగించింది. ఈయనకు ముందు ఉన్న రక్షణమంత్రి వే ఫెంగ్‌వాను కూడా ఇలాగేఅవినీతి ఆరోపణల్లో తొలగించారు. ఈ పరిణామాలు చూస్తే చైనా మిలటరీలో అవినీతి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చైనా సైన్యం,రాజకీయ వ్యవస్థల్లో జిన్‌పింగ్ తన నియంత్రణను మరింత బలోపేతం చేసుకుంటున్నాడని విశ్లేషకులు భావిస్తున్నారు.

# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో తమ దేశానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ వ్యతిరేకించడంపై ఇరాన్ హర్షం వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భారత్‌లోని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శనివారం ప్రకటించారు. ఇది అన్యాయమైన, రాజకీయ ప్రేరేపిత తీర్మానమని, దీనిని వ్యతిరేకించడం ద్వారా భారత్ న్యాయం, బహుపాక్షికత, జాతీయ సార్వభౌమత్వానికి కట్టుబడి ఉందని చాటిందని ఆయన ప్రశంసించారు. భద్రతా మండలి 39వ ప్రత్యేక సమావేశంలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతేడాది డిసెంబర్ 28 నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ఇరాన్ ప్రభుత్వం హింసాత్మకంగా అణచివేయడాన్ని ఈ తీర్మానం తీవ్రంగా ఖండించింది. ఈ అణచివేతలో వేలాది మంది పౌరులు, చిన్నారులు మరణించారని, అనేకమంది గాయపడ్డారని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానానికి అనుకూలంగా 25 దేశాలు, వ్యతిరేకంగా 7 దేశాలు ఓటు వేయగా, 14 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ తీర్మానం ద్వారా ఇరాన్‌పై స్వతంత్ర అంతర్జాతీయ నిజనిర్ధారణ కమిటీ పదవీ కాలాన్ని రెండేళ్లు, మానవ హక్కుల పరిస్థితులపై ప్రత్యేక ప్రతినిధి పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించారు. నిరసనల అణచివేతపై తక్షణమే దర్యాప్తు జరపాలని, చట్టవిరుద్ధ హత్యలు, చిత్రహింసలు, అక్రమ అరెస్టులను ఆపాలని ఇరాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు, ఇరాన్‌లోని పరిస్థితుల దృష్ట్యా అక్కడికి వెళ్లవద్దని భారత ప్రభుత్వం తన పౌరులకు మరోసారి గట్టిగా సూచించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇరాన్‌కు ప్రయాణాలు మానుకోవాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.



అమ్మాదాబాద్ విమాన ప్రమాదం

## ఎయిరిండియాకు రూ.1,100 కోట్లు పైగా పరిహారం

**న్యూఢిల్లీ, జనవరి 24:** అమ్మాదాబాద్‌లో గతేడాది చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనలో విమానయాన సంస్థ ఎయిరిండియాకు పలు బీమా కంపెనీలు, రీ ఇన్సూరర్ల నుంచి పరిహారం అందింది. ఎయిర్‌లైన్‌కు రూ.1,100 కోట్లకు పైగా చెల్లించినట్లు ఇన్సూరెన్స్ వర్గాలు వెల్లడించాయి. గతేడాది జూన్ 12న అమ్మాదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. అది ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. ఈ ఘటనలో విమానం తునాతునకలైంది. అది పూర్తిగా ధ్వంసం కావడంతో బీమా కంపెనీలు, రీఇన్సూరర్లు 125 మిలియన్ డాలర్ల బీమా మొత్తాన్ని చెల్లించాయి.

# అమెరికాలో మంచు తుపాను 8వేల విమానాలు రద్దు



**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాను భారీ మంచు తుపాను తాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటికి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటికి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ అవేర్ వెల్లడించింది. మున్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్ద సంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయంకలగొచ్చని అంచాన వేసింది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20కోట్ల మందికిపైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**అప్రమత్తం.. ఎమర్జెన్సీ:** వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని మిస్సోరి, ఇల్లినోయిలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఆ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు!

## అమెరికా మంత్రి వెల్లడి

**వాషింగ్టన్, జనవరి 24:** భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం.

ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను' అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు. కొన్ని రోజుల క్రితం అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడా నికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోడీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణమని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇద్దరు మంత్రులు భిన్నమైన వాఖ్యలు చేయడం గమనార్హం.

# మిత్రులుగా మారిన బద్ధశత్రువులు: మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులు




**ముంబై, జనవరి 23 :** మహారాష్ట్రలోని మున్సిపల్ ఎన్నికల్లో ఒక ఆశ్చర్యకరమైన పరిణామం చోటుచేసుకుంది. రాజకీయంగా బద్ధ శత్రువులైన బీజేపీ, కాంగ్రెస్, ఏఐఎంఐఎం కూటమిగా ఏర్పడ్డాయి. అమరావతి జిల్లా అచల్‌పూర్ మున్సిపల్ కౌన్సిల్‌లో వివిధ కమిటీల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఈ మూడు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి. అకోట్ మున్సిపాల్టీలో ఇదే తరహాలో బీజేపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎంతో, అంబర్‌నాథ్ మున్సిపాల్టీలో కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకున్న ఒక రోజు తర్వాత అచల్‌పూర్‌లో సైతం ఇదే తరహా పరిణామాలు చోటుచేసుకున్నాయి. అచల్‌పూర్‌లో మొత్తం 41 సీట్లలో కాంగ్రెస్ 15, బీజేపీ 9, ఏఐఎంఐఎం 3, స్వతంత్రులు 10, ప్రహార్ జనశక్తి 2, ఎన్సీపీ 2 స్థానాలు గెల్చుకున్నాయి. తాజాగా మూడు పార్టీల మధ్య కుదిరిన పొత్తు మేరకు ఏఐఎంఐఎం కౌన్సిలర్ ఒకరు విద్య, క్రీడా కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే నీటి సరఫరా కమిటీకి కాంగ్రెస్ కౌన్సిలర్, మహిళ, శిశు సంక్షేమ కమిటీకి బీజేపీ కౌన్సిలర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్ధాంతపరంగా తీవ్రంగా విభేదించే ఏఐఎంఐఎంతో ఈ ఎన్నికల్లో పొత్తు ఎలా పెట్టుకున్నారని అచల్‌పూర్ బీజేపీ ఎమ్మెల్యే ప్రవీణ్ తయడేను మీడియా ప్రశ్నించగా 'నేను హిందూత్వ భావాలున్న ఎమ్మెల్యేను. మా పార్టీ కూడా అదే భావాలను అనుసరిస్తుంది. కాబట్టి నేను ఎప్పుడూ దానికి వ్యతిరేకంగా పని చేయను. అయితే ఈ విషయంలో మా పార్టీ సీనియర్లు ఏ నిర్ణయం తీసుకుంటారో దానిని మేం అంగీకరిస్తాం. దానిని పాటిస్తాం అని ఆయన అన్నారు. గత నెల్లో స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాత అకోల జిల్లాలోని అకోట్ మున్సిపల్ కౌన్సిల్‌లో బీజేపీ, ఏఐఎంఐఎంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. కాని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మందలించడంతో తర్వాత అది రద్దయ్యింది. అంబర్‌నాథ్ మున్సిపాల్టీలో కూడా శివసేనను దూరం పెట్టడానికి బీజేపీ, కాంగ్రెస్ చేతులు కలిపాయి.

# సంపాదనలేని భర్త నుంచి భార్యకు భరణం అర్హతలేదు

## అలహాబాద్ హైకోర్టు స్పష్టీకరణ

**అలహాబాద్,జనవరి 24:** భర్త సంపాదించే సామర్థ్యాన్ని కోల్పోవడానికి భార్య లేదా ఆమె కుటుంబ సభ్యుల చర్యలే కారణమైనప్పుడు, ఆమె భరణం పొందేందుకు అర్హురాలు కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టంచేసింది. భర్తకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పుడు కోర్టులు కళ్లు మూసుకోలేవని స్పష్టం చేసింది. భార్య దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ లక్ష్మీకాంత్ శుక్లా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ వేద్ ప్రకాశ్ సింగ్ అనే హోమియోపతి వైద్యుడికి వినీత అనే మహిళతో వివాహమైంది. 2019 ఏప్రిల్ 13న వేద్ ప్రకాశ్ తన క్లినిక్‌లో ఉండగా, వినీత సోదరుడు, తండ్రి మరో నలుగురితో కలిసి వచ్చి దాడి చేశారు. ఈ క్రమంలో వినీత సోదరుడు జరిపిన కాల్పుల్లో ఓ బుల్లెట్ (పెల్లెట్) వేద్ ప్రకాశ్ వెన్నెముకలో ఇరుక్కుపోయింది. శస్త్రచికిత్స చేస్తే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెప్పడంతో దానిని తొలగించలేదు. ఈగాయం కారణంగా ఆయన ఎక్కువసేపు కూర్చోలేని పరిస్థితికి చేరుకుని, తన క్లినిక్ మూసివేసి నిరుద్యోగిగా మారారు. ఈ నేపథ్యంలో భరణం కోరుతూ వినీత కుషీ నగర్‌లోని ఫ్యామిలీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె పిటిషన్‌ను విచారించిన ఫ్యామిలీ కోర్టు భర్త దుస్థితికి ఆమెకుటుంబమే కారణమని తేల్చి, పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ వినీత అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు కింది కోర్టు తీర్పును సమర్థించింది.

# ముంబ్రాను ఆకుపచ్చగా మార్చేయాలి

## వివాదాస్పదమైన మజ్లిస్ కార్పొరేటర్ వ్యాఖ్యలు

## పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక క్షమాపణలు



**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో గణనీయంగా స్థానాలు గెలిచిన ఎంఐఎం ఒక మహిళా కార్పొరేటర్ వ్యాఖ్యలతో వివాదంలో ఇరుక్కుంది. కొన్ని రోజుల క్రితం ఎంఐఎం కార్పొరేటర్ సహర్ యూనస్ షేక్ వివాదాస్పదలు చేశారు. ముంబ్రాను ఆకుపచ్చగా మార్చాలి అనే వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారు. ఈ వ్యాఖ్యలపై విమర్శలు రావడంతో ముంబ్రా పోలీస్ స్టేషన్‌లో ఆమె లిఖితపూ ర్వకంగా క్షమాపణ పత్రాన్ని సమర్పించారు. తాను త్రివర్ణ పతాకానికి విధేయత చూపుతానని చెప్పింది. చెడు చేసిన వ్యక్తిని ఎప్పుడూ మరచి పోకూడదు గతంలో కనీసం మాట్లాడాలన్నా మాట్లాడలేని పరిస్థితి అని ఆమె చేసిన వ్యాఖ్య లపై రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపిం చినట్లు సీనియర్ ఇన్స్పెక్టర్ అనిల్ షిండే చెప్పా రు. ఆమె తన ప్రకటనలకు క్షమాపణ చెప్పిందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు ఆమె క్షమాపణల్ని అంగీకరించి నప్పటికీ, మళ్లీ ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ముంబ్రా పోలీసులకు చేసిన భావోద్వేగ ప్రకటనలో నేను మన త్రివర్ణ పతాకం కోసమే జీవిస్తాను, మరణిస్తాను అని దేశ జాతీయ గుర్తింపును తాను ఎప్పటికీ అగౌరవపరచనని చెప్పింది. ఈమె క్షమాపణలతో బీజేపీ నేత కిరిట్ సోమయ్య సంతృప్తి చెందలేదు. ఆమె వయసు 22 ఏళ్లే అని, ఈ సంఘటనను నిశి తమైన రాజకీయ వ్యూహంలో భాగమని అభివర్ణించారు. ఇటీవల బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలిచింది.

# కూతురు సహా బాలీవుడ్ దర్శకుడు విక్రమ్‌భట్‌పై మరోకేసు



**ముంబయి,జనవరి 24:** ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు విక్రమ్ భట్‌పై మరో భారీ మోసం కేసు నమోదైంది. సినిమాల్లో పెట్టుబడుల పేరుతో తనను రూ.13.5 కోట్లు మోసం చేశారంటూ ఓ వ్యాపారి చేసిన ఫిర్యాదు మేరకు ముంబైలోని వెర్సోవా పోలీస్ స్టేషన్‌లో విక్రమ్ భట్‌తో పాటు ఆయన కుమార్తె కృష్ణ భట్‌పైనా కేసు నమోదు చేశారు. ఈ కేసును ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యు) విచారిస్తోంది. సినిమాల్లో, ఇతర రంగాల్లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి విక్రమ్ భట్, ఆయన కుమార్తె తన నుంచి రూ.13.5 కోట్లు తీసుకుని మోసం చేశారని ఆ వ్యాపారి ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఇప్పటికే మరో చీటింగ్ కేసులో జైల్లో విక్రమ్ భట్ ఉన్నారు. రూ.30 కోట్ల మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలతో గతేడాది డిసెంబర్ 7న ఉదయ్‌పూర్ పోలీసులు విక్రమ్ భట్‌ను, ఆయన భార్య శ్వేతాంబరిని ముంబైలో అరెస్ట్ చేశారు. ఇందిరా ఐవీఎఫ్ యజమాని డాక్టర్ అజయ్ ముర్దియా తన భార్యపై బయోపిక్ తీస్తామని నమ్మించి నిధులు సేకరించి మోసం చేశారని ఫిర్యాదు చేశారు. రూ.7 కోట్ల పెట్టుబడితో నాలుగు సినిమాలు తీసి రూ.100 నుంచి 200 కోట్ల లాభాలు చూపిస్తామని విక్రమ్ భట్ హామీ ఇచ్చినట్లు డాక్టర్ ముర్దియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో విక్రమ్ భట్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే, ఆయనపై తాజాగా మరో కేసు నమోదు కావడం గమనార్హం.

# ఆకాశంలో ఆత్మాహుతి దాడి.. ప్రయాణికులంతా సురక్షితం





**మొగదిషు, జనవరి 24:** విమానాన్ని పేల్చేయాలని భద్రతా సిబ్బందికి చిక్కకుండా విమానం ఎక్కేశాడో సూసైడ్ బాంబర్. ఎక్కడ కూర్చుంటే అందరూ టార్గెట్ అవుతారో చూసుకొని మరీ కూర్చున్నాడు. విమానం గాల్లోకి లేవగానే వెంట తెచ్చుకున్న బాంబులతో తనను తాను పేల్చుకున్నాడు. అక్కడే సీన్ మొత్తం రివర్స్ అయి.. అద్భుతం చోటుచేసుకుంది. పదేళ్ల క్రితం సోమాలియాలో జరిగిన సంచలన ఘటన తాజాగా వైరల్ అవుతోంది. ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం 016 ఫిబ్రవరి 2న సోమాలియా జాతీయుడైన అబ్దులాహి అబ్దిసలామ్ బోర్లే దాల్లో ఎయిర్‌లైన్స్ విమానం (ఎయిర్‌బస్ ఎ321) ఎక్కాడు. విమానం సోమాలియా రాజధాని మొగదిషు నుంచి జిబౌటీకి బయల్దేరింది. విమానంలో ఎక్కడ కూర్చుంటే ఎక్కువ నష్టం వాటిల్లుతుందో అని గమనించిన బాంబర్ పేలుడు పదార్థాలున్న ల్యాప్‌టాప్‌తో మధ్యభాగంలోని సీటులో కూర్చున్నాడు. విమానంలో 70 మందికిపైగా ప్రయాణికులు, ఏడుగురు సిబ్బంది ఉన్నారు. సమయం కోసం ఎదురుచూస్తున్న అతడు టేకాఫ్ అయిన 15 నిమిషాలకు 11,000 అడుగుల ఎత్తులో బటన్ నొక్కేశాడు. అప్పుడు అద్భుతమే జరిగింది. పేలుడు ధాటికి అతడి సీటు పక్కన ఒక మీటర్ సైజులో రంధ్రం పడింది. బాంబర్ చనిపోయాడు. విమాన రంధ్రం నుంచి భూమిమీద పడిపోయాడు.

ప్రయాణికులకు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. అందరూ ప్రాణాలు అరచేత పట్టుకొని ఉండిపోయారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశం ఇంధన ట్యాంకులకు అతి సమీపంలో ఉంది. అప్పుడే విమాన సిబ్బంది చాకచక్యంగా స్పందించారు. ఫ్లైట్ అటెండెన్స్ ముందు జాగ్రత్తగా ప్రయాణికులను విమానం వెనకవైపుగా తీసుకెళ్లారు. తాము పీడన సమస్యను ఎదుర్కొంటున్నామని చెప్పి మొగదిషు టవర్‌ను పైలట్లు అప్రమత్తం చేశారు. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ పేలుడులో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇక విమానం నుంచి పడిపోయిన బాంబర్ మృతదేహం సోమాలియాలోని బలాద్ ప్రాంతంలో దొరికింది.

ఈ ఘటనకు సోమాలియా గ్రూప్ అల్ షబాబ్ బాధ్యత ప్రకటించుకుంది. పాశ్చాత్య దేశాల అధికారులను లక్ష్యంగా చేసుకొని ఆ బాంబు దాడి చేసినట్లు అప్పట్లో వెల్లడించింది. ఈ అంశంపై దాల్లో ఎయిర్‌లైన్స్ అధిపతి మొహమ్మద్ ఇబ్రహీం యాసిన్ ఒలాద్ స్పందించారు. 'వాస్తవంగా ఆ ఉగ్రవాది, ఇతర ప్రయాణికులు టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కాల్సింది. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ సర్వీసు రద్దయింది. టర్కిష్ ఎయిర్‌లైన్స్ అభ్యర్థన మేరకు వారి జిబౌటీకి తీసుకెళ్లేందుకు అంగీకరించాం' అని పేర్కొన్నారు. ఈ దాల్లో విమానం కూడా 20 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరడంతో అప్పటికీ తగినంత ఎత్తుకు ఎగరలేదు. దాంతో ప్లేన్‌లో పూర్తిస్థాయిలో పీడనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని అప్పట్లో పైలట్లు వెల్లడించారు.


ఈ సంచలన ఘటనపై 2016లో విచారణ జరిపిన సోమాలియన్ మిలిటరీ కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు విధించింది. మరో ఎనిమిది మందిని కూడా దోషులుగా తేల్చింది.

# సంక్షిప్తంగా..

## ఆత్మాహుతి దాడిలో ఏడుగురు మృతి

**కరాచి, జనవరి 24:** పాకిస్థాన్‌లో ఓ పెళ్లివేడుకపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా, మరో 25మంది తీవ్రంగా గాయపడ్డారు. దేశ వాయవ్య ప్రాంతంలోని ఖైబర్ పఖ్తుంఖ్వాప్రావిన్స్‌లో శుక్రవారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. డేరా ఇస్మాయిల్ ఖాన్‌జిల్లాలో ప్రభుత్వ అనుకూల శాంతి కమిటీ నాయకుడిగా పేరున్న నూర్ ఆలం మెహసూద్ ఇంట్లో వివాహ వేడుకజరుగుతోంది. బంధుమిత్రులంతా డ్రమ్స్ చప్పుళ్లకు నృత్యం చేస్తూ ఆనందంగా గడుపుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఓ ఆత్మాహుతి బాంబర్, నసమూహంలోకి చొరబడి తనను తాను పేల్చుకున్నాడు. ఈ శక్తిమంతమైన పేలుడుతో పెళ్లి పందిరిలో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ఈ దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించుకోలేదు.

## జార్జియాలో భార్యసహా నలుగురి కాల్చివేత



**జార్జియా(యుఎస్), జనవరి 24:** అమెరికాలోని జార్జియాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తన భార్య సహా నలుగురిని కాల్చిచంపాడు. గ్విన్నెట్ కౌంటీలోని లారెన్స్‌విల్లే ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ విషాదం జరిగింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి హత్య కేసులు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం అట్లాంటాకు చెందిన విజయ్ కుమార్ (51) ఈఘాతుకానికి పాల్పడ్డాడు. మృతులను అతని భార్య మీమూ డోగ్రా (43), బంధు వులైన గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్ (38)గా గుర్తించారు. ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల్లో ఒకరు భారత జాతీయుడు ఉన్నారని, బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

## సినీ నటుడు కమల్ ఆర్ ఖాన్ అరెస్టు




**ముంబయి, జనవరి 24:** వివాదాస్పద నటుడు, సినీ విమర్శకుడు కమల్ ఆర్ ఖాన్ (కేఆర్కే)ను ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబైలోని ఓషివారా ప్రాంతంలో ఈనెల 18న జరిగిన కాల్పు ల ఘటనలో ప్రధాన నిందితుడిగా గుర్తించి ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు తానే బాధ్యుడినని విచారణలో కేఆర్కే అంగీకరించినట్లు సమాచారం. ఈ నెల 18న ఓషివారాలోని నలందా అపార్ట్ మెంట్‌పైకి కొన్ని బుల్లెట్లు దూసుకొచ్చాయి. అపార్ట్‌మెంట్‌లోని రెండో అంతస్తులో నివసించే రచయిత నీరజ్ కుమార్ మిశ్రా, నాలుగో అంతస్తులో ఉండే మోడల్ ప్రతీక్ బైద్ ఫ్లాట్లలో ఈబుల్లెట్లను గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేఆర్కేను ప్రధాన అనుమానితుడిగా గుర్తించారు. పోలీసుల విచారణలో కేఆర్కే ఆసక్తికర విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

## దాల్‌లేక్ గెస్టుహౌస్‌లో భారీ అగ్నిప్రమాదం



**శ్రీనగర్, జనవరి 24:** శ్రీనగర్‌లోని దాల్‌గేట్ తీరాన ఉన్న గెస్ట్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారమందుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ కమాండ్ వివరాల ప్రకారం ప్రాథమిక అంచనా ప్రకారం దాల్ ఫాగ్ అనే మూడు అంతస్థుల గెస్ట్ హౌస్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. భారీగా నష్టంసంభవించింది. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్కువ సమయంలో మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. షార్ట్‌సర్క్యూట్‌లో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలగా అగ్నిప్రమాదానికి గల కారణాలపై విశ్లేషించేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్టు పేర్కొంది.

## రాత్రికిరాత్రే స్టీల్‌బ్రిడ్జిని ఎత్తుకెళ్లిన దొంగలు



**రాయ్‌పూర్, జనవరి 24 :** రాత్రిచూసిన వంతెన పొద్దుట కల్లా అదృశ్యం కావడం చూసిస్థానికులు కంగుతిన్నారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని కొర్బాలో చోటుచేసుకుంది. రెండు గ్రామాలను కలుపుతూ 40 ఏండ్ల క్రితం నిర్మించిన 60 అడుగుల ఇనుపవంతెన కొర్బాలో హఠాత్తుగా అదృశ్యమైంది. శనివారం రాత్రి వరకు దానిపై రాకపోకలు సాగించారు. తీరా ఆదివారం ఉదయం చూడగా, అక్కడ బ్రిడ్జి ఉన్న ఆనవాళ్లు కూడా లేవు. 30 టన్నుల ఈ బ్రిడ్జిని కొందరు చోరులు రాత్రికి రాత్రే విప్పేసి అపహరించుకుపోయారు.

# టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్

## మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

.పాలకొల్లు జనవరి 24 ప్రభాతవార్త పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాడని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహారీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు. కనీసం బ్యాంకు నుంచి లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణం సొమ్మును మిగిలిన ఇళ్ళు పూర్తయ్యేందుకు కూడా ఖర్చు చేయని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులను మోసగించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి అందరికీ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, అందులో భాగంగా పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని మరో 20 ఏళ్లు ఉండేలా ఆశీర్వదించండని మంత్రి ప్రజలను కోరారు. ముందుగా పాలకొల్లులో రూ కోట్లతో శరవేగంగా జరుగుతున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, టిడ్కో గృహాలు, టిడ్కో గృహాల కాలనీ వద్ద నరసాపురం ప్రధాన కాలవపై వంతెన నిర్మాణం, పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనం, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, కూటమి నాయకులు పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన్నబాబు, తులా రామలింగేశ్వర రావు, జక్కంపూడి కుమార్, వల్లభు శ్రీనివాస్, పొట్నూరు శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, విన్నకోట గోపి, మండేల రాంప్రసాద్, ముప్పిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్.



# అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి ఇంటా సంతోషం

**- సోమరాజుపల్లి లో 78 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి - విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం**

ఇందుకూరుపేట (నెల్లూరు), జనవరి 24, ప్రభాతవార్త : సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లి గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్, అలాగే 78 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న వీపీఆర్ దంపతులకు టీడీపీ నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ను స్వచ్ఛ సర్వేక్షన్ మొబైల్ వ్యాన్‌ను, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేనన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం కనిపిస్తోందని చెప్పారు. జిల్లాలో 190 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, అన్ని ప్లాంట్ల నిర్వహణ కూడా వీపీఆర్ ఫౌండేషన్ చూస్తోందన్నారు. అన్ని వాటర్ ప్లాంట్లు సమర్థవంతంగా పని చేస్తున్నాయని చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 24 వాటర్ ప్లాంట్ లు పెట్టామని, అవసరమైన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల వీపీఆర్ నేత్రను ప్రారంభించి గ్రామీణులకు కంటి పరీక్షలు చేయిస్తున్నామన్నారు. త్వరలోనే కోవూరులో కూడా ఈ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి వీపీఆర్ నేత్ర బస్సు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయగిరిలో నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 17 వేల మందికి కంటి పరీక్షలు చేశామని, 9 వేల మందికి అద్దాలు అందించామన్నారు. నడవలేని ఎంతో మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సోమరాజుపల్లి గ్రామస్తుల కోసం ఏదైనా చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈ రోజు 32 లక్షలతో పంచాయతీ భవనం, 32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకార సేవలో పథకం కింద మత్స్యకారులకు 20 వేలు అందించారన్నారు. ట్రూ డౌన్ పేరుతో ప్రభుత్వం విద్యుత్ యూనిట్‌పై 13 పైసలు తగ్గించిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమన్నారు. ఇఫ్కో కిసాన్ సేజ్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

అనంతరం గ్రామానికి చెందిన పలువురు యువకులు తెలుగేదశం పార్టీలో చేరారు. వీరికి వేమిరెడ్డి దంపతులు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, ఎంఎస్ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో అంతరాలయ దర్శనం

## - సంకట హర చతుర్థి వ్రతంలో మార్పులు

కాణిపాకం, జనవరి 24 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో సామాన్య భక్తులను దృష్టిలో వుంచుకుని అంత్రాలయం దర్శనం టిక్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. కాణిపాకం దేవస్థానంపాలకమండలి సమావేశం శనివారం స్థానిక ఈవో కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి చైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. భక్తులు సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను పాలకమండలి చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌లు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. భక్తుల నుండి వస్తున్న అభ్యర్థనలను దృష్టిలో వుంచుకుని సామాన్య భక్తులకు కూడా అం త్రాలయం దర్శనం కల్పించేందుకు పాలకమండలి నిర్ణయం తీసుకునున్నట్లు తెలిపారు. ఈమేరకు వచ్చేనెల 1 నుండి ఆలయంలో 500 రూపాయల టిక్కెట్‌తో ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు అంత్రాలయ దర్శనం ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. అలాగే ప్రతి నెలా ఆలయంలో నిర్వహించే సంకటహర చతుర్థి వ్రతంకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుండడంతో భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం రెండు దఫాలుగా నిర్వహిస్తున్న వ్రతంను వచ్చే నెల నుండి మూడు దఫాలుగా నిర్వహించాలని నిర్వహించాలని నిర్ణయం తీసుకునున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం ఒక్కరికి 350 రూపాయలుగా వున్న టిక్కెట్‌ను 500 రూపాయలుకు పెంచుతూ వ్రతంకు ఇద్దరు వ్యక్తులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు తెలిపారు. ప్రస్తుతం ఆకుల్లో ఇస్తున్న పూజా ద్రవ్యాలను ఇకపై రాగి తట్టలో ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ప్రస్తుతం వున్న బస్టాండ్ స్థలం ఇరుగ్గా మారడంతో దేవస్థానం డార్మెంటరీ ముందు భాగంలో వున్న ఖాళీ స్థలంలో సుమారు 16 కోట్లు రూపాయల వ్యయంతో బస్టాండ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. అలాగే స్వర్ణ రథం మండపం వద్ద, ప్రసాదం విక్రయ కేంద్రం, సెల్ ఫోన్ కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని, ప్రధాన ఆలయంలో, అన్నదాన భవన్ ముందు భాగంలో భక్తుల సౌకర్యార్థం టెన్సిల్ రూపింగ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో దేవస్థానం చైర్మన్ కార్యాలయం నూతన భవనవ నిర్మాణం చేపట్టాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు వారు తెలిపారు. మారు 50 కోట్లు రూపాయలతో భక్తుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు వెల్లడించారు. కాణిపాకం దేవస్థానం వద్ద గెస్ట్‌హౌస్, కళ్యాణ మండపాల నిర్మాణానికి 25 కోట్లు రూపాయలను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

# ఎపి హస్తకళలకు ప్రపంచ స్థాయి గుర్తింపు

## - సింగపూర్‌లోని భారత రాయబారి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర హస్త కళల గిఫ్ట్‌బాక్సులు: మంత్రి సవిత

విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ హస్తకళలకు ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కిందని హస్తకళలు, చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి సవిత అన్నారు. సింగపూర్ లోని భారత్ హై కమిషన్ 400 ప్రత్యేక గిఫ్ట్ బాక్స్ లకు లేపాక్షి కి ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. సింగపూర్ లోని భారత రాయబారి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ అందజేయాలని భారత్ హై కమిషన్ నిర్ణయించింది. ఇందుకుగానూ లేపాక్షి గిఫ్ట్ బాక్సులను ఎంపిక చేసుకుంది. ఏకంగా 400 గిఫ్ట్ బాక్సుల కోసం లేపాక్షి కి ఆర్డర్ ఇచ్చింది. ఈ గిఫ్ట్ బాక్స్‌లో సీతాదేవి లెదర్ పప్పెట్రీ, ఏనుగు ఆకారపు బ్యాగేజ్ ట్యాగ్, హ్యాండ్ పెయింటెడ్ కోస్టర్ వంటి అద్భుతమైన కళారూపాలు పొందుపరుస్తున్నారు. గతేడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఏపీ హస్తకళల శకటానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి ఆర్డర్లు రావడానికి దోహదపడుతోంది. చేనేత, హస్తకళలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. వీటిపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కళలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా నేత చీరలు, కలంకారీ వస్తువులకు దేశవిదేశాల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సింగపూర్‌లోని భారత రాయబారి కార్యాల యంలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ అందజేయాలని భారత్ హై కమిషన్ నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు గతేడాది రిప్లబిక్ లో ఏపీ హస్తకళల శకటానికి గుర్తింపుతో మరింత ప్రాచుర్యం వచ్చిందని తెలిపారు. ఏపీలో హస్త కళలకు, కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందని మంత్రి వెల్లడించారు. కళారూపాల తయారీలో ఆధునిక హంగులు అద్దేలా కళాకారులకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి సవిత అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా లేపాక్షి షోరూమ్ ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. విశాఖపట్నం, అనంతపురం, కడప సహా ప్రధాన కేంద్రాల్లోని 15 షోరూమ్‌లు ఆధునీకరించినట్లు తెలిపారు. త్వరలో ఇతర దేశాల్లోనూ లేపాక్షి షోరూమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. కలంకారీ వస్త్ర ఉత్పత్తులను పలు ప్రాంతాల్లో తయారు చేస్తున్నారు. కానీ కలంకారీ అంటే ముందుగా మనకు గుర్తొచ్చేది శ్రీకాళహస్తి. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి ఆర్జించింది. దేశ విదేశాల్లో కలంకారీ హస్తకళల్లో కార్పెట్లకు ప్రత్యేక స్థానం ఉంది.

ఇంటీరియర్ డెకరేటర్‌గా వినియోగించే వీటికి

# వచ్చే ఎన్నికల్లో వైసిపి ఒంటరిగానే పోటీ చేస్తుంది

## - రాజ్యసభ సభ్యుడు మేడ రఘునాధ రెడ్డి

వెంకటగిరి, జనవరి 24, ప్రభాతవార్త వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసీపీ పరిశీలకులు మేడ రఘునాథరెడ్డి తెలిపారు. వెంకటగిరి లోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ కూడా పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. సిపిఎం సిపిఎం నాయకులు కూడా వైసీపీతో పొత్తు పెట్టుకునే ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఎవరితో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే మూడుసార్లు పోటీ చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మూడు రాజధానులను రాష్ట్ర మొత్తం అభివృద్ధి చేసేందుకు అప్పుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించారని తెలిపారు. పలు రాష్ట్రాల్లో మూడు రాష్ట్రాల్లో ఉన్నాయని చెప్పారు. పార్లమెంటును కూడా నార్త్‌లో ఏర్పాటు చేయాలని తాను ఎంపీ గురుమూర్తి కలిసి పార్లమెంటులో ప్రశ్నించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా అమరావతిలో రాజధాని పెట్టి మిగతా ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలోని సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధి చెందిన పట్టణం కాబట్టి ఎవరు వచ్చినా దాన్ని చూసి ఆనందిస్తారని అందువల్లే సీఎం చంద్రబాబు నాయుడు అక్కడ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కూడా రాజధాని విశాఖపట్నంలో పెట్టాలని ప్రయత్నించినట్లు తెలిపారు. రాష్ట్ర మొత్తాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేసినట్లు తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన నిర్వీర్యమైపోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువ విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని సాగలంపాలని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయమై తాము కండలేరు పరిశీలించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబు నాయుడు మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని తమకు అనుమానంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు కడలే డ్యాం వద్దకు వెళితే రైతులు ఎవరు రాలేదని తెలిపారు. వైసిపి వారు తాము వెళితే అడుగడుగునా రైతులొచ్చి సమస్యలు తెలిపారని చెప్పారు. 25 లక్షల రూపాయల కోట్లు పెట్టుబడులు వచ్చాయని 25 లక్షల ఉద్యోగాలు వచ్చాయని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం ఆశాస్పదం అన్నారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై కూటమి ప్రభుత్వ వారు అసత్య ప్రచారాలు చేశారని తెలిపారు. రైతుల భూములు లాక్కుంటారని ప్రచారాలు చేసే ప్రజలను పట్టించారని తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు పార్టీ నిర్మాణ రచ్చబండ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

రాపూరు (నెల్లూరు), జనవరి 24, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులువేదమంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్త్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది పులగల నరసింహా, వెంకటసుబ్బయ్య, హరీష్, పెంచల స్వామి, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



**నేడు కోనలో రథసప్తమి వేడుకలు**

రథసప్తమి పర్వదిన వేడుకలను ఆదివారం పెంచలకోనలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి అభిషేకం అనంతరం స్వామి వారికి సూర్యప్రభ వాహనం, శేషవాహనం, సింహ వాహనం, బంగారు గరుడ సేవ, చక్ర స్నానం, బంగారు హనుమంత వాహనం, చంద్ర ప్రభ వాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

# గిరిజనుల అభ్యున్నతి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం

## వైఎస్సార్సీ ఎస్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మునీంద్ర నాయక్

పుంగనూరు జనవరి 24 ప్రభాతవార్త రాష్ట్రంలో గిరిజనుల అభ్యున్నతి గురించి కృషి చేయడం ఒక వైఎస్ఆర్సిపి పార్టీకే సాధ్యమవుతుందని, త్వరలో అధికారంలోకి వచ్చే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ అన్నారు. రాష్ట్ర పార్టీ ఎస్ టి విభాగం ప్రధాన కార్యదర్శిగా ఆయన నియామకం కావడం పట్ల శనివారం సుగాలిమిట్టలో ఎస్టి నాయకుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి తొలుత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి హయాంలోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమైంది అన్నారు. ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు, కార్పొరేషన్ ద్వారా అనేక వెసులుబాటు కల్పించారన్నారు. మరో రెండేళ్ల తర్వాత అధికారంలోకి రానున్న జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గిరిజనులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు నూటికి నూరు శాతం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

# మాంసం, చేపల దుకాణాల కేటాయింపునకు ఇ-వేలం నిర్వహించడంపై హైకోర్టు అసహనం


## - విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 6న ఇచ్చిన ఇ - వేలం నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసిన కోర్టు

విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:మాంసం, చేపల దుకాణాల కేటాయింపునకు ఈవేలం నిర్వహించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు పరిగణనలోకి తీసుకోకుండా, అధికారులు ఏసీ గదుల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మాంసం, చేపల దుకాణాలు నిర్వహించే వారికి కంప్యూటర్ ఎలా పనిచేస్తుందో కూడా అవగాహన ఉండదని పేర్కొంది. వేలంలో పాల్గొనేందుకు పలు పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, అలాంటివారు ఈ వేలంలో ఎలా పాల్గొంటారని ప్రశ్నించింది. అలాగే ఈవేలం టెండర్‌ను తెలుగు పత్రికల్లో ఇంగ్లిష్‌లో ప్రచురించడంపైనా న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. చిరువ్యాపారాల విషయంలో సాంప్రదాయ టెండర్ విధానాన్ని అనుసరిస్తే, మరింత మంది వేలంలో పాల్గొనేందుకు వెసులుబాటు ఉంటుందని వ్యాఖ్యానించింది. విజయవాడలోని మహంతి మార్కెట్‌లో మాంసం, చేపల దుకాణాల కేటాయింపు కోసం అధికారులు ఈవేలం నోటిఫికేషన్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ శంకరరావు అనే చేపల వ్యాపారి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ-వేలం గురించి ప్రచారం నిర్వహించలేదన్నారు. తెలుగు పత్రికల్లో సైతం ఆంగ్లంలో ప్రకటన ఇచ్చారని వివరించారు. మహంతి మార్కెట్‌లో మాంసం, చేపల దుకాణాల కేటాయింపు కోసం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నెల 6న ఇచ్చిన ఈ-వేలం నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసింది. తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించింది.

తదుపరి విచారణను మార్చి 3కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. విజయవాడ కార్పొరేషన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.... ఈవేలంపై షాపు యజమానులకు అవగాహన కల్పించామన్నారు.

## రూ. కోటితో అబ్దుల్ కలాం పార్క్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు

పాలకొల్లు జనవరి 24 ప్రభాతవార్త పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాడని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహారీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు.



# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

## - రూ. 8.50లక్షలు విలువ చేసే 17 వాహనాలు స్వాధీనం

నెల్లూరు క్రైమ్, జనవరి 24, ప్రభాతవార్త : నెల్లూరుతో పాటు చుట్టుపక్కల పట్టణాల్లోని లోని పలు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ళను చోరీ చేసే దొంగను వేదాయపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరు ఏఎస్పి దీక్ష వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా పెల్లకూరు మండలం సిర్సనంబేడు గ్రామానికి చెందిన కల్లూరు శ్రావణ్ కుమార్ చెడు వ్యసనాలకు బానిసై నగదు కోసం దొంగతనమే అలవాటుగా చేసుకున్నాడు. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో తరచూ జరుగుతున్న మోటారు సైకిళ్ళ చోరీలను నియంత్రించే క్రమంలో జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, నగర ఏఎస్పి దీక్ష పర్యవేక్షణలో వేదాయపాలెం సీఐ కె శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి నిందితుని కోసం గాలించారు. ఈ క్రమంలో శనివారం ముద్దా యిని అరెస్ట్ చేసి, సుమారు రూ.8, 50,000ల విలువ గల 17 మోటార్ సైకిళ్లను స్వాదీనం చేసుకున్నారు.

వేదాయ పాలెం, చిన్న బజార్, సంతపేట, దర్గామిట్ట, బాలాజి నగర్, నాయుడుపేట, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో ముద్దాయి ఈ వాహనాలను చోరీ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

# కూటమి పాలనలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థ!

## వైసీపీ నేత మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కొత్తవలస

(విజయనగరం జిల్లా) : జనవరి 24,ప్రభాతవార్త) : కూటమి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయని, విజయనగరం జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేనే ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం సిగ్గుచేటని విజయనగరం జిల్లా వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను) ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు పాలన జరుగుతోందా అని, రెవిన్యూ వ్యవస్థ నిద్రావస్థలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. శనివారం ఆయన కొత్తవలసలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరుపై విమర్శల వర్షం కురిపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి రాజ్య మేలుతోందని ఆరోపించారు. భూ సమస్య పై సాక్షాత్తు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ధర్నాకి దిగడాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. కూటమి నాయకులు వర్గాలుగా విడిపోయి విలువైన భూములు దోచేస్తున్నారని ఆరోపించారు.

# పరిటాల రవి 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి జనసంద్రంగా మారిన వెంకటాపురం

### ఘాట్ వద్ద నివాళులర్పించిన పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు

**అనంతపురం, జనవరి 24, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్య సాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామం శనివారం జన సముద్రంగా మారింది. దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి పురస్కరించుకొని వెంకటాపురం గ్రామానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రాంతాల నుంచి, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పరిటాల రవీంద్ర పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారూ. రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న పరిటాల రవీంద్ర కు అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాటు వద్ద ఘన నివాళి అర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మాజీ మంత్రి టిడిపి నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సునీత శ్రీరామ్ పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి జిల్లా నేతలు ఆలం నరసానాయుడు, రామలింగా రెడ్డి, గడ్డం సుబ్రహ్మణ్యం, బాంబే డయింగ్ నాగన్న , ఎల్ నారాయణ చౌదరి, రామ్మోహన్ చౌదరి, ఇతర ముఖ్య నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జ్ శ్రీరామ్ మాట్లాడుతూ రాజకీయాల్లో తనకంటూ ఒక చరిత్ర సృష్టించిన మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చనిపోయి 21సంవత్సరాలు గడుస్తున్నా.. అభిమానుల గుండెల్లో నేటికీ ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడ ఉన్నా ఈరోజు నివాళులర్పించడం చూస్తుంటే ... మాకు తెలియని ఎన్నో విషయాలు ఆయన సహచరులు, ఆరోజు ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలన్నది ఆయన చిరకాల స్వప్నమని.. అయితే ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో వీలు కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల రవీంద్ర కాలువ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు మరోసారి నిధులు కేటాయించారని.. రేపటి రోజు ఆ పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. పరిటాల రవి ఆశయ సాధన కోసం ఊపిరి ఉన్నంతవరకు తాము కృషి చేస్తామన్నారు.



రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం దృశ్యాలు

# గంజాయి తరలిస్తున్న ఇరువురు అరెస్ట్ 171.2కేజిల గంజాయి స్వాధీనం

**గన్నవరం(కృష్ణా), జనవరి 24, ప్రభాతవార్త :** నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇరువురు వ్యక్తులను కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు పట్టుకుని వారి వద్దనుండి 171.2 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను శనివారం కృష్ణా జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు మీడియాకు వివరించారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణాజిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు నిరంతరాయంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా హనుమాన్‌జంక్షన్ సిఐ ఎల్.రమేష్, ఆత్కూరు ఎస్ఐలకు అందిన ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రాత్రి జాతీయరహదారిపై గన్నవరం మండలం చిన్నఆవుటపల్లి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీసులను గమనించిన గంజాయి స్మగ్లర్లు తమ ఐచర్ వాహనాన్ని పక్కకి తిప్పి వేరేరోడ్డులో పారిపోతుండగా గమనించిన ఎస్ఐ సిబ్బంది సహాయంతో వ్యాన్‌ను వెంబడించి గంగానమ్మగుడి వద్ద వ్యాన్‌ను అడ్డగించి వ్యాన్‌లోని ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 171.2 కేజిల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వినియోగిస్తున్న రెండు సెల్‌ఫోన్‌లు, వాహనాన్ని సీజ్‌చేసి ఆత్కూరు స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన ఇద్దర్ని విశాఖపట్నం గాజువాకకు చెందిన హనుమంతు దుర్గాప్రసాద్(38), కర్నాటకరాష్ట్రం కోలార్‌కు చెందిన సయ్యద్ ముబారక్(36)గా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా అనకాపల్లికి చెందిన ఒవ్యక్తి వ్యాన్‌తోసహా గంజాయిని నిందితులకు ఇచ్చి కర్నాటకలో ఒవ్యక్తికి అప్పగించాలని చెప్పినట్లు విచారణలో వెల్లడయ్యిందని ఎస్పీ తెలిపారు. గంజాయి రవాణా వినియోగంపై సమాచారాన్ని తెలియచేయాలని ఈసందర్భంగా ఎస్పీ కోరారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా హనుమాన్‌జంక్షన్ సిఐ, ఆత్కూరు ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి.నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి.సత్యన్నారాయణ, గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడిన గంజాయిని మీడియాకు చూపిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

# ఫిబ్రవరి 1వ తేదీన అపరిష్కృత సమస్యలపై విఆర్‌ఓల అత్యవసర సమావేశం

### - సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదని హెచ్చరిక

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** గ్రామ రెవెన్యూ అధికారులు బయోమెట్రిక్ అటెండెన్స్ 20 రోజుల నుండి వేయడం లేదంటూ జిఎస్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ మెమోలు ఇవ్వడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు తీవ్రంగా ఖండించారు. గత నెలలో జరిగిన కలెక్టర్ల సదస్సులో బయోమెట్రిక్ అటెండెన్స్ విషయంపై చర్చ జరిగినప్పుడు రెవిన్యూ అధికారులు ఏపీఎఫ్ఆర్ఎస్‌లో బయోమెట్రిక్ వేస్తున్నారని స్వయంగా ఒక జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అక్కడే ఉన్న జిఎస్డబ్ల్యూఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ గారు కూడా ఏపీఎఫ్ఆర్ఎస్‌ను కూడా పరిగణలో తీసుకుంటున్నామని చెప్పడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదించారని గుర్తు చేశారు. విఆర్‌వోలు ఏపీఎఫ్ఆర్ఎస్‌లో బయోమెట్రిక్ వేస్తున్నారని కానీ అధికారులు దానిని పరిశీలించలేదన్నారు. ప్రస్తుతం విఆర్ఓలు, అనేక విధులు రాత్రులు, పగలు, టైమ్‌తో సంబంధం లేకుండా రెవెన్యూ విధులుతో ఇబ్బంది పడుతూ ఉంటే మరోపక్క జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్వేలు చేయాలని విఆర్ఓలు పై జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు ఒత్తిడి చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. తమ ఇబ్బందులను, రెవెన్యూ మంత్రి, రెవెన్యూ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి న్యాయం జరగకపోవడంతో ఈనెల 12వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు వర్కు టూ రూల్ పాటించాలని నిర్ణయం తీసుకున్నామని అయినా ఇంకా మెమోలు షోకాజ్ నోటీసులతో జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు మా గ్రామ రెవిన్యూ అధికారులను ఇబ్బందులు పెడుతున్నందున వీఆర్ఏ, విఆర్ఓ, సర్వేర్లు, రెవిన్యూ ఉద్యోగులు అందరూ కలిపి రెవిన్యూ జేఏసీ ఏర్పాటు చేసి జేఏసి ఫిబ్రవరి 1వ తేదీన విజయవాడ గాంధీనగర్ ఫిల్మ్ చాంబర్లో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, జనవరి 23, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం మాఘ శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్, పాలక మండలి పాల్గొన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడ శ్రీ దాసాంజనేయస్వామి శ్రీ కోదండ రామస్వామివార్ల దేవస్థానంలో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఈ కళ్యాణోత్సవంలో అర్చకస్వాములు రాఘవ గోపీకృష్ణమాచార్యులు, అగ్నిహోత్రం నారాయణ, దండిబొట్ల వెంకట రమణ లు వేదమంత్ర పఠనం చేస్తుండగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవంలో భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ వేడుకలో పాల్గొన్నారు. శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ ఉత్సవంలో పివిడి ప్రసాద్ దంపతులు, సాగర్, లక్‌పతి, కరుణ, సాగర్ తదితరులు భక్తులకు కావాల్సిన వసతులందించారు.



శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం

# భూముల విలువల పెంపుపై అభ్యంతరాలు తెలియచేయండి : జాయింట్ కలెక్టర్ జెసి ఇలక్కియా



అధికారులకు సూచనలిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

**విజయవాడ (గన్నవరం), జనవరి 24, ప్రభాతవార్త :** భూముల మార్కెట్ విలువల పెంపు మార్గదర్శకాలపై ప్రజలు తమ అభ్యంతరాలను ఈనెల 29వతేదీలోపు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందచేయాలని ఎన్‌టిఆర్‌జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సూచించారు. ఈమేరకు శనివారం విజయవాడలోని జేసి కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత మార్కెట్ విలువ మార్గదర్శక విలువలను 25వతేదీ నుండి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లోనూ, శాఖ అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రజల పరిశీలనార్థం ఉంచుతున్నట్లు తెలిపారు. వీటిపై ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలను ఈనెల 29లోగా తెలియచేయాలని కోరారు. ఈనెల 30వతేదీ నిర్వహించే సమావేశంలో ప్రజల అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. 31వతేదీ మార్కెట్ విలువల మార్గదర్శక విలువలకు తుది ఆమోదం ఇవ్వబడుతుందన్నారు. తుది ఆమోదం పొందిన మార్గదర్శక విలువలు ఫిబ్రవరి 1వతేదీ నుండి అమలులోకి వస్తాయని జేసి వివరించారు. భూముల యజమానులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభ్యంతరాలు, సూచనలు గడువు తేదీలోగా సమర్పించాలని కోరారు.

# న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ 2026 వేడుకల్లో పాల్గొనేందుకు ఏపిఎస్‌డిఎంఎ అధికారుల ఎంపిక

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ)లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారి,ఆపద మిత్ర వాలంటీర్లలో ఒకరు న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను వీక్షి ంచడానికి ఎంపికయ్యారు. విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. విపత్తు ప్రమాదాల తగ్గింపు, సమాజ ఆధారిత సన్నద్ధత, విపత్తులు ఎదుర్కొనే సామర్థ్యాల నిర్మాణంలో మరియు ఆపద మిత్ర కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా, ఏపీఎస్‌డీఎంఏ కెపాసిటీ బిల్డింగ్ ఆఫీసర్ (సీబీఓ) రామాయణపు తనూజ, విశాఖపట్నం జిల్లాకు చెందిన ఆపద మిత్ర వాలంటీర్ పిట్టా స్వాతి ఈ గౌరవానికి ఎంపికయ్యారన్నారు. దేశ ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక అతిథులతో నిర్వహించే సమావేశాల్లో వీరు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న వీరు శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) మెంబెర్ డాక్టర్ దినేష్ కుమార్ అస్వాల్, ఎన్డీఆర్ఎఫ్, డిఐజి డాక్టర్ హరి ఓం గాంధీతో ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్‌డీఎంఏ కెపాసిటీ బిల్డింగ్ ఆఫీసర్ తనూజ మాట్లాడుతూ ఈ ఎంపిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజ ఆధారిత విపత్తు ప్రతిస్పందన వ్యవస్థలను నిర్మించడంలో ఏపీఎస్‌డీఎంఏ చేస్తున్న దీర్ఘకాలిక ప్రయత్నాలకు ఇది బలమైన గుర్తింపన్నారు. ఆపదమిత్ర కార్యక్రమం, ముఖ్యంగా రాష్ట్రంలోని తుపాను ప్రభావిత తీర ప్రాంతాలలో క్షేత్రస్థాయి వరకు సన్నద్ధతను, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచిందని ఆమె తెలిపారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశవ్యాప్తంగా సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులతో పాటు తమకు ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా ఉద్యోగులకు ఈ గుర్తింపు మరింత గొప్ప స్ఫూర్తినిస్తుందన్నారు. దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షి ంచే అరుదైన అవకాశం రావడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. విశాఖపట్నం నుండి ఆపద మిత్ర వాలంటీర్ అయిన శ్రీమతి పిట్టా స్వాతి తన కృతజ్ఞతను తెలియజేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవమని అన్నారు. ఈ గుర్తింపు ఆపద మిత్ర వాలంటీర్లను విపత్తులు, అత్యవసర పరిస్థితులలో ఎక్కువ అంకితభావంతో కమ్యూనిటీల్లో సేవ చేయడానికి మరింత ప్రేరేపిస్తుందని తెలిపింది.

జాతీయ స్థాయిలో మొత్తం 36 మంది నోడల్ అధికారులు, 150 మంది ఆపద మిత్ర వాలంటీర్లు న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికయ్యారు.

ఎంపికైన విపత్తుల సంస్థ ప్రతినిధులను తిశిళీ దీలీతి మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట

# పొగాకు వేలం కొనుగోళ్లలో ఐటిఏ సభ్యులు పాల్గొనటం లేదు

### - పొగాకు బోర్డు ఇడికి అసోసియేషన్ కార్యదర్శి లేఖ

**గుంటూరు, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాసెస్ చేయని పొగాకుపై కేంద్ర ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ విధించడంపై స్పష్టత లేకపోవడం వల్ల 24వ తేదీ నుండి పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనడాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం గురించి ఇండియన్ టుబాకో అసోసియేషన్ సెక్రటరీ వైఎ చౌదరి.. టుబాకో బోర్డు, ఇడి,గుంటూరును కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రాసెస్ చేయని పొగాకుపై ఇటీవల 18శాతం కేంద్రం ఎక్సైజ్ సుంకం మరియు 28శాతం నుండి 40శాతం వరకు జీఎస్టీ విధించడం వల్ల పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆందోళనలను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నామని పేర్కొన్నారు. తెలిసినట్లుగా, ప్రాసెస్ చేయని పొగాకుపై ప్రతిపాదిత మొత్తం పన్ను భారం చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ ఆకస్మిక పన్ను విధింపు వాణిజ్యం మరియు పరిశ్రమకు తీవ్రమైన అనిశ్చితిని మరియు ఆర్థిక ఒత్తిడిని సృష్టించిందని తెలిపారు. దీనివల్ల కొనుగోలుదారులు ఖర్చులను కచ్చితంగా అంచనా వేయడం మరియు వేలం ప్రక్రియలో అర్థవంతంగా పాల్గొనడం అసాధ్యంగా మారిందన్నారు. పైన పేర్కొన్న పన్నుల వర్తింపు, మూల్యాంకనం మరియు సమ్మతి యంత్రాంగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు లేనందున, ఇండియన్ టుబాకో అసోసియేషన్ సభ్యులు పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనలేకపోతున్నారని వెల్లడించారు.

ఇందుకు కారణం ప్రతిపాదిత పన్ను చర్యలు అమల్లోకి రాకముందే, జనవరి 31వ తేదీ లోపు లేదా అంతకు ముందు వేలంలో కొనుగోలు చేసిన పొగాకును తరలించాల్సి ఉంటుందన్నారు.పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, స్పష్టత లభించి, సమస్య పరిష్కారమయ్యే వరకు, ఇండియన్ టుబాకో అసోసియేషన్ సభ్యులు 24వ తేదీ నుండి పొగాకు వేలం కొనుగోళ్లలో పాల్గొనబోవటం లేదని తెలియజేస్తున్నామన్నారు.

పొగాకు సాగుదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులు మరియు మొత్తం పొగాకు శ్రేణులపై తీవ్ర ప్రతికూల ప్రభావాలను పరిగణనలోకి తీసుకుని, ప్రాసెస్ చేయని పొగాకుపై ప్రతిపాదిత పన్నులను తొలగించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, అసోసియేషన్ ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి మరియు వాణిజ్య మంత్రికి ఈ విషయాన్ని విన్నవించిందని తెలిపారు. ఈలోగా, మా ఇబ్బందులను దయచేసి పరిగణనలోకి తీసుకుని,

ఈ క్లిష్ట సమయంలో వాణిజ్యం మరియు పరిశ్రమకు సహకరించాలని పొగాకు బోర్డును గౌరవపూర్వకంగా అభ్యర్థిస్తున్నామన్నారు.

ఈ మేరకు ది ఇండియన్ టుబాకో బోర్డు కార్యదర్శి వై.ఎ. చౌదరి వినతిపత్రంలో పేర్కొన్నారు.

# రూ.3లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన డీఆర్వో

**ఒంగోలు, ప్రభాతవార్త** క్యాటరింగ్ బిల్లుల చెక్కు ఇచ్చేందుకు రూ.3లక్షలు లంచం తీసుకుంటూ పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి వరకు ఒంగోలు నగరంలోని రామ్ నగర్‌లో ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యుల అక్కడ ఏమి లభించిందనేది ఏసీబీ అధికారులు చెప్పేందుకు నిరాకరించారు. గతంలో ఒంగోలు ఎమ్మార్వోగా, ఆర్డీవోగా మురళి పని చేశారు. ఆయన నివాసం ఉండేది కూడా ఒంగోలులోనే. అందువల్ల ఏసీబీ అధికారులు ఒంగోలులో నివాసముంటున్న ఆయన ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన కరీముల్లా సాగరమాత క్యాటరింగ్ సర్వీసు నడుపుతున్నారు. 2023లో మాచర్లలో జరిగిన వరికపూడిసెల ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ సభ ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన ప్రజలకు 41,500లు భోజనం ప్యాకెట్లు సాగరమాత క్యాటరింగ్ తరుపున సరఫరా చేశారు. అందుకు బిల్లులు రూ.36లక్షలు అయ్యాయి. ఇందులో రూ.10లక్షలు ముందుగా చెల్లింపు జరిగిపోయాయి. మిగిలిన బిల్లు రూ.26లక్షలకు చెక్కు ఇచ్చేందుకు రూ.3లక్షలు లంచం డీఆర్వో డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు కరీముల్లా ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అదనపు ఎస్పీ మహేందర్, సీఐ మన్మధరావు, సురేష్, నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు సుబ్బయ్య, ఊరుకుంద, జయభరత్‌రెడ్డి దాడులు చేశారు. ఆ సమయంలో డీఆర్వో నగదు లెక్కపెట్టి పాలిథిన్ కవర్లో తన ఛాంబర్లో దాచిపెట్టడంతో స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లు మంజూరు చేయాలని డీఆర్వో మురళిని ఎన్ని సార్లు తిరిగి కోరిన మంజూరు చేయలేదు. బిల్లు మంజూరు కోసం రూ.3లక్షలు డిమాండ్ చేశారు. అయితే సదరు అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేని కరిముల్లా ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లంచం వ్యవహారంపై ఫిర్యాదు చేశాడు. దీంతో పక్కా పథకం ప్రకారం డీఆర్వో రూ.3లక్షలు లంచంగా తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు డీఆర్వో మురళిని అదుపులోకి తీసుకున్నారు. డీఆర్వో మురళిని ఏసీబీ కోర్టులో హాజరు పరిచేందుకు విజయవాడకు తీసుకొని వెళ్లారు. ఏసీబీ కోర్టులో డీఆర్వో మురళిని హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సమాచారం. ఇటీవల కాలంలో డీఆర్వో స్థాయి అధికారి ఏసీబీకి పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దుశ్చర్య

### అబ్కారీ సిబ్బందిని కారుతో ఢీకొట్టిన వైనం

### మహిళా కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

### ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లు బరితెగించారు. నిజామాబాద్ జిల్లాలో రహదారిపై తనిఖీ చేస్తున్న అబ్కారీ సిబ్బందిని కారుతో ఢీకొని పారిపోయేందుకు యత్నించిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళా కానిస్టేబుల్ గాయపడగా ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ఘటనలో పారిపోతున్న స్మగ్లర్లను అబ్కారీ సిబ్బంది వెంటాడగా కారుతోపాటు ఇద్దరు రెండున్నర కిలోల గంజాయితో దొరికిపోగా మరో ఇద్దరు పారి పోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్‌లోని మాధవనగర్ ప్రాంతంలో గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు పట్టణ అబ్కారీ పోలీసు స్టేషన్ ఎస్ఐ సహా ఇతర సిబ్బంది వాహనంలో రహదారిపై వాహనాలను ఆపి తనిఖీలు చేస్తుండగా ఒక కారు వేగంగా వచ్చింది. ఈ కారును ఆపేందుకు అబ్కారీ సిబ్బంది ప్రయత్నించగా డ్రైవర్ ఒక్కసారిగా వేగం పెంచి అబ్కారీ సిబ్బందిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో అబ్కారీ మహిళా కానిస్టేబుల్ సౌమ్య (23) తీవ్రంగా గాయపడగా మిగతా సిబ్బంది తృటిలో తప్పించుకున్నారు. దీంతో అప్రమత్తమైన అబ్కారీ సిబ్బంది గంజాయి స్మగ్లర్ల కారును వెంటాడగా ఆ కారు కొద్ది దూరం వెళ్లి ఒక చెట్టును ఢీకొని ఆగిపోయింది. కారులో నుంచి ఇద్దరు స్మగ్లర్లు పారిపోగా మరో ఇద్దరు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిని సోఫియుద్దీన్ (19), సొహైల్ (27)గా గుర్తించారు. పారి పోయిన వారిని రాహిల్, మతిన్‌గా గుర్తించారు. వీరంతా నిర్మల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. కాగా పట్టుబడ్డ స్మగ్లర్ల నుంచి రెండున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. ఈ ఘటనపై నిజామాబాద్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మగ్లర్ల కారు ఢీ కొనడం వల్ల తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు అబ్కారీ సిబ్బంది శనివారం ఉదయం జిల్లా అబ్కారీ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేబట్టారు. గంజాయి సహా ఇతర డ్రగ్స్ స్మగ్లర్ల కోసం తనిఖీలు చేబట్టే సమయంలో తమను ఒంటరిగా పంపకుండా ఆయుధాలతో వున్న పోలీసులను తోడుగా పంపాలని వారు కోరారు. నిరాయుధులైన అబ్కారీ సిబ్బందిపై స్మగ్లర్ల దాడులు ఇటీవల కాలంలో పెరిగాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.




నిజామాబాద్‌లో అబ్కారీ సిబ్బందిని స్మగ్లర్లు ఢీకొట్టిన కారు

# మహిళా ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబి తొలి ఓటమి

### ఏడు వికెట్ల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ విజయం

**వదోదర, జనవరి 24:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళా జట్టుకు తొలి ఓటమి ఎదురయింది. ఢిల్లీకేపిటల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబీ ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ 20 ఓవర్లలో 109 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్య ఛేదనలో 110 పరుగుల మైలురాయిని ఢిల్లీకేపిటల్స్ సాధించేంతవరకూ చెలరేగి ఆడింది. మూడు వికెట్ల నష్టంతో 111 పరుగులు సాధించి విజయం సొంతంచేసుకుంది. నిర్ణీత ఓవర్లలో 26 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. లార్వా వాల్వార్డ్ 42 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 24, కాప్ 19, షెఫాలివర్మ 16, లిజెల్లీ ఆరు పరుగులుచేసారు. బెంగళూరు బౌలర్లలో సయాలీ రెండు వికెట్లు రాధాయాదవ్ ఒక వికెట్‌తీసారు. ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరిన ఆర్సీబీకి ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. కాగా




ఈమ్యాచ్‌లో గత మ్యాచ్‌లో జరిగిన పరాభవానికి ఢిల్లీ బౌలర్లు చెక్‌పెట్టారు. చెన్లెప హెన్రీ 22 పరుగులకు రెండు వికెట్లు, మారినే కాప్ 17 పరుగులకు రెండు వికెట్లు తీసి తమ పంజా విసిరారు.

# టి20 వరల్డ్ కప్.. బరిలో యంగ్ గన్స్










## కీలక సమరానికి రెడీ

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రపంచంలో మరో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. భారత్, శ్రీలంక వేదికలుగా ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టి20 ప్రపంచకప్-2026లో యంగ్ గన్స్ రెడీ అవుతున్నాయి. ఇప్పటికే తమ ఆటతో అందరి దృష్టిని ఆకర్షించిన పలువురు యువ ఆటగాళ్లు ఈ మెగా టోర్నీలో వివిధ జట్లు తరపున సంచలనం సృష్టించడానికి రెడీ అవుతున్నారు. వీరిలో దక్షిణాఫ్రికా విధ్వంసక బ్యాట్స్‌మన్ డెవాల్డ్ బ్రూయిస్ నుండి ఐర్లాండ్‌కు చెందిన భయంకరమైన ఫాస్ట్ బౌలర్ కర్టిస్ కాంఫర్ వరకూ ఉన్నారు. 22 ఏళ్ల ఆల్ రౌండర్ కూపర్ కొన్నోలీ టి20 ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు ఎక్స్ ఫాక్టర్. ఎడమచేతి వాటం స్పిన్, విస్ఫోటక బ్యాటింగ్‌కు పేరుగాంచిన కొన్నోలీ 2025-26 బిబిఎల్ లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను ఇప్పటివరకు 15.38 సగటుతో 13 వికెట్లు పడగొట్టాడు. అందులో హోబర్ట్‌పై అద్భుతమైన 3/23 కూడా ఉంది. మైఖేల్ లెవిట్ నెదర్లాండ్స్‌కు చెందిన 22 ఏళ్ల తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ 140 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ కలిగి, అగ్రస్థానంలో బ్యాటింగ్ చేసే సత్తా ఉన్నోడు. 2025 యూరప్ రీజియన్ ఫైనల్ క్వాలిఫైయర్‌లో ఇటలీపై 25 బంతుల్లో 34 పరుగులు, గ్వెర్న్సీపై 3/11 ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ వైస్ కెప్టెన్ ఇబ్రహీం జాద్రాన్ అద్భుతమైన బ్యాటింగ్ ఫామ్‌లో ఉన్నాడు. 24 ఏళ్ల ఈ ఓపెనర్ ఈ యేడాది జనవరిలో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20లో 56 బంతుల్లో 87 రన్స్‌తో అజేయంగా నిలిచాడు. జింబాబ్వేపై వరుసగా నాలుగు టి20 అర్ధ సెంచరీలతో చెలరేగాడు.

దక్షిణాఫ్రికాకు చెందిన 22 ఏళ్ల మిడిల్ ఆర్డర్ డైనమో డెవాల్డ్ బ్రెవిస్ 173.70 స్ట్రైక్ రేట్‌తో ఓ పవర్‌హిట్టర్‌గా పేరుగాంచాడు. ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాపై 56 బంతుల్లో 125 రన్స్ చేసి రికార్డు బద్దలు కొట్టాడు. జింబాబ్వేకు చెందిన 22 ఏళ్ల బ్యాటింగ్ స్టార్ బ్రియాన్ బెన్నెట్ టి20లో ఒక కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. 2025లో సెంచరీతో సహా 936 రన్స్ (స్ట్రైక్ రేట్ 145+) చేశాడు. బెన్నెట్ దూకుడుతోపాటు, తుఫాన్ ఇన్నింగ్స్ ఆడగల సామర్థ్యం జింబాబ్వేకు కీలకం. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ 2025లో అద్భుతంగా రాణించాడు. అతను అన్ని ఫార్మాట్లలో కలిపి 17 సగటుతో 81 వికెట్లు పడగొట్టాడు. 2025లో అతని టీ20 ప్రదర్శన 35 వికెట్లుగా మారింది. నమీబియా ఆల్ రౌండర్ జాన్ ఫ్రైలింక్ ఇటీవలి టోర్నీల్లో కీలక ఆటగాడిగా ఉన్నాడు. 2025 ఆఫ్రికా క్వాలిఫయర్‌లో నైజీరియాపై సెంచరీతో తనదైన ముద్ర వేశాడు. 130 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్, ఎకనామిక్ సీమ్ బౌలింగ్ చేయడం అతని స్పెషల్. ఐర్లాండ్ ఆల్ రౌండర్ కర్టిస్ కాంఫర్ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ తోపాటు, సీమ్ బౌలింగ్ అతని సొంతం. ఐర్లాండ్ ఇటీవలి టీ20లో కీలక పాత్ర పోషించాడు. బంగ్లాదేశ్‌పై విజయంలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.



## ప్రో రెజ్లింగ్ లీగ్‌లో..
# ఆధిక్యంలో మహారాష్ట్ర
## హార్యానాకు తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026 సందర్భంగా జరిగిన పోటీల్లో మహారాష్ట్ర కేసరి హార్యానా థండర్‌కు తొలి ఓటమిని ఇచ్చింది. ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో మహారాష్ట్ర తన ప్రత్యర్థి హార్యానాను 5-4 తేడాతో ఓడించింది. 4-4తో టై ముగిసిన తర్వాత, అమిత్ (86 కిలోల) పురుషుల విభాగంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఒకే పాయింట్ తేడాతో విజయాన్ని సాధించాడు. నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో మహారాష్ట్రని అగ్రస్థానంలో నిలిపాడు. గతంలో అజేయంగా నిలిచిన హార్యానా థండర్స్ ఈ సీజన్‌లో తొలి ఓటమిని చవిచూసి ఉన్నత స్థాయి మ్యాచ్‌లో పూర్తిగా ఓడిపోయింది. అలాగే తొలి మహిళల (53) విభాగంలో హార్యానా కెప్టెన్ యుయి సుసాకి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆమె వరుసగా టేక్‌డౌన్లు, ఎక్స్‌పోజర్ సీక్వెన్స్‌లతో కేవలం 85 సెకన్లలోనే హార్యానాకు 1-0 ఆధిక్యాన్ని ఇచ్చింది. పురుషుల పోటీలో (74) పర్వీందర్ టేక్‌డౌన్ అండ్‌టర్న్ సీక్వెన్స్‌ను ప్రారంభించి 14-8 తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. హెవీవెయిట్ విభాగంలో మహారాష్ట్ర కెప్టెన్ రాబర్ట్ బరాన్ ద్వారా ఖాతా తెరిచింది. 125 కిలోల పోటీలో బరన్ చివరి దశలో తీవ్ర ఒత్తిడితో అనిరుధ్ గులియాను 7-3తో ఓడించాడు. మహిళల (52) టైలో మహారాష్ట్రకు దుడోవా బిల్యానా జివ్కోవా అనుకూల ప్రదర్శన ఇచ్చింది. మహిళల విభాగంలో (57) మనీషా భన్వాలా ద్వారా మహారాష్ట్ర సగం దశలో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వ్యూహాత్మక పోరులో భన్వాలా నేహా సంగ్వాన్‌ను 7-6తో ఓడించి మహారాష్ట్రను 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లింది. పురుషుల విభాగంలో (65) టెవాన్యన్ వాజ్గెన్ 10-4 తేడాతో ఘన విజయం సాధించి మహారాష్ట్రను 4-2తో ఆధిక్యంలో నిలిపింది. పురుషుల (57) టైలో హార్యానాకు అంకుష్ చంద్రం గట్టి పోటీ ఇచ్చి 11-5 విజయాన్ని సాధించాడు.




## టాటా స్టీల్ చెస్ ..
## గుకేష్‌కు తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026 లో భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ టోర్నమెంట్‌లో తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. మునుపటి రౌండ్‌లో తన తొలి విజయం తర్వాత, గుకేష్ అదే జోరును కొనసాగించలేకపోయాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ ఆరో రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌కు నల్లటి పావులతోతలొగ్గాడు. ఈ ఓటమితో, గుకేష్ ఇప్పుడు 6 ఆటల్లో కేవలం 3 పాయింట్లతో టాప్ 5 నుండి నిష్క్రమించాడు. నోడిర్బెక్ కంటే 1.5 పాయింట్ల పెద్ద తేడాతో వెనుకబడి ఉన్నాడు. అలాగే గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞాన్ తన ఆరో రౌండ్ మ్యాచ్ అప్‌లో స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌తో జరిగిన టోర్నమెంట్‌లో వరుసగా నాలుగో డ్రా ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పుడు 2/6తో, ప్రస్తుతం టోర్నమెంట్ సగం దశలో టాప్ 10 కి వెలుపల ఉన్నాడు. ఇంకా 7 రౌండ్లు మిగిలిఉన్నాయి. బ్లాక్ పావులు కలిగి ఉన్న గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ జర్మనీకి చెందిన మాథియాస్ బ్లూబామ్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తిగా భిన్నమైన స్థితిలో ఆడాడు. గత రెండు ఆటల్లో కేవలం సగం పాయింట్ మాత్రమే గెలిచిన అర్జున్ 3పాయింట్లతో టాప్ 5 కంటే దిగజారిపోయాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్‌చితంబరం ఉజ్బెకిస్తాన్‌కుచెందిన సిందరోవ్‌తో జరిగిన మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు.

## స్ప్రాట్ టోర్నమెంట్ ఆఫ్ ఛాంపియన్స్‌లో..
# రెండో రౌండ్‌కు అనాహత్



**న్యూఢిల్లీ:** భారత్ ప్రముఖ మహిళా టీనేజ్ క్రీడాకారిణి అనహత్ సింగ్ న్యూయార్క్‌లో జరిగిన పిఎస్ఎ ప్లాటినం ఈవెంట్ అయిన స్ప్రాట్ టోర్నమెంట్ ఆఫ్ ఛాంపియన్స్‌లో రెండవ రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే పురుషుల విభాగంలో అభయ్ సింగ్ మాత్రం తన ప్రారంభ గేమ్‌లో ఐదు సెట్ల మ్యాచ్‌లో స్వల్ప తేడాతో ఓడిపోయాడు. న్యూయార్క్‌లో శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ అభయ్‌ను స్పెయిన్‌కు చెందిన ఐకర్ పజారెస్ 4-11, 11-4, 7-11, 11-3, 3-11 స్కోరుతో ఓడించాడు. ఇక ప్రపంచ 31వ ర్యాంకర్ అనాహత్ సింగ్ ఇంగ్లాండ్‌కు చెందిన లూసీ టర్మెల్‌ను 11-3, 11-6, 9-11, 13-11 స్కోరుతో ఓడించింది. తదుపరి మ్యాచ్‌లో జపాన్ ఆరో సీడ్ సతోమి వటనాబేతో తలపడనుంది. కాగా ఈ నెల ప్రారంభంలో, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంలో జరిగిన బ్రిటిష్ జూనియర్ ఓపెన్ స్క్వాష్ టోర్నమెంట్‌లో మహిళల అండర్19 ఫైనల్‌లో అనాహత్ నాలుగు హోరాహోరీ పోటీలలో ఓడిపోయింది. వివిధ వయసుల విభాగాల్లో ఆమె తొమ్మిదవ బిజెఒ ఫైనల్‌లో అనహత్ 9-11, 11-7, 3-11, 9-11 స్కోరుతో ఫ్రెంచ్ రెండవ సీడ్ లారెన్ బాల్టయాన్ చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్‌లో కేవలం 28 నిమిషాల్లోనే ఈజిప్టుకు చెందిన మలికా ఎల్ కరాక్సీ (3/4)ను 11-8, 11-7, 11-9 తేడాతో ఓడించడం ద్వారా ఆమె ప్రతిష్టాత్మక స్క్వాష్ ఈవెంట్‌లో తొలిసారిగా మహిళల అండర్19 ఫైనల్‌కు చేరుకుంది. ఆ ఫైనల్‌లో అనహత్ 9-11, 11-7, 3-11, 9-11 స్కోరుతో ఫ్రెంచ్ రెండవ సీడ్ లారెన్ బాల్టయాన్ చేతిలో ఓడిపోయింది. అయితే ఈ టోర్నీలో తొలి విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకుంది.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో.. ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు
# బాంబ్రీ, గోరాన్సన్ జోడీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో భారత్ స్టార్ ఆటగాడు యుకీ బాంబ్రీ, తన స్వీడిష్ భాగస్వామి ఆండ్రీ గోరాన్సన్‌తో కలిసి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. మెల్‌బోర్న్‌లో శనివారం 2 గంటల 11 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండోస్వీడిష్ జంట 4-6, 7-6, 6-3 తేడాతో డచ్‌మెక్సికన్ జంట డేవిడ్ పెల్-శాంటియాగో గొంజాలెజ్‌లను ఓడించింది. ఒక సెట్ వెనుకబడిన తర్వాత ఈ జంట రెండవ సెట్‌లో గెలిచి చివరి 16కి చేరుకున్నారు. యుకీకి, ఇది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అతని రెండవ ప్రీక్వార్టర్ ఫైనల్ ప్రదర్శన. కాగా ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో యుకీకి ఇది 5వ ప్రదర్శన. గతంలో అతను పెద్దగా మంచి ఫలితాలను సాధించలేదు, గత 3 పోటీలలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. ఇక ఇప్పుడు ఈ ఇండోస్వీడిష్ ద్వయం ఈ నెల 26న బ్రెజిలియన్ జోడీ ఓర్లాండో లూజ్-రాఫెల్ మాటోస్‌పై విజయం సాధించడం ద్వారా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తన తొలి క్వార్టర్ ఫైనల్ చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నాడు. కాగా మరో భారత్ స్టార్ ప్లేయర్ శ్రీరామ్ బాలాజీ అతని ఆస్ట్రియన్ భాగస్వామి నీల్ ఒబెర్లైట్నర్‌తో కలిసి రెండవ రౌండ్‌లో ఓటమి పాలయ్యాడు.

# 100 డాలర్లకు పెరిగిన ఔన్స్ వెండి




**ఐదువేల డాలర్లకు చేరువగా పసిడి**

**స్పాట్‌మార్కెట్‌లో వెండి రూ.3.55 లక్షలు**

**బంగారంధరలు తులం 1.58 లక్షలు**

**ముంబయి,జనవరి 24:** వెండిధరలు బులియన్‌చరిత్రలో మొదటిసారిగా అంతర్జాతీయ మార్కెట్లలోఔన్స్ ఒక్కింటికి 100 డాలర్లకు పెరిగింది. స్పాట్ మార్కెట్ దరలు కూడా 4.2శాతంపెరిగి 100.29 డాలర్లకు చేరింది. 2025లో వెండిదరలు సుమారు రెట్టింపు అయ్యాయి. 40శాతం కొత్తసంవత్సరంలో ఇప్పటివరకూ పెరిగాయి. అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి చూస్తే వెండి బంగారం ధరలు 225 శాతంపెరిగినట్లు బులియన్ రంగ నిపుణులు చెపుతున్నారు. భౌగోళిక ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడులవైపు మొగ్గుచూపించడమే వెండిధరలు పెరుగుదలకు కారణం అవుతుంది. 2026లో ఇప్పటివరకూ 15శాతం పెరిగింది. ఇక పసిడిధరల పరంగా వారాంతంలో ఔన్స్ ఒక్కింటికి 4967గా నిలిచింది. తదనంతరం ఐదువేల డాలర్లకు చేరువ అయింది. యూరోప్, అమెరికాలమధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొంతవరకూ సర్దుబాటు కావడం, గ్రీన్‌ల్యాండ్ ఆక్రమణలు వంటివాటినుంచి ధోరణి మార్చుకోవడంతో వెండి బంగారం ధరలు కొంతమేర ఈ వారంలో తగ్గినట్లే తగ్గి మళ్లీపెరిగాయి. వెనిజులా, ఇరాన్, గ్రీన్‌ల్యాండ్‌లపై అమెరికా అనుసరించే వ్యూహాలు అనిశ్చితంగా ఉండటంతో ఇన్వెస్టర్లు వెండిపైనే ఎక్కువ పెట్టుబడులుపెట్టారు. దీనికితోడు అంతర్జాతీయంగా వెండి సరఫరాలో తీవ్ర లోటు కనిపిస్తోంది. గనులనుంచి సరఫరా కావడమే తగ్గింది. కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. ప్రస్తుత డిమాండ్ సరఫరాకు మించి రెట్టింపుస్థాయిలో ఉంది. విద్యుత్ వాహన బ్యాటరీలు, లిథియం ఇయాన్ బ్యాటరీలు, చిప్‌లు, సోలార్ ప్యానెళ్ల తయారీలో వాడకం పెరగడంతో పారిశ్రామిక డిమాండ్‌కూడా సరఫరాకు మించిపోయింది. అందువల్లనే వెండిధరలు నింగినితాకుతున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది చివరినాటికి బంగారంఔన్స్ ఒక్కింటికి 5400 డాలర్లకు చేరుతుం దన్న అంచనాలున్నాయి. అంతకుముందు గోల్డ్‌మ్యాన్ శాక్స్‌సంస్థ 4900 డాలర్లుగా అంచనావేసింది. బంగారంధరలు 0.5శాతం పెరిగి 5959.39గా సింగపూర్ మార్కెట్‌లో చేరాయి. వెండిధరలు సింగపూర్‌వరకూ 96.91 డాలర్లు ప్లాటినం, పల్లాడియమ్‌వంటి విలువైన ఖనిజాలు కూడా పెరిగాయి. స్పాట్ మార్కెట్‌లో తులం బంగారం ఒక్కరోజే 1470 పెరిగింది. దీనితో బంగారం 24 క్యారెట్ల ధర రూ.1,58,620వద్దట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం 1350 పెరిగి రూ.1,45,400వద్ద అమ్మకాలుసాగాయి. స్పాట్‌మార్కెట్‌లో కొంత ఉపశమనం కలిగించినా కిలో వెండి రూ.3.35 లక్షలవద్ద విక్రయిస్తున్నారు. హైదరాబాద్, చెన్నైలలో మాత్రం కిలో వెండి రూ.3.55 లక్షలుగా ఉంది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో కిలో వెండి రూ.3.35 లక్షలుగా ఉన్నట్లుబులియన్ రంగ నిపుణులు చెపుతున్నారు.

## 14 బిలియన్ డాలర్లు పెరిగిన
# భారత ఫోరెక్స్ నిల్వలు!




**ముంబయి, జనవరి 24:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 14 బిలియన్ డాలర్లుపెరిగాయి. ఈనెల 16వ తేదీతో ముగిసిన వారానికి సంబంధించిన డేటాను రిజర్వుబ్యాంకు విడుదలచేసింది. అంతకుముందువారంలో నిల్వలు 392మిలియన్ డాలర్లుపెరిగి 687 బిలియన్ డాలర్లకు చేరాయి. మొత్తంగా రిజర్వులు 701.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా 9.6 బిలియన్ డాలర్లుపెరిగి 560 బిలియన్ డాలర్లకు చేరాయి. అదనంగా బంగారం నిల్వలు కూడా 4.6 బిలియన్ డాలర్లుపెరిగాయి. మొత్తం విదేశీ కరెన్సీ కిట్టీలో గడచిన 13 వారాలతోపోలిస్తే గరిష్టంగా ఉన్నాయి. భారత ఫారెక్స్ నిల్వలు 2024 సెప్టెంబరులో ఒక్కసారి 705 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆర్థిక వ్యవస్థపరంగా తన నెలవారీ జనవరి నివేదికలో ఆర్బీఐ భారత విదేశీ కరెన్సీ నిల్వలు శ్రేయోదాయక స్థాయిలోనే ఉన్నాయని, 11 నెలలవరకూ దిగుమతులకు ఇబ్బందులు ఉండవని, అంతేకాకుండా 92శాతం బాహ్యరుణాల వాటాకు సమానంగా నిల్వలున్నట్లు వెల్లడించింది. 2025-26లో ఇప్పటివరకూ భారత విదేశీ కరెన్సీ నిల్వలు ఆరు బిలియన్ డాలర్లు పెరిగాయి. రిజర్వుబ్యాంకు డాలర్ల విక్రయం బాడ్ల విక్రయాలు వంటి వాటివల్లనే 10 బిలియన్ డాలర్లవరకూ పెరిగాయని తేల్చింది. బంగారం ధరలు కూడా 7,3శాతంపెరిగి ఔన్స్ ఒక్కింటికి 4933 డాలర్లుగా నడిచింది. నవంబరు చివరినాటికి డాలర్ల స్థాయిలో కొంతమేర కొరత కనిపించింది. 66.04 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ మొత్తంలో 18.8 బిలియన్ డాలర్లు ఒకనెల కాంట్రాక్టులు, 16.8 బిలియన్ డాలర్లు ఒకటినుంచి మూడు నెలల వ్యవధిలోనివి, 2.1 బిలియన్ డాలర్లు మూడునెలలు లేదా ఏడాది వ్యవది ఉన్నవి ఉన్నాయి. మిగిలిన 28 బిలియన్ డాలర్లు ఏడాదికిమించి కాలపరిమితి తీరితే చెల్లించాల్సి ఉంటుంది. ఇక స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ కూడా 35 మిలియన్ డాలర్లు తగ్గి 18,7 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్ వద్ద భారత రిజ్వుస్థాయి 73 మిలియన్ డాలర్లు తగ్గి 4.6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ విశదీకరించింది.

# కోటక్ బ్యాంకు నికరలాభం రూ.4924కోట్లు




**ముంబయి,జనవరి 24:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు మూడోత్రైమాసికంలో నికరలాభాలు ఐదుశాతం పెంచుకోగలిగింది. డిసెంబరు త్రైమాసికంలో రూ.4924 కోట్లు నికరలాభం ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. నికరవడ్డీ ఆదాయం, ఇతర వడ్డీయేతర ఆదాయాలు కూడా స్వల్పవృద్ధిని నమోదుచేసాయి. క్రమానుగతంగా చూస్తే బ్యాంకు నికరలాభం ఆరుశాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం ఐదుశాతం పెరిగి 7565 కోట్లకు చేరితే స్థూల అడ్వాన్సులు 15శాతం పెరిగాయి. వార్షికవృద్ధితో చూస్తే నాలుగుశాతం పెరిగి 4.99 లక్షలకోట్లకు చేరాయి. ఇతర రాబడులు 8శాతంపెరిగి 2838 కోట్లకు చేరాయి. నిరకవడ్డీ మార్జిన్ 4.54శాతంగా ఉంది. నిమ్‌గా పిలిచే ఈ అంశం 39 బేసిస్ పాయింట్లు తగ్గింది. మూడో త్రైమాసికంలో రూ.810 కోట్లు కేటాయింపులున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజాగాచూస్తే బ్యాంకు 1605 కోట్లు స్లిప్పేజి ఉన్నట్లు వెల్లడించింది. స్థూల నిరర్ధక ఆస్తులు 1.30శాతం ఉంటే నికర నిరర్ధక ఆస్థులు మొత్తం అడ్వాన్సుల్లో 0.31శాతం ఉన్నాయి. బ్యాంకు నికర అడ్వాన్సులు 16శాతంపెరిగి 4.80 లక్షలకోట్లకు చేరాయి. బ్యాంకు కన్స్యూమర్ బ్యాంకింగ్ పోర్టుఫోలియోలో స్థిరాస్థి తనఖా రుణాలు 18శాతం పెరిగాయి. 1.44 లక్షలకోట్లకు చేరాయి. క్రెడిట్‌కార్డు విభాగం 13శాతం తగ్గాయి. కమర్షియల్ బ్యాంకింగ్ విభాగంలో ఏడుశాతం ఉంది. 1.02 లక్షలకోట్లుగా ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది. ఇక హోల్‌సేల్ బ్యాంకింగ్ పోర్టుఫోలియో 17శాతం వృద్ధికనిపించింది. 1.52 లక్షలకోట్ల రూపాయలుగా ఉందని బ్యాంకు ప్రకటించింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు రూ.5.42 లక్షలకోట్లుగా ఉన్నాయి. సగటు డిపాజిట్లు 5.26 లక్షలకోట్లకు పెరిగాయి. వార్షికవృద్ధి 15శాతం ఉందని తెలిపింది. కాసా రేషియో కూడా 41.3శాతంగా ఉంది. బ్యాంకు నిధుల వ్యయం 4.54శాతంగా ఉంది. క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తికూడా 88.6శాతంగా ఉంది. బ్యాంకు రూ.15 వేలకోట్లను ఎన్సీడీరూపంలో సమీకరించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని వెల్లడించింది.

## 12 కంపెనీల ఐపిఒలకు
# సెబీ అనుమతులు




**ముంబయి, జనవరి 24:** స్టాక్ మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబీ వారాంతంలోనే 12 ఐపిఒలు జారీచేసేందుకు కంపెనీలకు అనుమతి నిచ్చింది. హెల్లా ఇన్‌ఫ్రా మార్కెట్‌కూడా వీటిలో ఉంది. పర్పుల్ స్టైల్‌ల్యాబ్స్, జైజగదాంబ, యుకెబి ఎలాక్ట్రానిక్స్, సిఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్, ట్రాన్స్‌లైన్ టెక్నాలజీస్, మెడికాప్ హెల్త్‌కేర్, ఓ స్వాల్ కేబుల్స్, బివిజి ఇండియా, సాయి పేరేంటరల్స్, కమ్‌టెల్ నెట్‌వర్క్స్, సిఫి ఇన్ఫినిట్ స్పేసెస్ వంటివి ఉన్నాయి. ఈ 12 కంపెనీలు సెబీ వద్ద గత ఏడాది జూన్, అక్టోబరు నెలల్లోనే డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసాయి. సెబీ పరిశీలన తర్వాత జనవరి 19 నుంచి 23 మధ్యలోనే అనుమతులు జారీచేసింది. పబ్లిక్ ఇష్యూలకు అనుమతులు జారీచేసింది. టైగర్ గ్లోబల్ మద్దతున్న హెల్లా ఇన్‌ఫ్రా మార్కెట్ రూ.4500 నుంచి 5500 కోట్లు సమీకరించేం దుకు నిర్ణయించింది. సిఫి ఇన్ఫినిట్ స్పేసెస్ రూ.2500 కోట్లు, ఒఎఫ్ఎస్‌లో 1200 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. పర్పుల్‌స్టైల్ ల్యాబ్స్ రూ.660 కోట్లు, యుకెబి ఎలక్ట్రానిక్స్ 400 కోట్లు, ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా మరో రూ.400 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించాయి. ఓస్వాల్‌కేబుల్స్ రూ.300 కోట్లు రాబట్టుకునేయత్నాలు ప్రారంభించింది. తర్వాత 2.22 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్‌ఫర్‌సేల్‌కూడా ఉంది. అదేవిధంగా బివిజి ఇండియా ఐపిఒ రూ.300 కోట్లు, ఆఫర్‌ఫర్‌సేల్‌లో 2.85 కోట్ల ఈక్విటీషేర్లు విక్రయిస్తోంది. కామ్‌టెల్ నెట్‌వర్క్స్ కూడా రూ.900 కోట్ల పబ్లిక్ ఇష్యూక వస్తోంది. తాజా ఇష్యూతో రూ.150 కోట్లు,ఒఎఫ్ఎస్‌ద్వారా రూ.750 కోట్లు సమీకరిస్తుంది. అలాగే సీఎంఆర్‌గ్రీన్ టెక్నాలజీస్ ఐపిఒద్వారా రూ.4.28కోట్ల ఈక్విటీషేర్లను లిస్టింగ్‌చేస్తోంది.




## అల్ట్రాటెక్ నికరలాభం
# రూ.1729.44కోట్లు

**ముంబయి, జనవరి 24:** అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ మూడోత్రైమాసికంలో నికరలాభం 1729.44కోట్లు ఆర్జించింది. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో 1363.44కోట్లు ఆర్జించిన సంస్థ ఈ సారిభారీగా పెంచుకోగలిగింది. లావాదేవీల ద్వారా రాబడులు రూ.21,829.68 కోట్లు ఆర్జించింది. అదే గత ఏడాది ఇదేకాలంలో 17,778.83 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది మూడు, తొమ్మిది నెలల కాలంలో కూడా భారీ వృద్ధిని నమోదుచేసింది. ఇండియా సిమెంట్స్, బిర్లావైట్ వాల్‌కేర్; రాస్ అల్‌ఖైమా, యుఎఇ కేంద్రంగా ఉన్న రాక్‌డబ్ల్యుసిటి కంపెనీలను ఆర్జించడంతో ఆర్థికపరిపుష్టికూడా పెరిగింది. ఇక కేరళశోరామ్ ఇండస్ట్రీస్ విలీనం కూడా 2025 మార్చి ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చింది.

సమిష్టి రాబడులపరంగా డిసెంబరు త్రైమాసికంలో 21,965.26 కోట్లుగా ఉన్నాయి. అమ్మకాలు కూడా 15శాతం పెరిగి 33.85శాతంపెరిగాయి. గ్రేసిమెంట్ ఉత్పత్తి 36.37 మిలియన్ టన్నులుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో 15.4శాతంపెరిగింది.

కెపాసిటీ వినియోగం కూడా ఐదుశాతంపెరిగి 77శాతంగా ఉంది. రెడిమిక్స్ కాంక్రీట్ 26శాతంపెరిగి 1848 కోట్ల రాబడులు తెచ్చింది. రెడిమిక్స్‌వాటా సిమెంట్ విభాగంపరంగద 3శాతం వాటాతో ఉంటుంది. అల్ట్రాటెక్ నిర్వహణ లాభం ప్రతి మెట్రిక్ టన్నుకు 140 రూపాయలు పెరిగింది. త్రైమాసికం వారీగా 1051కి చేరినట్లు కంపెనీ ప్రకటించింది. అమ్మకాలు మొత్తంగా 2.59 మిలియన్ టన్నులు ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాదికంటే 25శాతంపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ మూలధన వ్యయం కింద 2357 కోట్లు వెచ్చించినట్లు వివరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, 7Pratipadu, Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534101. Telefax: 08818-220791, 225046, RNI?No. ARTEL 2004/13724 Editer: "Damerla Saibaba responsible for selection of new under the PRB Act. Read: No H/SD/337/12-14. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం కూడా సమాజ సేవే

## -చీపురు పట్టిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: జనవరి 24, 2026. తడి చెత్త – పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం కూడా సమాజ సేవే అని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం పట్టణం 39 వ వార్డు దుర్గాపురం బి.వి.రాజు మున్సిపల్ స్కూల్ వద్ద స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన సోర్స్.. రిసోర్స్ వస్తు ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తిలకించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చెత్త విభజన అనేది పరిశుభ్రతలో కీలకమైన అంశం అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం కూడా మహిళలు సమాజ సేవ చేసినట్లేనని ప్రకటించారు. తడి చెత్తను ఇంట్లోనే వర్మీ కంపోస్ట్ గా రూపొందించి పూల, కూరగాయల మొక్కలకు వినియోగించి ఆర్థిక లాభాన్ని పొందవచ్చు అన్నారు. అలాగే ప్లాస్టిక్, మెటల్, రబ్బరు వంటివి వేరు చేసి మున్సిపల్, పంచాయతీ సిబ్బందికి అందజేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని, తద్వారా డంపింగ్ ఇబ్బంది కూడా చాలా వరకు తగ్గుతుందని సూచించారు. మహిళలందరూ తప్పకుండా చదువుకోవాలని, సమాజంలో అనేక రకాలైన మోసాలు జరుగుతున్నాయని వీటన్నింటి నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. నాగరిక సమాజంలో, ముఖ్యంగా పశ్చిమగోదావరి వంటి అభివృద్ధి చెందని జిల్లాలో బహిరంగ మలమూత్ర విసర్జన హేయమైన చర్యగా అభివర్ణించారు. పురుషులు బహిరంగ మూత్ర విసర్జన వలన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించాలని మహిళలను గౌరవిస్తూ ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన కారణంగా భూమి, నీరు, గాలి అన్ని కలుషితమై అనేక రోగాలకు కారణం అవుతున్నాయని, దీనిపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. మన ఇల్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, మనతోపాటు మన వీధి, మన ఊరు ఉంచుకోవడం కూడా అభివృద్ధికి సూచిక అన్నారు. అప్పుడే మన కుటుంబంతో



పాటు సమాజానికి కూడా మేలు చేసిన వారం అవుతాం అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా చీపురు పట్టి పారిశుధ్య కార్మికులతో కలిసి వీధులను శుభ్రపరిచారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసర పరిసరాల పరిశుభ్రతపై జిల్లా కలెక్టర్ తో సహా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్టీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సోమశేఖర్, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఆక్వా రైతులు అప్సడా రిజిస్ట్రేషన్లను

## నూరు శాతం పూర్తి చేయాలి

ఉండి జనవరి 24 ప్రభాతవార్త : ఆక్వా రైతులందరూ నిర్ణీత గడువులోగా అప్సడా రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడా నాగరాణి కోరారు. ఉండి ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఉండి మండల పరిధిలో జరుగుచున్న అప్సడా రిజిస్ట్రేషన్ల పురోగతిపై సంబంధిత సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అప్సడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోపుగా నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కార చర్యలు తీసుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉండి మండలంలో 14,475.19 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు జరుగుతున్నదని, ఇప్పటివరకు 10,582.92 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన రైతులు అప్సడా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకోవడం జరిగింది అన్నారు. మిగిలిన 3,892.22 ఎకరాల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ల



ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఫిషరీస్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో ఎంపీడీవో ఎంవిఎస్ఎస్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి సి వి ఎస్ ఎస్ రెడ్డి, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు అధికారి కే.గోపాలకృష్ణ, సెక్రటరీ సిహెచ్ అనిల్, ఫిషరీస్ అసిస్టెంట్ టి.భారతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రహదారి భద్రత... మన అందరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, జనవరి 24 ప్రభాత వార్త: జాతీయ రహదారి భద్రత మహోత్సవం 2026 సందర్భంగా శనివారం భీమవరం పాత బస్టాండ్ వద్ద నుండి జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలతో నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని శనివారం జిల్లా కలెక్టర్ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ థాన్ ర్యాలీలో అడిషనల్ ఎస్పీ వి.బీమారావు, జిల్లా రవాణా శాఖ అధికారి కె.ఎస్.ఎం.వి కృష్ణారావు, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపేటప్పుడు అత్యంత అప్రమత్తతతో ఉండాలన్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో 86 మంది చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఒక కుటుంబంలో వ్యక్తి చనిపోతే ఆ



కుటుంబానికి తీరని నష్టమన్నారు. రోడ్డు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు, ముఖ్యంగా యువతకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. పాత బస్టాండ్ నుండి ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు ర్యాలీ చేరుకున్న అనంతరం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హై ఎండ్ టెక్నాలజీతో రూపొందించిన హెల్మెట్ పరిశీలించి, పని చేయు విధానాన్ని డెమో ద్వారా వివరించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. రోడ్ భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లకు కళ్ళజోళ్ళు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ కె. ఎస్ ఎం వి కృష్ణ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.ఎస్.యన్ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఎస్ వి వి సత్యనారాయణ, పీ.నరేంద్ర బాబు, ఏ సత్య ఫణి తేజ, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం, జనవరి 24 ప్రభాత వార్త: జాయింట్ కలెక్టర్ కుమార్ రెడ్డి శనివారం మార్చి నెలలో పట్టాదార్ పాస్ సచివాలయం సిబ్బందితో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతూ మార్చి నెలలో 12 గ్రామాలలో పట్టాదార్ చేయాలన్నారు. ఈ సందర్భంగా 12 గ్రామాలలో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. పి జి ఆర్ ఎస్, రీ పరిష్కరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు సమస్యలపై దరఖాస్తులు తీసుకొని, సంబంధించిన రైతుకు తెలియజేసి వారి సమ్మతితో పట్టాదారు పాస్



ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ పుస్తకాల పంపిణీ ప్రక్రియపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం కొనసాగుతున్న పనుల తీరును గ్రామాల వారీగా సర్వే గ్రామసభలలో వచ్చిన ఫిర్యాదులను చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతును కలిసి వారి సమస్యలను పరిష్కరించి, సంబంధిత సమాచారాన్ని పుస్తకం అందించాలన్నారు. తహసిల్దార్లు ఆయా గ్రామాలలో రోజంతా ఉండి రైతుల సమస్యలను తెలుసుకుంటే సత్వరమే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణలో చిన్న తప్పు కూడా దొరలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల నుండి సమాచారం సేకరణ, సమస్యల పరిష్కారం, డేటా నవీకరణ, పాస్ పుస్తకాల ముద్రణ వంటి అంశాలపై ఆర్డీవోలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారించుకోండి

## - ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

చాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతి ఒక్క పేదవారు సద్వినియోగం చేసుకోవాలని చాట్రాయి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం శనివారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గంలో నాలుగు మండలాలు నుండి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికార్ల దృష్టికి తీసుకువచ్చి అక్కడికక్కడే పరిష్కరించారు. కొన్ని అర్జీలు క్షేత్రస్థాయిలోకి అధికారులు వెళ్ళి పరిశీలించి పరిష్కారం చూపాలని, జఠిలమైన సమస్యలు ఏమైనా ఉంటే నాదృష్టికి తీసుకురావాలని అధికార్లుకు ఆదేశించారు. ఈ సంధర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి



ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలనలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత ముఖ్యమనిచెప్పారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజా ప్రజాదర్బార్ లు నిర్వహించి రికార్డుస్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని మండలాలు తహశీల్దార్ల కార్యాలయంలో పిజిఆర్ యస్ ద్వారా అర్జీలు తీసుకుని పరిష్కారాలు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో పిజిఆర్ యస్ కార్యక్రమంతో పాటు అన్ని మండలాలలో రెవిన్యూ క్లినిక్ లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యత తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోతహశీల్దారు జి.బద్రు, యంపిడివో లు పి.ఏసుబాబు, బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖలు అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు మందపాటి బసవరెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, మరిడి చిట్టిబాబు, ప్రజాప్రతినిధులు మండల ప్రముఖులు, కూటమి నాయకులు, నియోజకవర్గంలో వివిధ మండలాలు నుండి ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తణుకులో డ్రైవర్స్ డే.

తణుకు, జనవరి 24 (ప్రభాత వార్త) డ్రైవర్స్ డే సందర్భంగా తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల డ్రైవర్స్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా గ్యారేజ్ గేట్ నుండి వెంకటేశ్వర దియటర్ సెంటర్ వరకు థాంక్ యు డ్రైవర్ , హ్యాపీ హ్యాపీ డ్రైవర్స్ డే, అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. బస్సు స్టాండ్ లోని బస్సు డ్రైవర్ లకు, ఆటో స్టాండ్ లోని ఆటో డ్రైవర్ లకు, రహదారి పై వెళు తున్న మినీ వాన్, లారీ డ్రైవర్ లకు 5 స్టార్ చాకలేట్, గులాబీ అందించి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ ర్యాలీ లో సూపర్



వైజర్స్,యూనియన్ నాయకులు, గారేజ్ సిబ్బంది, డ్రైవర్స్, కండక్టర్ లు పాల్గొన్నారు.

# పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి- కేతా గోపాలన్,

పెనుమంట్ర, జనవరి 24, ప్రభాతవార్త: పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని రైతుల సంఘం జిల్లా నాయకులు కేతాగోపాలన్ అన్నారు. శనివారం మండల కేంద్రం పెనుమంట్ర సూర్యారావుపేట( వెలమ పేట) ఉపాధి హామీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పాత ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని తీసుకురావడానికి అనేక కారణాలు ఉన్నాయని దీనివలన కార్మికులకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. అలాగే కార్మికులకి కావలసినప్పుడు పని దొరకదని కార్పొరేట్ కంపెనీలకి కారు చౌకగా కార్మికుల్ని అప్పగించడానికి ఈ చట్టం ఉద్దేశం కావచ్చునని అన్నారు. అలాగే రెండు పూటలా మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని దీనిపై ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే సుబ్బరాజు, ఆదిరెడ్డి సన్యాసిరావు, వెంకట నారాయణమూర్తి, చందర్రావు, వెంకటరాజు, దుర్గారావు, చెంచమ్మ, దానమ్మ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, బుచ్చన్న, ఇసుకపల్లి చిన్న సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ఉండి జనవరి 24 ప్రభాతవార్త : పబ్లిక్ పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాందోళన రూపుమాపి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పై వందరోజుల కార్యాచరణపై డిప్యూటీ ఎంఈఓ, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు, ఒకేషనల్ టీచర్లతో శనివారం ఉండి జిల్లా పరిషత్ పాఠశాల స్వామి వివేకానంద సమావేశ మందిరం నందు నిర్వహించిన సబ్జెక్టు టీచర్స్ కాంప్లెక్స్ సమావేశంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి నెలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న దృష్ట్యా విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రస్తుత ప్రగతి, విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టులలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మోడల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ముఖ్యంగా బాలికలు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలన్నారు. కొంతమంది విద్యార్థులకు పరీక్షలపై భయం ఉంటుందని, అటువంటి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేందుకు మానసికంగా సంసిద్ధత చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత శాతం ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్న పదవ తరగతి ఉత్తీర్ణతపై ఆధారపడి ఉంటుందని, పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు పాసైన అనంతరం ఇంటర్మీడియట్ మాత్రమే కాకుండా ఐటిఐ, ఎలక్ట్రికల్, ఏఎన్ఎం కోర్సులు చేయడం ద్వారా మంచి ఉపాధి పొందవచ్చు అన్నారు. దీనికి పునాది 10వ తరగతి ఉత్తీర్ణత పై ఆధారపడి ఉంటుందన్నారు. స్థానిక శాసనసభ్యులు చొరవతో ఉండి జిల్లా పరిషత్ పాఠశాలకు మెరుగైన వసతులను కల్పించడం జరిగిందని, కానీ విద్యా ప్రమాణాలలో జిల్లాలో వెనుకబడి ఉండడం కనిపిస్తుందన్నారు. ఉపాధ్యాయులు శక్తివంతన లేకుండా విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేయాలన్నారు. స్థానిక నాయకులను ఆహ్వానించి వారు పిల్లలతో మమేకమై విద్య వలన కలిగే ఉపయోగాలను, చదువుపై శ్రద్ధను పెంపొందించేలా ప్రోత్సాహానికి సమావేశాలను నిర్వహించాలని సూచించారు. పెద్ద పుల్లేరు గ్రామంలో ముగ్గురు పిల్లలను బడికి పంపకుండా వారి తండ్రి నిర్లక్ష్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు ఉందని, వెంటనే సంబంధిత వ్యక్తికి నోటీసుజారీ చేసి ఆ పిల్లలను బడిలో గాని, వసతి గృహంలో గాని ఉంచి చదువు కొనసాగించేలా చూడాలని ఎంపిడీవోను ఆదేశించారు. ముగ్గురిలో ఒక పాప పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉందని ఆ పాప కచ్చితంగా పరీక్షలు పాస్ అయ్యేలా విద్యా బోధన చేయాలని ఆ పాఠశాల హెచ్ఎం ను ఆదేశించారు. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యను అందిస్తున్నాయని రానున్న విద్యా సంవత్సరం నుండి ఆరో తరగతి నుండి ఒకేషనల్ కోర్సులు కూడా ప్రారంభించడం జరుగుతుందని,



విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి ఆరో తరగతి నుండి ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారు గమనించి ఆ సబ్జెక్టు నందు ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పదవ తరగతి ఉత్తీర్ణతలో అడ్డంకులు ఉండవని సూచించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాలోని ఎంఈఓ లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు కార్యాచరణ అమలుపై తీసుకుంటున్న చర్యలు, విద్యా ప్రమాణాలు పై మండలాల వారీగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉండి జెడ్పీ స్కూల్ హెచ్ఎం వై.రామలక్ష్మి, ఎంఈఓలు వన్ అండ్ టు, ఉండి మండలంలోని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్......

పాలకొల్లు జనవరి 24 ప్రభాతవార్త: పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాడని రాష్ట్ర జలవనర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు. వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు. కనీసం బ్యాంకు నుంచి లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణం సొమ్మును మిగిలిన ఇళ్ళు పూర్తయ్యేందుకు కూడా ఖర్చు చేయని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులను మోసగించిందన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి అందరికీ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, అందులో భాగంగా పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన



అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని మరో 20 ఏళ్ళు ఉండేలా ఆశీర్వదించండని మంత్రి ప్రజలను కోరారు. ముందుగా పాలకొల్లులో రూ కోట్లతో శరవేగంగా జరుగుతున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, టిడ్కో గృహాలు, టిడ్కో గృహాల కాలనీ వద్ద నరసాపురం ప్రధాన కాలవపై వంతెన నిర్మాణం, పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనం, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, కూటమి నాయకులు పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన్నబాబు, తులా రామలింగేశ్వర రావు, జక్కంపూడి కుమార్, వల్లభు శ్రీనివాస్, పొట్నూరు శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, విన్నకోట గోపి, మండేల రాంప్రసాద్, ముప్పిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం

కైకలూరు జనవరి 24 (ప్రభాతవార్త) : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు.కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అడప కేదారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కైకలూరు తాసిల్దార్ రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ "ఓటు తూటా "వంటిదని దానిని సరియైన పద్ధతిలో ఉపయోగించినప్పుడు ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అడప కేదారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును నిజాయితీపరులైన వ్యక్తికి వేసి సరియైన ప్రజాప్రతినిదులను ఎన్నుకోవాలని కోరారు. కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వీర్రాజు గారు ప్రసంగిస్తూ ఓటు యొక్క ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బట్టు వేదాంతం, డాక్టర్ పి విజయ్ కుమార్,గఫర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

పోడూరు, జనవరి 24,ప్రభాత వార్త:: పాలకొల్లు ప్రాజెక్టు పరిధిలోని పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో శనివారం జడ్పీపీ హైస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకునే జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికల సంరక్షణ, విద్య, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని



పేర్కొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



చింతలపూడి.. ప్రభాత వార్త: చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిత్యజీవితంలో పాటించాల్సిన బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు స్వచ్ఛత అలవాట్లను తమ కుటుంబాలు, సమాజంలో విస్తరించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.వి.ఆర్ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల సంరక్షణపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు సిపిఎం జిల్లా విస్తృత సమావేశం

భీమవరం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా విస్తృత సమావేశం మెంటేవారితోట సుందరయ్య భవనంలో ఆదివారం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి.గోపాలన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదే వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాశం జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రోడ్లు, ఇళ్ళు ,ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ కాలనీల్లో త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్, విద్య వంటి సమస్యలు, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడం, ఉపాధిహామీ చట్టం రద్దుతో గ్రామీణ పేదలకు జరిగేనష్టం, సామాజిక న్యాయానికి కలిగే విఘాతం, మోడి నిరంకుశంగా కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ , వాటివల్ల కార్మికులకు జరిగే నష్టాలు, విద్యుత్ చట్టాల్లో మార్పువల్ల ప్రజలపై పడే అదనపు భారాలు, మినీ అణువిద్యుత్




ప్లాంట్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎదురయ్యే సమస్యలు వంటి వాటిపై ఈ సమావేశం చర్చిస్తుందన్నారు. ఈ సమాశానికి సిపిఎం పార్టీ అన్నిమండల, పట్టణ కమిటీల కార్యదర్శులు, కన్వీనర్లు, జిల్లా కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్తలు హాజరౌతారని ప్రకటన ద్వారా తెలియజేశారు.

## విశేష సంఖ్యలో వెంకటేశ్వర స్వామి పూజలు జరిపించుకున్న భక్తులు

జంగారెడ్డిగూడెం జనవరి 24( ప్రభాతవార్త): గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ,తోమాల సేవ, ఆరాధన, తీర్థప్రసాద గోష్టి, బాల భోగ నివేదన, అనంతరం భక్తులు శ్రీ స్వామివారి విశేషమైన అలంకారంలో భక్తులకి దర్శనమిచ్చారు ఈరోజు ఉదయం 6 00గం నుండి భక్తులు గిరి ప్రదక్షిణ కంకణ దారంతో కాలినడకపై ఏడుకొండలు ప్రదక్షిణ చేసి కొండపైకి కాలినడకన గోవింద నామ స్మరణతో కొండపైకిచేరి శ్రీ స్వామివారిని ప్రత్యేక దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకుని మొక్కుబడుళ్లు చెల్లించుకుని శ్రీ స్వామి వారు ఉచిత అన్నప్రసాద వితరణ గావించినారు ఈరోజు ఉచిత అన్నదాతలుగా పెనుగొండ వాస్తవ్యులు బడేటి వీర బ్రహ్మం(గూవీజ చైర్మన్) నాగలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అన్నదాతలుగా వ్యవహరించారు వీరికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు శ్రీ స్వామివారి వేద ఆశీస్సులు శ్రీ స్వామివారి చిత్రపటాలు శ్రీ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు.

పారిజాత గిరిలో 25 1 2026 ఆదివారం రథసప్తమి వేడుకలు

నేడు రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామివారి



ఆలయములో ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు సూర్యప్రభ వాహన సేవ 10 గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారి పుష్కరిణిలో కోనేరులో సుదర్శన పెరుమాళ్ళ చక్రస్థానం వైభవం గా నిర్వహించడం జరుగుతుంది అనంతరం అన్నప్రసాధ వితరణ జరుగుతుంది అని ఈవో, ఆలయధర్మకర్తలమండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ తెలిపారు

ఈరోజు ఆలయం ఒక రోజు పూజా టిక్కెట్ల ద్వారా ప్రసాదాల ద్వారా అన్నదానం విరాళాల ద్వారా మొత్తం 90,666/రూపాయలు ఆదాయం వచ్చినట్లు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, అన్నప్రగడ వీర రాఘవరావు,కన్నా కృష్ణ కొప్పుల నాగ సురేంద్ర ఆరేపల్లి నాని, ప్రియాంక, దివ్య ప్రసన్న, దండు భవాని, ప్రసాద్, శ్రీనివాస్ కుమారి, పాల్గొన్నారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు

## కొయ్యలగూడెం మండలంలో
## మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సుడిగాలి పర్యటన

కొయ్యలగూడెం జనవరి 24( ప్రభాతవార్త ): పోలవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జ్ తెల్లం బాలరాజు కొయ్యలగూడెం మండలంలో సుడిగాలి ప్రకటన కొయ్యలగూడెం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామాంజనేయులు వాళ్ళ అబ్బాయి చనిపోయిన విషయం తెలుసుకొని పరామర్శించారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త హనుమంతు యాక్సిడెంట్ అయిందని విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు అదేవిధంగా మరొక కార్యకర్తకు కాలు ఇదిగిందని ఇంటికి వెళ్లి పరామర్శించారు మరియు కుంట్లగూడెం గ్రామంలో గత కొద్ది రోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుబ్బారావు గారు చనిపోయారని ఆ విషయం తెలుసుకుని ఆయన చిత్రపటానికి పూలదండ వేసి మౌనం పాటించారు మరియు కార్యక్రమంలో భాగంగా కొయ్యలగూడెం



మండలం ఎంపీపీ గంజ మాల రామారావు రాష్ట్ర నాయకులు గంటా శ్రీను కొయ్యలగూడెం మండలం పార్టీ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి గంగరాజు కొయ్యలగూడెం టౌన్ పేషంట్ నూకల రాము పోలవరం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ కొయ్యలగూడెం మండలం వాణిజ్యభాగం అధ్యక్షుడు బుజ్జిబాబు కొయ్యలగూడెం మండలం యూత్ ప్రెసిడెంట్ రాంబాబు మరియు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# పేదలకు ఆహారం పంపిణీ.

అత్తిలి/ ఇరగవరం జనవరి 24 ( ప్రభాత వార్త): ఇరగవరం మండలం రేలంగి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ కార్యక్రమం కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి వద్ద పేదలకు ఆహారాన్ని అందజేశారు. లైన్స్ జోనల్ చైర్పర్సన్ పట్నాలవెంకటేశ్వరరావు సహాయంతో పేదలకు రెండు కిలోలు వంతు న బియ్యాన్ని పంపిణీ చేశారు. క్లబ్ కార్యదర్శి చేగుండి హరిబాబు కోశాధికారి ఆర్ ఆర్ రాజు, సోషల్ మీడియా జిల్లా చైర్ పర్సన్ యాతం రాంబాబు, రామారావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.

అత్తిలి - జనవరి 24( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోని వరాల వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తుల సహకారంతో గోవింద నామాలను పఠించారు భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు.అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.



# ఆ గ్రామం ఆదర్శం... రహదారే అధ్వానం

వేలేరుపాడు, జనవరి 24, ప్రభాత వార్త : పలువురు మెచ్చిన ఊరు, నలుగురికి నచ్చిన ఊరు, ఆదర్శంగా నిలుస్తున్న గ్రామస్తులు, చెడు వ్యసనాలకు దూరంగా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పండగలు నిర్వహిస్తున్న నేటితరం యువత. ఎస్పై నవీన్ కుమార్ మెచ్చిన ఊరు పాతపూచిరాల. అలాంటి ఊరికి రహదారి సమస్య, పోలవరం పునరావాస సమస్య వెంటాడుతొంది, ఆదర్శ గ్రామంగా నిలవబడె పాత పూచిరాలకు అధికారులు చొరవ చూపి ఆదర్శంగా నిలబడాలనేదే గ్రామస్తుల కోరిక.

సంస్కృతి సంప్రదాయాలు :
సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పాతపూచీరాల యువత చేయి చేయి కలిపి సంక్రాంతి సంబరాలతోపాటు మరే ఇతర కార్యక్రమాలైనా సాంప్రదాయ బద్ధంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలాగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేకమంది మన్ననలను పొందుతున్నారు.

రహదారి సమస్య : కొన్నేళ్లుగా గ్రామంలోని రహదారి అధ్వానంగా మారడంతో స్కూలుకు వెళ్లే చిన్నారుల నుండి ఊరిలో అడుగుపెట్టే బంధువు వరకు ప్రతి ఒక్కళ్ళు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు, ఆదర్శ గ్రామంగా పిలవబడే పాత పూచిరాల రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుచున్నారు.



పోలవరం పరిహారం మరో సమస్య : రాడార్ సర్వే మూలంగా మొదటిగా నష్టపోయింది మాత్రం పాతపూచిరాల గ్రామస్తులే అనడంలో అతిశయోక్తి కాదు, వాగుకు ఆనుకొని గ్రామం ఉండటంతో వాగు పొంగిన గోదావరి పోటేసినా మొదటిగా నష్టపోయేది మాత్రం ఈ గ్రామస్తులే అలాంటి గ్రామాన్ని మొదటి కాంటూరులో కలిపి పరిహారంతో పాటు పునరావాసం కల్పించాలని గ్రామస్తులు కోరుచున్నారు. చైతన్యవంతంగా ముందుకు అడుగులు వేస్తున్న

## నేడే వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణ



చాట్రాయి, జనవరి 24,ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఆదివారం సాయంత్రం జరగనున్నట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పర్సా చెన్నారావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య, నూజివీడు మాజీ శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి తదితర ప్రముఖులు హాజరవనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఘనంగా కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలు




ఛాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త : సామాజిక న్యాయ పోరాట యోధుడు, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, భారత రత్న కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలు చాట్రాయి లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఏలూరు జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి ఆదిమూలం నాగమోహన్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కర్పూరీ ఠాకూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమోహన్ శర్మ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో వెనుకబడిన, దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు కర్పూరీ ఠాకూర్ అని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి కేంద్రంలోని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సామాన్య కుటుంబంలో పుట్టి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ఇజ్జగిరి నరసింహ రావు, ఆదిములం హేమంత్,బొర్రా శేఖర్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని కర్పూరీ ఠాకూర్ నివాళులర్పించారు.

## కారు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



చాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త : చాట్రాయి మండలం మంకొల్లు గ్రామం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన చాగంటి నరసింహారావు, భార్య ఝాన్సీరాణిలు ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్లి వస్తుండగా కారు టైరు పేలడంతో ప్రమాదం జరిగింది. కారు ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీ కొట్టడంతో కారులో ఉన్న ఇరువురికి గాయాలు కాగా విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం కుటుంబీకులు తీసుకొని వెళ్లారు.

## సూర్యనారాయణమూర్తి జన్మదిన వేడుకలు.



అత్తిలి,జనవరి 24( ప్రభాత వార్త )బల్లిపాడు మదన గోపాల్ మోడల్ స్కూల్ లో సూర్యనారాయణమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా గురువు బండి శ్రీ నివాస వర ప్రసాద్ విద్యార్థుల చే సూర్య నమస్కార అభ్యాసన కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడి కృపాకటాక్షాలతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. యోగా గురువు శ్రీనివాస్ ను దుశ్శాలువతో సత్కరించారు. ప్రిన్సిపాల్ ఎన్.అనిత ,వైస్ ప్రిన్సిపాల్ టి.గీతా భారతి,హెచ్.ఎమ్.బాడిగ నాగేశ్వరరావు,ఇన్ చార్జ్ ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్య ఒక్కటే మనిషికి వజ్రాయుధం - పొత్తూరి రామరాజు

నరసాపురం జనవరి 24 ప్రభాతవార్త :నరసాపురం పట్టణంలోని 25 వ వార్డు ఉన్న మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఈరోజు ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డే దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ జోనల్ సెక్రెటరీ తాడివాడ రమేష్ ఆధ్వర్యంలో, స్కూల్ కరెస్పాండెంట్ సెక్రెటరీ గణపతి అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ విధంగా మాట్లాడారు విద్య మానవ జీవితానికి పునాది. ఇది వ్యక్తిగత అభివృద్ధి, జ్ఞానాన్ని పెంపొందించడం, మరియు సామాజిక-ఆర్థిక సాధికారతకు కీలక సాధన మన్నారు విద్య విమర్శనాత్మక ఆలోచనను పెంచి, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడు ఉ ందని ఇది పేదరికాన్ని తగ్గించి, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తూ దేశాభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు విద్య మనిషిలో దాగి ఉన్న అంతర-జ్ఞానాన్ని వెలికితీసి, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుంది. విద్య యొక్క లక్ష్యం వాస్తవాల జ్ఞానం కాదు, విలువల జ్ఞానం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం రామరాజు ని ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికారిక కన్వీనర్ నాగిడి రాంబాబు నరసాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొంగ పద్మారావు ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు. దొంగ మురళి నరసాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు. మావూరి ఆనంద్ ఐ టి డి పి పట్టణ అధ్యక్షులు. యలమంచిలి విజయ్ 22 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. ఆకాశపు వేణు 25 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. పైల రమణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ అభ్యున్నతిలో మహిళలే క్రాంతి దర్శులు
### బార్ అసోసియేషన్ కార్యదర్శి వెన్నా ప్రకాష్

నరసాపురం జనవరి 24 ప్రభాతవార్త ప్రభాతవార్త: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాయిపేట లో ఉన్న ఎస్.ఎన్.ఎస్ మున్సిపల్ హై స్కూల్ నందు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. పెద్దిరాజు అధ్యక్షత వహించగా బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు ముఖ్య అధితిగా పాల్గొని మాట్లాడుతూ: ప్రతి విద్యార్థి బాల్య వివాహాల నిషేధ చట్టం, భ్రూణ హత్యల చట్టం, వాటి పరిణామాలు, శిక్షలు గురించి, ఇంటిలోని పెద్దలను , గురువులను గౌరవించాలని, మహిళా సాధికారతను సాధించే దిశగా విద్యార్థి దశలోనే ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి మొదలగు వారి జీవిత చరిత్రలను తెలుసుకోవాలని సూచించారు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్న మహిళా మూర్తులను నిత్యం స్మరించుకుంటూ , ప్రతి ఒక్కరు భవిష్యత్తులో మంచి పదవుల్లో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు. మండల విద్యాశాఖాధికారి బి. పుష్పరాజ్యం మాట్లాడుతూ: భ్రూణ హత్యలను అరికట్టి, బాలికలకు సమాన అవకాశాలు మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ 2008, జనవరి 24ను జాతీయ బాలికల దినోత్సవంగా ప్రకటించింది. 2026ను "ఆరోగ్యం ద్వారా సాధికారతను సాధించడం" అనే థీమ్ తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. మహిళా పోలీసు అధికారి




జయలక్ష్మి మాట్లాడుతూ: సోషల్ మీడియాకు ప్రభావితం కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత ఉద్యోగాలను చేపట్టాలని, తెలియని వ్యక్తులతో పరిచయాలు పెందుకోవడం భవిష్యత్తు ను నాశనం చేసుకోవడమేనని, పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు కె. చిట్టి పద్మజ, కె. శిరీష, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు రత్నా సాగర్, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించినట్లుగా విద్యార్థులు ప్రదర్శించారు. బిస్కెట్ ప్యాకెట్లను మండల న్యాయ సేవాధికార సంస్థ వారు విద్యార్థులందరికీ అందించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చాట్రాయి, జనవరి 24, ప్రభాతవార్త: తుమ్మ గూడెం సహకార సంఘంలో అప్పుదారుడు చిత్తపూరు గ్రామానికి చెందిన మల్లెంపల్లి సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా మట్టి ఖర్చుల నిమిత్తం 10వేలు తుమ్మగూడెం సంఘ ఛైర్పర్సన్ దామెర వెంకట సత్య రామ్ కుమార్ (చిట్టిబాబు)చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందచేశారు. సహకార సంఘంలో రుణాలు తీసుకున్న రైతులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి చిమట వెంకట



సత్య వరప్రసాదరావు, దేవరపల్లి కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం.

అత్తిలి జనవరి 24( ప్రభాత వార్త) :అత్తిలి మండలం పాలూరు ఎల్ఈ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఐసిడిఎస్ పర్యవేక్షికరాలు ఎం శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని భుజించాలని కోరారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని కోరారు. తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు కే లలిత జి సుకన్య వి.జయ కుమారి పాల్గొన్నారు.



## బాలికా దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థినులు

జంగారెడ్డి గూడెం జనవరి 24( ప్రభాతవార్త) :ఐసిడిఎస్ స్థానిక ప్రాజెక్ట్ పరిధిలోశనివారం బాలికా దినోత్సవం ఇక్కడి బాలికల హై స్కూల్ లోఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నివారణ మహిళా సాధికారత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన ఆరుగురు విజేతలు ఏ జ్యోతిర్మయి డి భానుప్రియ డి లావణ్య ఎం మహాలక్ష్మి ఎం దుర్గాభవాని బి లాస్య వీరికి ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యాదవ్ చేతుల మీదుగా ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు బహుమతి ఇచ్చారు కార్యక్రమంలో సిడిపిఓ పి. బ్యూలా, సూపర్వైజర్లు ఎం విజయలక్ష్మి కే పద్మజ్యోతి అంగన్వాడి కార్యకర్తలు హై స్కూల్ సిబ్బంది



హాజరయ్యారు.

## 26 న భారత రాజ్యాంగ పుస్తకాల ఆవిష్కరణ

భీమవరం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ కె.ఎస్ లక్ష్మణరావు రచించిన రాజ్యాంగ పుస్తకాల ఆవిష్కరణ 26వ తేదీన సాయంత్రం 5 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ భీమవరం నందు నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్, జేవీవీ జిల్లా కార్యదర్శులు పోలిశెట్టి క్రాంతి కుమార్, మల్లుల శ్రీనివాస్ తెలియజేశారు. కె.ఎస్.లక్ష్మణరావు తెలుగులో సరళ భాషలో పిల్లలనుంచి పెద్దల వరకు అందరికీ అర్థమయ్యే భాషలో రాసిన భారత రాజ్యాంగం (సంక్షిప్త )పుస్తకాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి ఆవిష్కరించనున్నారని తెలిపారు. ముఖ్య అతిధులుగా జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు, రాజ్యాంగ ప్రచార వేదిక బాధ్యులు మంతెన సీతారాం, ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్. విజయరామరాజు, జేవీవీ జిల్లా అధ్యక్షులు జె.రామలక్ష్మణరావు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు హాజరుకానున్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, దళిత, ప్రజా సంఘాల కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, అభ్యుదయవాదులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు, పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నారు

# వీఆర్వోల బయోమెట్రిక్ అటెండెన్స్ పై ఖండన,

పెనుమంట్ర, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులకు జి ఎస్ డబ్ల్యూ ఎస్, డైరెక్టర్ 20 రోజుల నుండి విఆర్వోలు బయోమెట్రిక్ గ్రామ సచివాలయలలో బయోమెట్రిక్ అటెండెన్స్ వేయడం లేదని మెమోలు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం.రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు. శనివారం పెనుమంట్రలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్వోలకు వాట్సాప్ ద్వారా జివిస్డబ్ల్యూఎస్ డైరెక్టర్ మెమోలు పంపించి మూడు రోజులులో సమాధానం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో గత నెలలో జరిగిన కలెక్టర్ల సదస్సులో బయోమెట్రిక్ అటెండెన్స్ విషయంపై చర్చ జరిగినప్పుడు రెవిన్యూ అధికారులు ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ లో బయోమెట్రిక్ వేస్తున్నారని స్వయంగా ఒక జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అక్కడే ఉన్న జివిస్డబ్ల్యూఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్ కూడా ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ను కూడా పరిగణలో తీసుకుంటున్నామని చెప్పడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ విధంగా ముందుకెళ్లాలని చెప్పడం జరిగిందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులందరూ ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ లో బయోమెట్రిక్ వేస్తున్నారని కనీసం పరిశీలించకుండా ఇలా మెమోలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు, అనేక విధులు రాత్రులు, పగలు, టైం తో సంబంధం లేకుండా ఇబ్బంది పడుతూ ఉంటే మరోపక్క జివిస్డబ్ల్యూఎస్ అధికారులు సర్వేలు చేయాలని జివిస్డబ్ల్యూఎస్ అధికారులు ఒత్తిడి చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఇంకా మెమోలు షోకాజ్ నోటీసులతో జివిస్డబ్ల్యూఎస్ అధికారులు మా గ్రామ రెవిన్యూ అధికారులను ఇబ్బందులు పెడుతున్నందున ఫిబ్రవరి 1వ తేదీన విజయవాడ గాంధీనగర్ ఫిల్మ్ చాంబర్లో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

